
అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

శనివారం 4-03-2023
సమగ్ర తెలుగు దినపత్రిక
www.navatelangana.com

సంపుటి : 9 సంచిక : 62 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 12 పేజీలు వెల : 6.50



ప్రజాస్వామ్యం, లౌకికత్వం, సామాజిక న్యాయ పరిరక్షణే లక్ష్యం
పోరాడుదాం - దేశాన్ని కాపాడుదాం

17 నుంచి సీపీఐ(ఎం) జన చైతన్య యాత్ర

ప్రజాస్వామ్య పరిరక్షణే యాత్ర ధ్యేయం

- మతోన్మాద విధానాలు దేశానికి ప్రమాదకరం
- దళితులు,మైనార్టీలు, మహిళలపై దాడులను ప్రతిఘటిద్దాం
- పౌరస్వేచ్ఛకు భంగం కలిగిస్తున్న సంఘ్ పరివార్
- 29న హైదరాబాద్‌లో ముగింపుసభకు ప్రకాశ్‌కరత్ హాజరు
- ప్రజాస్వామ్యం, లౌకికత్వం, ఫెడరలిజంపై కేంద్రం దాడి
- బీజేపీ అప్రజాస్వామిక విధానాలు, మతోన్మాదం దేశానికి విఘాతం
- రాజ్యాంగస్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్తాం : రాఘవులు

రాష్ట్రంలో ఈనెల 17 నుంచి సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో 'జనచైతన్య యాత్ర'కు శ్రీకారం చుట్టనుంది. రాష్ట్రంలోని 33 జిల్లాలు తిరిగేలా బస్సుయాత్ర ప్రణాళికను రూపొందించింది. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న అప్రజాస్వామిక విధానాలు, మతోన్మాదాన్ని రెచ్చగొట్టే పద్ధతిని ఎండగట్టడమే ఈ యాత్ర లక్ష్యం. ప్రజాస్వామ్యం, లౌకికత్వం, సామాజిక న్యాయం, ఫెడరల్ వ్యవస్థపై కేంద్రం దాడికి నిరసనగా ఈ యాత్రను చేపడుతున్నది. రాజ్యాంగ స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లి వారిలో చైతన్యం పెంపొందించడమే లక్ష్యంగా ఈ యాత్ర సాగనుంది. మొదటి యాత్ర ఈనెల 17న వరంగల్‌లో ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభిస్తారు. ఈనెల 23న ఆదిలాబాద్‌లో రెండో యాత్రను ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు ప్రారంభం చేస్తారు. ఈనెల 24న నిజామాబాద్‌లో మూడో యాత్రను ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ ఎంపీ ఎ విజయరాఘవన్ ప్రారంభిస్తారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఎంబీ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య, పోతినేని సుదర్శన్, జాన్‌వెస్లీ పాల్గొన్నారు.



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఫెడరల్ వ్యవస్థను ధ్వంసం చేస్తున్నదని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు విమర్శించారు. దాన్ని కాపాడుకోవడమే తక్షణ కర్తవ్యమని అన్నారు. అప్పుడే దేశ సమైక్యతను కాపాడుకోగలమన్నారు. రాష్ట్రాల హక్కులను కేంద్రం కాలరాస్తున్నదని విమర్శించారు. గవర్నర్ వ్యవస్థ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయాలు అమలు కాకుండా ఆటంకాలు కల్పిస్తున్నదని చెప్పారు. కేరళ, తమిళనాడు, పశ్చిమబెంగాల్‌తోపాటు కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో గవర్నర్లు ఇబ్బందులకు గురిచేస్తున్నారని వివరించారు. తెలంగాణలోనూ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ వ్యవహారశైలి అదే విధంగా ఉందన్నారు. అసెంబ్లీ ఆమోదించిన బిల్లులపై రాష్ట్ర ప్రభుత్వం కోర్టుకెళ్లాల్సి వచ్చిందని చెప్పారు. అయితే ఆ బిల్లులను తిరస్కరించడం, సవరించాలని చెప్పడం, ఆమోదించడం ఏదీ చేయకపోవడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఇది ఫెడరల్ వ్యవస్థ మీద దాడి తప్ప మరొకటి కాదన్నారు. గవర్నర్ వైఖరి రాజ్యాంగవిరుద్ధమని విమర్శించారు. గవర్నర్ అనాలోచిత వైఖరిని విడనాడి ఆ బిల్లులను ఆమోదించాలని డిమాండ్ చేశారు. న్యాయవ్యవస్థ స్వయంప్రతిపత్తిని ధ్వంసం చేయాలని బీజేపీ ప్రభుత్వం చూస్తున్నదని చెప్పారు. కేంద్ర న్యాయ శాఖ మంత్రి కిరణ్ రిజిజు సుప్రీం కోర్టుపై రోజూ విమర్శలు గుప్పిస్తున్నారని అన్నారు. వారికి నచ్చిన వారిని న్యాయమూర్తులుగా నియమించేందుకు కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసులను కేంద్రం తొక్కిపెడుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. న్యాయవ్యవస్థ స్వయంప్రతిపత్తి ప్రజాస్వామ్యానికి అవసరమనీ, దాన్ని ప్రజలంతా కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. బీజేపీ మతోన్మాద వైషమ్యాలను పెంచిపోషిస్తున్నదని చెప్పారు. హర్యానాలో ఇద్దరు మైనార్టీలను గోరక్షక దళాలు హతమార్చాయని అన్నారు. పెండ్లి, మతం వ్యక్తిగతమంటూ సుప్రీం కోర్టు ...5లో



దేశాన్ని కాపాడుకోవడం కోసమే ఈ యాత్ర : తమ్మినేని



తెలంగాణపై బీజేపీ గురిపెట్టిందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం చెప్పారు. అందులో భాగంగానే కేంద్ర మంత్రులు, ప్రధాని ఇక్కడికి వస్తున్నారని అన్నారు. ప్రజాసమస్యల కంటే మతచిచ్చు రేపడమే వారి లక్ష్యమని విమర్శించారు. 'భాగ్యలక్ష్మి దేవాలయం పేరుతో విద్వేషాలు పెంచడం, సచివాలయం గుమ్మటాలు నిజాంకాలం నాటి కట్టడాలుగా ఉన్నాయనీ, మసీదులు తవ్వితే శవాలు వస్తే వారికి, శివలింగాలు వస్తే మాకు'అంటూ బీజేపీ నాయకులు రెచ్చగొడుతున్నారని అన్నారు. బీజేపీ విధానాలను ఎండగట్టాల్సిన అవసరముందన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అమ్ముతూ, మరోవైపు లౌకికత్వం, ప్రజాస్వామ్యం, ఫెడరలిజంపై కేంద్రం దాడి చేస్తున్నదని విమర్శించారు. బీజేపీ మూలసిద్ధాంతాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. అది తెలుసుకుంటే ఎస్సీ,ఎస్టీ,బీసీలు బీజేపీ దరికి చేరబోరని అన్నారు. హిందూత్వ రాష్ట్రం బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ లక్ష్యమనీ, చాతుర్వర్ణ వ్యవస్థను పునరుద్ధరించేందుకు ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. సమసమాజం రావాలనీ, దోపిడీ పోవాలనీ, కులరహిత సమాజం ఉండాలనీ కమ్యూనిస్టులు కోరుకుంటారని చెప్పారు. చాతుర్వర్ణ వ్యవస్థ ఉండాలనీ, మనుస్మృతి ప్రకారం కుల ధర్మాలు పాటించాలనీ, కులవృత్తులుండాలనీ బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ కోరుకుంటాయని వివరించారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఈ దేశానికి పనికిరాదంటూ, మనుధర్మం అమలు చేయాలని భావిస్తున్నదని అన్నారు. ఎన్నికల సభల్లో వాటిని వివరించరు, కానీ, అంతర్గత సమావేశాల్లో కార్యకర్తలకు అదే చెప్తారని చెప్పారు. ఈ వాస్తవాలు తెలిస్తే ప్రజలు వారి వెనుక ఉండబోరని వివరించారు. బీజేపీ అప్రజాస్వామిక విధానాలను వ్యతిరేకిస్తూ ...5లో

మూడు ప్రాంతాల నుంచి యాత్రలు

మొదటి యాత్ర	ప్రారంభం	2023 మార్చి 17 వరంగల్లో
	ప్రారంభకులు	సీతారాం ఏచూరి (సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి)
	బృంద నాయకుడు	పోతినేని సుదర్శన్ (సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు)
	పర్యటించే జిల్లాలు	హన్మకొండ, వరంగల్, మహబూబాబాదు, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి
2వ యాత్ర	ప్రారంభం	2023 మార్చి 23 ఆదిలాబాదులో
	ప్రారంభకులు	బివి రాఘవులు (సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు)
	బృంద నాయకుడు	ఎస్ వీరయ్య (సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు)
	పర్యటించే జిల్లాలు	ఆదిలాబాదు, నిర్మల్, మంచిర్యాల, పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, సిద్దిపేట, జనగామ, యాదాద్రి భువనగిరి, మేడ్చల్ మల్కాజిగిరి
3వ యాత్ర	ప్రారంభం	2023 మార్చి 24 నిజామాబాదులో
	ప్రారంభకులు	ఎ విజయరాఘవన్ (సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ ఎంపీ)
	బృంద నాయకుడు	జాన్‌వెస్లీ (సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు)
	పర్యటించే జిల్లాలు	నిజామాబాదు, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, వికారాబాదు, మహబూబ్ నగర్, నారాయణపేట, జోగులాంబ గద్వాల, వనపర్తి, నాగర్‌కర్నూల్

ముగింపు : 2023 మార్చి 29 హైదరాబాదు (ఇందిరాపార్కు)



సాహిత్య, సంస్కృతీ సాంప్రదాయాలను గౌరవిద్దాం

కర్నాటక సాహిత్య మందిర పునర్నిర్మాణానికి రూ.5 కోట్లు : కేసీఆర్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

హైదరాబాద్‌లో స్థిర నివాసం ఏర్పరుచుకుని దశాబ్దాలుగా జీవిస్తున్న ఇతర రాష్ట్రాలు, ప్రాంతాల వారి సాహిత్య, సంస్కృతీ సాంప్రదాయాలను రాష్ట్ర ప్రభుత్వం గౌరవిస్తుందని ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు స్పష్టం చేశారు. భిన్న కులాలు, మతాలు, ఆచార వ్యవహారాలతో గంగా జమునా తహెజీబ్‌కు ప్రతీకగా హైదరాబాద్ జీవన విధానం పరిఢవిల్లుతుందనీ, దాన్ని నిలుపుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వ కృషి కొనసాగుతూనే వుంటుందని చెప్పారు. అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ శుక్రవారం ప్రగతిభవన్‌లో సీఎం కేసీఆర్‌ను కలిశారు. కన్నడిగుల కోసం హైదరాబాద్ కాచిగూడలోని కర్ణాటక సాహిత్య మందిరం పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు.

దీనికి సీఎం కేసీఆర్ తక్షణం ఆమోదం తెలిపారు. దానికోసం రూ.ఐదు కోట్ల నిధులను కూడా విడుదల చేస్తామన్నారు. కన్నడిగుల సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు వారి అవసరాల కోసం వినియోగించుకునేలా అన్ని మౌలిక వసతులు కల్పించి, ఆడిటోరియాన్ని తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా ఆయన కాలేరు వెంకటేష్‌కు సూచించారు. ఈ సందర్భంగా ఆయన సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

సంపదపై దురాశ వల్లే అవినీతి

సామాజిక న్యాయం కల్పించడంలో తీవ్ర అవరోధం : సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ : సంపదపై దురాశే అవినీతిని ప్రోత్సహిస్తూ క్యాన్సర్‌గా పెరగటానికి దోహదపడిందని సర్వోన్నత న్యాయస్థానం ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో న్యాయస్థానాలు అవినీతిని ఏమాత్రం సహించకూడదనీ, దేశ ప్రజల తరపున బాధ్యతగా ఉంటూ ఇటువంటి నేరాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించాల్సి ఉందని స్పష్టం చేసింది. ఆదాయానికి మించి.. ఆస్తులు కూడబెట్టారనే ఆరోపణలపై ఛత్తీస్‌గఢ్ మాజీ ప్రధాన కార్యదర్శి అమన్ సింగ్, ఆయన భార్యపై నమోదైన ఎఫ్‌ఐఆర్‌ను ఆ రాష్ట్ర హైకోర్టు కొట్టివేసింది. దీనిని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఎస్ రవీంద్ర భట్, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనం శుక్రవారం విచారించింది. ఛత్తీస్‌గఢ్ హైకోర్టు తీర్పును పక్కన బెట్టింది. ఈ సందర్భంగా కొన్ని కుంభకోణాలను ప్రస్తావించిన సుప్రీంకోర్టు ధర్మాసనం వాటిపై దర్యాప్తు జరుగుతున్న తీరు బాధ కలిగిస్తున్నదని అభిప్రాయపడింది. రాజ్యాంగ పీఠిక హామీ ఇచ్చినట్టుగా ప్రజలకు సామాజిక న్యాయం కల్పించడంలో అవినీతి తీవ్ర అవరోధంగా మారుతున్నదని అత్యున్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. 'సంపద అందరికీ సమానంగా అందాలనే రాజ్యంగ పీఠిక సమన్యాయ హామీ ఇప్పటికీ అందని ద్రాక్షగానే మిగిలింది. అందుకు



ఎన్నో కారణాలు ఉన్నప్పటికీ దాన్ని సాధించడానికి ప్రధాన అవరోధం మాత్రం అవినీతే. అనారోగ్యమనే ఈ అవినీతి.. కేవలం పాలనా రంగానికే పరిమితం కాలేదు. దురదృష్టవశాత్తు ...5లో

బీజేపీ ఎమ్మెల్యే ఇంట్లో నోట్ల కట్టలు

కర్నాటకలో లంచం తీసుకుంటూ పట్టుబడ్డ పుత్రరత్నం

బెంగళూరు : బీజేపీ ఎమ్మెల్యే ఇంట్లో నోట్ల కట్టలు పట్టుబడటం సంచలనం కలిగించింది. టెండరు ఇప్పిస్తానంటూ రూ.40 లక్షలు లంచం తీసుకుంటూ కెఎస్‌డిఎల్ కార్యాలయంలో కర్నాటక బీజేపీ ఎమ్మెల్యే కుమారుడు లోకా యుక్త అవినీతి నిరోధక విభాగానికి పట్టుబడ్డాడు. బీజేపీ ఎమ్మెల్యే మాదల్ విరూపాక్షప్ప ప్రముఖ బ్రాండ్ మైసూర్ శాండిల్ సోప్‌లను తయారు చేసే కర్నాటక సోప్స్ అండ్ ...6లో



పనిచేసే ప్రభుత్వాన్ని దీవించాలి

కాళేశ్వరం ప్రతినీటి బొట్టులో సీఎం కేసీఆర్ ప్రతిబింబం

- పది రోజుల్లో దాచారం భూ సమస్య పరిష్కారం
- 119 మంది రైతులకు పట్టా ప్రొసీడింగ్ కాపీల అందజేత : ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు

నవ తెలంగాణ-సిద్దిపేట

'సద్దితిన్న రేవు తలవాలి. పనిచేసే ప్రభుత్వాన్ని దీవించాలి. కాళేశ్వరం ప్రతినీటి బొట్టులో సీఎం కేసీఆర్ కనపడుతున్నారు. వారం పది రోజుల్లో దాచారం భూ సమస్యను పరిష్కరిస్తాం' అని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. శుక్రవారం సిద్దిపేట క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని చిన్నకోడూర్ ...5లో



ప్రమాదంలో ప్రజాస్వామ్యం

పెగాసస్‌ను వినియోగించిన మోడీ ప్రభుత్వం

- నాతో పాటు రాజకీయ నాయకులందరి పైనా నిఘా
- నిర్బంధంలో పత్రికా స్వేచ్ఛ, న్యాయ వ్యవస్థ, మైనారిటీలపై దాడులు
- కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ లెక్చర్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్



న్యూఢిల్లీ : భారత్‌లో ప్రజాస్వామ్యంపై కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉన్నదని అన్నారు. తనతో పాటు అనేక మంది రాజకీయ నాయకులపై నిఘా ఉన్నదని తెలిపారు. ఇందుకు ప్రభుత్వం పెగాసస్‌ను ఉపయోగిస్తున్నదని ఆరోపించారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కేంబ్రిడ్జ్ యూనివర్సిటీలో విద్యార్థులను ఉద్దేశిస్తూ ప్రసంగించిన ఆయన పై వ్యాఖ్యలు చేశారు. దీనికి సంబంధించిన వీడియోను కాంగ్రెస్ నాయకులు, భారత మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మాజీ ...5లో



త్రిపురలో చెలరేగిన హింస

- ప్రతిపక్షాల ఇండ్లపై బీజేపీ గూండాల దాడులు

అగర్తలా : త్రిపుర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెల్లడైన మరు క్షణం నుంచే బీజేపీ గూండాలు ఇష్టానుసారంగా చెలరేగిపోయారు. సీపీఐ(ఎం), ఇతర ప్రతిపక్ష పార్టీల కార్యకర్తల ఇండ్లపైన , పార్టీ కార్యాలయాలపైన హింసాత్మక దాడులకు దిగారు. ఈ దాడుల్లో సబ్ డివిజనల్ పోలీసు ...6లో

పట్టం కట్టేది ఎవరికి?

ప్రతిష్టాత్మకంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు

- మొదటి ప్రాధాన్యతా ఓటుపైనే దృష్టి
- అభ్యర్థులందరిలోనూ గెలుపు పట్ల ధీమా
- ప్రచారంలో అందరూ బిజీబిజీ
- ఉపాధ్యాయులను ఆకర్షించేందుకు ప్రయత్నాలు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలు పోటీ చేస్తున్న అభ్యర్థులకు, బలపరుస్తున్న ఉపాధ్యాయ సంఘాలకు ఎంతో ప్రతిష్టాత్మకంగా మారాయి. దీంతో అభ్యర్థులతోపాటు ఆయా సంఘాల నాయకులు కూడా ప్రచారంలో నిమగ్నమయ్యారు. ఉదయం ఆరు గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు ప్రచారంలోనే తీరికలేకుండా ఉంటున్నారు. ప్రభుత్వ, ప్రయివేటు విద్యాసంస్థలు, గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ స్కూళ్లతోపాటు నివాస ప్రాంతాల్లోనూ ప్రచారం చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో ...5లో

మహిళల ఇంటి పని దేశ జీడీపీలో 7.5శాతం

జీతం లేని వారి పనిగంటలు..రోజుకు1640 కోట్లు

న్యూఢిల్లీ : మహిళలు వారి కుటుంబ పనుల నిమిత్తం చేస్తున్న శ్రమ, కార్మికరంగంలో వినియోగిస్తే...ఆ శ్రమ విలువ రూ.22.7 లక్షల కోట్లు ఉంటుందని, దేశ జీడీపీలో 7.5శాతానికి సమానమని ఎస్‌బీఐ ఒక నివేదికలో పేర్కొంది. ఇంటి పనుల కోసం వారు పడుతున్న శ్రమ వెలకట్టలేనిదని, బయటకి 'కనిపించని శ్రమ'గా లెక్కలోకి రావటం లేదని నివేదిక అభిప్రాయపడింది. మహిళల 'అన్‌పెయిడ్' పనిగంటలపై ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ (ఐఎల్‌వో) ఇటీవల ఒక నివేదిక ...5లో



సున్నిత ప్రాంతాలపై దృష్టి సారించాలి

- ఎస్పీలు, సీపీలకు డీజీపీ ఆదేశాలు



నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

శాంతి భద్రతలకు తరచుగా విఘాతాన్ని కలిగించే సున్నితమైన ప్రాంతాలపై ఎల్లపుడూ జిల్లాల ఎస్పీలు, నగర పోలీసు కమిసనర్లు దృష్టిని సారించాలని రాష్ట్ర డీజీపీ అంజనీకుమార్ ఆదేశించారు. ఎస్పీలు, నగర పోలీసు కమిషనర్లు మొదలుకుని డీఎస్పీల వరకు వారి పని తీరును రాష్ట్ర డీజీపీ సమీక్షించారు. వారు అనుసరించాల్సిన విధానాలపై ఒక కార్యాచరణ పట్టికను రూపొందించి వారికి జారీ చేశారు. ప్రతి నెలా సున్నితమైన గ్రామాలు, బస్తీలు, పట్టణాలలో జిల్లాల ఎస్పీలు, నగర సీపీలు పర్యటిస్తుండాలని, దానితో అక్కడి వాతావరణం, ప్రజల మనస్తత్వాన్ని స్వయంగా అంచనా వేయడానికి వీలవుతుందని ఆయన తెలిపారు. ముఖ్యంగా కింది స్థాయి అధికారులు, సిబ్బంది ఆయా ప్రాంతాలకు వెళ్తున్నప్పటికీ ఉన్నతాధికారులు వెళ్లడంతో అక్కడి స్థానిక ప్రజల్లో భరోసాను నింపవచ్చనీ, భవిష్యత్తులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా చూడటానికి వీలవుతుందన్నారు. ఇప్పటికే ఇచ్చిన ఆదేశాలతో రాష్ట్రంలో 137 పోలీసు స్టేషన్‌లను, 48 సున్నితమైన గ్రామాలను ఎస్పీలు, సీపీలు పర్యటించి వచ్చారనీ, ఇది మంచి పరిణామమని అంజనీకుమార్ అన్నారు. ఇదే విధానాన్ని ముస్ముందు కూడా కొనసాగిస్తూ రాష్ట్రంలో ఎప్పటికి శాంతియుత వాతావరణం చెడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు. క్షేత్ర స్థాయిలో పరిస్థితులపై అవగాహన కలిగి ఉన్న ఉన్నతాధికారులకు ఆయా ప్రాంతాలలో ఎలాంటి పరిస్థితులు తలెత్తినా తగిన నివారణ చర్యలు తీసుకోవడానికి వీలవుతుందని అన్నారు. ఇలాంటి సమీక్షలు ప్రతి నెలా నిర్వహిస్తామని తెలిపారు.



సవాళ్లను ఎలా ఎదుర్కొవాలి..

- టీ హబ్‌లో హెచ్ఆర్ ఇండియా సదస్సులో వక్తలు

హైదరాబాద్ : ఉద్యోగార్థులు, వ్యాపార సంస్థల కోసం ఏఐ ఆధారిత అంతర్జాతీయ రిక్రూట్‌మెంట్ ప్లాట్‌ఫామ్‌గా వెలుగొందుతున్న టెక్‌ఫైండర్ హెచ్ఆర్ ఇండియా సదస్సును హైదరాబాద్‌లోని టీ-హబ్‌లో నిర్వహించింది. టీ-హబ్ సీఈఓ శ్రీనివాస్ రావు మహంకాళి ఈ సదస్సును ప్రారంభించడంతో పాటు రాబోయే మాంద్యం, లేఆఫ్స్ , హెచ్ఆర్ లీడర్లు, కంపెనీలు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సవాళ్లను గురించి వెల్లడించారు.

ఎర్నెస్ట్ అండ్ యంగ్ అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మి కనక హాజరైన అభ్యర్థుల నుద్దేశించి మాట్లాడుతూ ప్రతిభావంతులను నియమించుకునే సమయం లో పరిగణలోకి తీసుకోవాల్సిన అంశాలను గురించి తన అభిప్రాయాలను, సూచనలను వెల్లడించారు. అనంతరం 2023లో ఉద్యోగ నియామకాల పరంగా ఎదురయ్యే సవాళ్లను గురించి, వ్యాపారాలు ముందుకు దూసుకు పోవడంలో ఏ విధంగా సాంకేతికత స్థిరమైన అవకాశాలను అందించగల వనే అంశంపై చర్చా కార్యక్రమం జరిగింది.

ఈ చర్చకు మోడరేటర్‌గా అంతర్జాతీయ స్పీకర్ పార్వతి వ్యవహరిం చగా, ఎర్నెస్ట్ అండ్ యంగ్‌కు చెందిన పాలగుమ్మి లక్ష్మి కనక, స్కై కంప్యూటింగ్‌కు చెందిన అఫ్రా, అహ్మద్ అమెర్‌బీ బ్రెయిన్ స్ట్రోమ్ నుంచి రాజీవ్ కచర , స్మితాస్ గ్రూప్ నుంచి సచిన్ మల్హోత్రా, టెక్ ఫైండర్ నుంచి పౌల్ గ్రై పాల్గొన్నారు.

"అంతర్జాతీయ డాటా కార్పోరేషన్ (ఐడీసీ) చెప్పే దాని ప్రకారం, భారతదేశంలో ఏఐ పరిశ్రమ 20.2% సీఏజీఆర్‌తో 2025 నాటికి 7.8 బిలియన్ డాలర్లుగా నిలుస్తుందని అంచనా. ఈ సునామీ మార్పును హెచ్ఆర్ డిపార్ట్‌మెంట్‌లు గుర్తించలేదు. హెచ్ఆర్ వృత్తి, ప్రాక్టీషనర్ల నడు మ ఏఐ అప్లికేషన్‌లు అమితాదరణ పొందుతున్నాయి. ప్రతిభావంతులను సొంతం చేసుకోవడమనేది సాంకేతికాధారిత హెచ్ఆర్ కార్యక్రమంగా మారింది. వ్యాపారాలలో ఏఐ వినియోగం పెరుగుతుండటానికి ఓ ఉదాహ రణగా నియామక నిర్ణయాలను తీసుకోవడం నిలుస్తుంది" అని గ్లోబల్ మార్కెటింగ్ డైరెక్టర్ పౌల్ గ్రై అన్నారు.

మూడు పోటీ పరీక్షల తేదీలు ఖరారు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో మూడు పోటీ పరీక్షల తేదీలను తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) ఖరారు చేసింది. ఈ మేరకు టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి అనితా రామచంద్రన్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 185 వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పోస్టులకు ఈనెల 15,16 తేదీల్లో, 22 హార్టికల్చర్ ఆఫీసర్ పోస్టులకు ఏప్రిల్ నాలుగో తేదీన, 113 అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ (ఏఎంవీఐ) పోస్టులకు ఏప్రిల్ 23న రాతపరీక్షలను నిర్వహిస్తామని తెలిపారు.

ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ (సూపర్‌వైజర్) గ్రేడ్-1 పోస్టుల మెరిట్ జాబితా విడుదల

మహిళాభివృద్ధి, శిశుసంక్షేమ శాఖలోని ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ (సూపర్‌వైజర్) గ్రేడ్-1 పోస్టులకు సంబంధించి మెరిట్ జాబితాను విడుదల చేశామని టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి అనితా రామచంద్రన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

జనవరి ఎనిమిదిన రాత పరీక్షలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. 1:2 నిష్పత్తిలో అభ్యర్థులను ఎంపిక చేసి ధ్రువపత్రాల పరిశీలన చేపడతామని వివ రించారు. మెరిట్ జాబితా కోసం https:// www. tspsc. gov.in వెబ్ సైట్‌ను సంప్రదించాలని కోరారు.

బహిరంగ ప్రకటన

ICICI Bank | బ్రాంచ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్, బొమ్మనహళ్లి హొసూర్ మెయిన్ రోడ్డు, బెంగళూర్-560068.

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా దిగువ పేర్కొన్న రుణగ్రహీత/లు బ్యాంక్ నుంచి పొందిన రుణాలకు సంబంధించి అసలు మరియు వడ్డీని తిరిగి చెల్లించడంలో విఫలమైన కారణంగా వారి యొక్క రుణాలను నాన్ పెర్ఫామింగ్ అస్సెట్స్ (ఎన్‌పిఎ)గా వర్గీకరించడం జరిగింది. సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం వారి యొక్క చివరిగా తెలిసిన చిరునామాలకు నోటీసులు పంపడం జరిగింది. అయితే, అవి బట్వాడా కాకుండా తిరుగు రశీదు లేకుండా వచ్చిన కారణంగా బహిరంగ ప్రకటన ద్వారా ఇందుమూలంగా తెలియజేయనైనది.

క్ర. సం.	రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారుడు పేరు/ (లోన్ అకౌంట్ నెంబర్) & చిరునామా	సెక్యూర్డ్ అస్సెట్ యొక్క ఆస్తి చిరునామా/ ఎన్‌ఫోర్స్ చేయాల్సిన ఆస్తి	నోటీసు పంపిన తేదీ/ నోటీసు తేదీ నాటికి బకాయి ఉన్న మొత్తం	ఎన్‌పిఎ తేదీ
1.	విశాల్ ఎంటర్‌ప్రైజెస్, దీన్ని రిప్రెజెంట్ చేస్తున్నవారు: యజమాని కున్వర్ నవీన్ పాండే/ మీనా పాండే/సీమా పాండే, ఫ్లాట్ నెం.5, ఆఫీసర్స్ కాలనీ, ఆర్‌కె పురం, సికింద్రాబాద్- 500056/ 746105000004	ఆస్తికి సంబంధించి నెం.33-118/2, ఫ్లాట్ నెం.5, సర్వే నెంబర్లు 207&208, విస్తీర్ణం 262చ.గ. లేదా 219చ.మీ, ఆఫీసర్స్ కాలనీ, ఆర్‌కె పురం, జిహెచ్ఎంసి పరిధి, మల్కాజ్‌గిరి సర్కిల్ మరియు మండలం, రంగారెడ్డి జిల్లా మరియు హద్దులు: ఉత్తరం: 20'-0" వెడల్పు రోడ్డు, దక్షిణం: 25'-0" వెడల్పు రోడ్డు, తూర్పు: పొరుగువారి నివాసం, పడమర: పొరుగువారి నివాసం.	31/01/2023 Rs. 44,75, 835.00/-	02/11/ 2022
2.	డెక్కన్ లాజిస్టిక్స్, దీన్ని రిప్రెజెంట్ చేస్తున్నవారు: బాలవేలు సుభవాసి, లావణ్య రెడ్డి, శివ కుమారి, ఫ్లాట్ నెం.304, ప్లాట్ నెం.216,217, శివ దుర్గా రెసిడెన్సీ, కెపిహెచ్‌బి కాలనీ, 6వ ఫేజ్-హైదరాబాద్- 500072/ 631205500489	ఆస్తికి సంబంధించి ఇంటి నెం.10-4-7, వార్డు నెం.9, సర్వే నెం.20, నిర్మిత విస్తీర్ణం 420చ.అ. స్థలం యొక్క విస్తీర్ణం 92చ.గ. సత్తెనపల్లి గ్రామం, గార్లపాడు రోడ్డు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్. హద్దులు: ఉత్తరం: ఎస్.తిప్పయ్య యొక్క ఆస్తి, దక్షిణం: వెంకటచలపతి రావు యొక్క ఆస్తి, తూర్పు:మున్సిపల్ బజార్, పడమర:బజార్, అన్నింటిని కలుపుకొని భవనాలు మరియు నిర్మాణాలను కలుపుకొని అన్ని రకాల ప్లాంట్ అండ్ మెషినరీ భూమికి వర్తమానంలో మరియు భవిష్యత్‌లో అటాచ్ చేయబడినవి కలుపుకొని.	27/01/2023 Rs. 16,74, 989.00/-	30/11/ 2022
3.	ఎస్‌వి క్యామ్యూ ఇండస్ట్రీస్, తుబాటి సంగీత/తుబాటి శ్రీనివాస రావు,నెం.72, వెంకట్‌రామ్ నగర్, షామూర్ నగర్, నంరారం, హైదరాబాద్-500037/ 500037/ 631251000675/ 603090007111/ 631255002003/ 603090000102	ఆస్తికి సంబంధించి ఇండస్ట్రియల్ ఆస్తి యొక్క సర్వే నెం.209/ఇ మరియు 209/ఎఎ, పైడిగుమ్మలి గ్రామం మరియు గ్రామ పంచాయతీ, రెవెన్యూ తహశీల్, కోహీర్, సంగారెడ్డి, మెదక్, మెదక్, తెలంగాణ, ఇండియా-502210. తూర్పు: కార్టు యొక్క మార్గం, పడమర: ప్రసాదరావు యొక్క వ్యవసాయ భూమి, ఉత్తరం: అబ్దుల్ హాయి యొక్క వ్యవసాయ భూమి, దక్షిణం: ప్రసాద రావు యొక్క వ్యవసాయ భూమి, అన్నింటిని కలుపుకొని భవనాలు మరియు నిర్మాణాలను కలుపుకొని అన్ని రకాల ప్లాంట్ అండ్ మెషినరీ భూమికి వర్తమానంలో మరియు భవిష్యత్‌లో అటాచ్ చేయబడినవి కలుపుకొని.	31/01/2023 Rs. 55,74, 320.69/-	28/11/ 2022

సబ్‌స్టిట్యూటెడ్ విధానాల ద్వారా నోటీసులు పంపేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడం జరిగింది. పైన పేర్కొన్న రుణగ్రహీత/లు/ మరియు/లేదా వారి యొక్క హామీదారులకు (వర్తింపదగినట్లయితే) ఇందుమూలంగా కోరడమేమనగా నోటీసు ప్రకటన తేదీ నుంచి బకాయి ఉన్న మొత్తాన్ని 60 రోజుల్లోపు తిరిగి చెల్లించాలి, ఒకవేళ నిర్దిష్ట గడువులోపు బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమైనట్లయితే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేయనైనది.

తేది: 04, మార్చి, 2023
ప్రదేశం: హైదరాబాద్ (సికింద్రాబాద్)

అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

Chola — Enter a better life

కార్పొరేట్ కార్యాలయం: మొదటి అంతస్తు, 'దేర్ హౌస్', నెం.2, ఎన్.ఎస్.సి. బోస్ రోడ్డు, చెన్నై-600 001.

ఇ-వేలం ద్వారా స్థిరాస్తికి సంబంధించి అమ్మకపు ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లో పాటు చదవదగిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) కు అనుగుణంగా ఇ-వేలం ద్వారా అమ్మకపు ప్రకటన జారీ చేయబడింది.

[illegible]

ఉద్యాన పంటలదే భవిష్యత్తు

ఉద్యానవన విశ్వవిద్యాలయం వీసీ డాక్టర్ బి. నీరజ ప్రభాకర్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఉద్యాన పంటలు సాగు చేస్తున్న రైతులు వ్యాపార ఒరవడిని అలవర్చుకోవడం, అందులో మెలకువలు నేర్చుకోవడం ద్వారానే సాగు లాభసాటిగా ఉంటుందని కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యానవన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ బి. నీరజ ప్రభాకర్ అన్నారు. భారత దేశంలో ఉద్యాన రంగానికి అపారమైన అవకాశాలున్నాయని చెప్పారు. దేశ ఆర్థిక అభివద్ధిలో భవిష్యత్తులో ఉద్యాన రంగాలు కీలకపాత్ర పోషిస్తాయని చెప్పారు. వనపర్తి జిల్లా మోజర్లలోని ఉద్యాన కళాశాలలో తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, ప్రభుత్వ డిపార్టుమెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఉద్యాన రైతులు సంఘటితంగా ఉండి మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటలను, అనుబంధ ఉత్పత్తులను ఒక పరిశ్రమగా ఏర్పాటు చేసుకోవడం ద్వారా మంచి లాభాలు పొందుతున్నారని చెప్పారు. సేంద్రీయ కూరగాయలు, పండ్లు, వివిధ రకాల విత్తన ఉత్పత్తి, పంటకోత అనంతర ఉద్యాన పంటలు, హరిత గృహాల్లో అధిక విలువ కలిగిన ఉద్యాన పంటల సాగు, తేనెటీగల పెంపకం, వర్మి కంపోస్ట్, భూసార పరీక్షలలో నైపుణ్యం సాధించాలని సూచించారు. నైపుణ్యంతో కూడిన ఉద్యాన విద్యను అందించడమే ధ్యేయంగా వర్సిటీలో పాఠ్యాంశాల బోధన జరుగుతున్నదని తెలిపారు. అర్జున్ కిసాన్ సీఈవో డాక్టర్ పి. సాయిరాంరెడ్డి, ఇంద్రప్రస్థ వర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ సుహేల్ ఖాన్, ఆ సంస్థ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ వేణు మార్గం, జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమల ఆఫీసర్ కే. సురేష్, వర్సిటీ డీన్ డాక్టర్ అడప కిరణ్ కుమార్, నీటి పరీక్షలతోపాటు ఉద్యానరంగంలో స్టార్టప్, ఔషధ, సుగంధ ద్రవ్య మొక్కల ఆధారిత వ్యాపారం, డిజిటల్ మార్కెటింగ్ అవకాశాలపై అభ్యర్థులకు నిపుణులతో శిక్షణ ఇచ్చినట్టు ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పిడిగం సైదయ్య చెప్పారు.

बैंक ऑफ़ इंडिया Bank of India BOI

గచ్చిబౌలి బ్రాంచ్, 1-58/5/ఎ, కొండాపూర్ రోడ్డు, శేరిలింగంపల్లి మండలం& మున్సిపాలిటీ, రంగారెడ్డి జిల్లా-500 032, Ph. no. 040-29565743/1000- Email: Gachibowli.Telangana@bankofindia.co.in

అనుబంధం-4 (రూల్ 8(1) ప్రకారం) స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

దిగువ పేర్కొన్న సంతకందారు బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13(12) మరియు దీనితో పాటు చదవదగిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని బకాయిలను తిరిగి చెల్లించాలని కోరుతూ రుణగ్రహీతైన శ్రీమతి ముత్తునేని కవిత, భర్త: శ్రీ అత్తి శివ నాగరాజు వారు బకాయి ఉన్న మరియు నోటీసులో పేర్కొన్న విధంగా రూ.26,56,590.70/- (రూపాయలు ఇరవై ఆరు లక్షల యాభై ఆరు వేల ఐదు వందల తొంభై మరియు డెబ్బై పైసలు మాత్రమే) దీనితో పాటుగా 7.95 శాతం ఏడాదికి వడ్డీని ఎన్‌పిఎ తేదీ నుంచి లెక్కించి నోటీసు ముట్టిన తేదీ నుంచి 60రోజుల్లోపు తిరిగి చెల్లించాలని కోరుతూ 28-06-2022 తేదీన డిమాండ్ నోటీసు పంపడం జరిగింది.

రుణగ్రహీతలు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు, ఇందుమూలంగా రుణగ్రహీతలకు ప్రత్యేకించి మరియు సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా దిగువ పేర్కొన్న సంతకందారు దిగువ పేర్కొన్న ఆస్తిని పైన పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) ద్వారా మరియు దీనితో పాటు చదవదగిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని 30, అక్టోబర్,2021 తేదీన తమ స్వాధీనంలోకి తీసుకోవడం జరిగింది.

ఇందుమూలంగా రుణగ్రహీతలకు ప్రత్యేకించి మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమేమనగా సదరు ఆస్తికి సంబంధించి ఎలాంటి లావాదేవీలను నిర్వహించొద్దు. ఎలాంటి లావాదేవీలు నిర్వహించినా బ్యాంక్ ఆఫ్ ఇండియా, గచ్చిబౌలి యొక్క ఛార్జికు లోబడి మరియు బకాయి ఉన్న రూ.26,56,590.70/- (రూపాయలు ఇరవై ఆరు లక్షల యాభై ఆరు వేల ఐదు వందల తొంభై మరియు డెబ్బై పైసలు మాత్రమే) దీనితో పాటుగా 7.95 శాతం ఏడాదికి వడ్డీని ఎన్‌పిఎ తేదీ నుంచి లెక్కించి తిరిగి చెల్లించాల్సి ఉంటుంది.

స్థిరాస్తికి సంబంధించిన పూర్తి వివరాలు : ఆస్తికి సంబంధించి ఫ్లాట్ నెం.304, మూడో అంతస్తు, మున్సిపల్ పరిధిలోని నెం.07-003/109&119/304,పిటిఐ నెం.1150406226 "ఓ. సాయి నిలయం", నిర్మిత విస్తీర్ణం 910చ.అ.(కామన్ ఏరియాస్, బాల్కనీ మరియు కారు పార్కింగ్ కలుపుకొని) దీనితో పాటుగా అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 30.0చ.గ. (మొత్తం విస్తీర్ణం 595.55చ.గ.) ప్లాట్ నెంబర్లు 109/పార్ట్ సర్వే నెంబర్లు 236/ఎఎ, 236/ఇ మరియు 237/ఎఎ, జెకె నగర్, సుభాష్ నగర్, బ్లాక్ నెం.07 ద్వారా కవర్ చేయబడింది, జీడిమెట్ల గ్రామం, కుతుబుల్లాపూర్ మండలం, జిహెచ్ఎంసి కుతుబుల్లాపూర్ సర్కిల్, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం, సదరు ఆస్తి శ్రీ అత్తి శివ నాగరాజు పేరిట ఉన్నది మరియు దీని యొక్క హద్దులు: ఉత్తరం: ప్లాట్ నెంబర్లు 109/పార్ట్ & 110/పార్ట్, దక్షిణం: 40'-0" వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం.108, పడమర: ప్లాట్ నెం.111.

తేది: 23-01-2023
ప్రదేశం: హైదరాబాద్

బ్యాంక్ ఆఫ్ ఇండియా, అధీకృత అధికారి
ఖైరతాబాద్ బ్రాంచ్

बैंक ऑफ़ इंडिया Bank of India BOI

ఖైరతాబాద్ బ్రాంచ్
గ్రౌండ్ ఫ్లోర్, పిటిఐ బిల్డింగ్, ఏసీ గార్డ్స్, మాసబ్ ట్యాంక్, హైదరాబాద్-500 004, ఫోన్: 040-2332 3923, 2332 3924.

అనుబంధం-4 (రూల్ 8(1) ప్రకారం) స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

దిగువ పేర్కొన్న సంతకందారు బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13(12) మరియు దీనితో పాటు చదవదగిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని బకాయిలను తిరిగి చెల్లించాలని కోరుతూ రుణగ్రహీతైన శ్రీమతి ఎస్.విజయ మాధవి మరియు హామీదారుడు శ్రీ శ్రీనివాస రావు వారు బకాయి ఉన్న మరియు నోటీసులో పేర్కొన్న విధంగా [illegible]

బ్యాంక్ ఆఫ్ ఇండియా — ఖైరతాబాద్ బ్రాంచ్

అనుబంధం-4 (రూల్ 8(1) ప్రకారం) స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

[illegible]

ఎడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

Edelweiss — Ideas create, values protect

ఇ-వేలం - బహిరంగ 30 రోజుల విక్రయ ప్రకటన

[illegible]

పంజాబ్ నేషనల్ బ్యాంక్

punjab national bank

స్థిరాస్తుల విక్రయం కోసం సేల్ నోటీసు

[illegible]

నవభారత్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్

స్వాధీనత ప్రకటన

[illegible]

Union Bank — అసెట్ రికవరీ బ్రాంచ్

స్వాధీనతా ప్రకటన

[illegible]

షెడ్యూల్-"బి" ఆస్తి: ఆస్తికి సంబంధించి అవిభాజ్యమైన ఆస్తి యొక్క హక్కులు, టైటిల్, ఆసక్తి మరియు షెడ్యూల్ "ఎ" ఆస్తి యొక్క అవిభాజ్యమైన విస్తీర్ణంలో వాటా 266.66చ.అ. కారు ఓపెన్ పార్కింగ్ మరియు బేస్‌మెంట్, నీరు, విద్యుత్ మరియు సీవేజ్ అవసరాలను అన్ని కలుపుకొని దారులు, లాబీలు, లిఫ్టులు, మెట్లు మరియు షెడ్యూల్"ఎ" ఆస్తి యొక్క ఉమ్మడి ఉపయోగంలోని ప్రాంతాలను కలుపుకొని.

తేది:01-03-2023
ప్రదేశం: బెంగళూర్

చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

PUBLIC NOTICE

Please take this notice that the following vehicle owners have given their vehicles for service of various Honda brand models to carry repairs to their vehicles. The said vehicles were lying in service center of M/s. Fortune Motors Pvt Ltd, (Fortune Honda). Located in different locations of twin cities for want of approval / ready for delivery.

The said owners did not respond to phone calls and notices sent through R.P.A.D and courier services were returned unserved. Under the circumstances, the Company has no other alternative to proceed with dispose of it (AS IS WHERE IS BASIS) by way of public auction. The company got it valued the said vehicles through IRDA approved valuers and obtained the reports, the said vehicles are occupying valuable space in service centre since 10 years there by causing business loss to the company.

Inspite of this paper notice the vehicle owner's/concerned persons fails to take delivery of the said vehicles within one week from the date of publication, the company will dispose of vehicles without any notice, alone shall be responsible for the costs and consequences thereof.

CUSTOMER VEHICLES NEED TO SCRAP

S.NO	VEHICLE NO	FRAME NO	MODEL	CUTOMER NAME
1	AP10BF7836	ME4JF501JDT046289	ACTIVA	SOORNUR SANJEEV
2	AP29AF6545	ME4JF083L88541617	ACTIVA	
3	AP10AC5847	ME4JF085C48403805	ACTIVA	GANDUWA ORAON
4		ME4JC40CDA8017420	CBF STUNNER	PONNALA MANISH KUMAR
5	AP10AN8380	OTHE BRAND VEHICLE	Access 125	
6	AP23F3403	ME4KF074F38007193	ACTIVA	VISWANADHAM Y K
7	AP05AF7723	ME4KF074K38025443	ETERNO	CAESAR G
8	AP10AG6161	ME4KF071L58004665	ETERNO	AMAN JAIN
9	AP12D7304	ME4JF115J38026794	DIO	ABDUL ADIL QURESHI
10	AP13J2561		ETERNO	
11	AP11AQ7935	ME4JC447HC8129925	ACTIVA	MOSES
12	AP29B3602	ME4KF074J38019672	ETERNO	KRISHNA RAO D
13	AP09AW7666	ME4JF085L48608337	ACTIVA	SRIDHAR RAJ K
14	AP11AF1254	ME4JF083M88589908	ACTIVA	MOHD MEHMOOD
15	AP10AL7507	ME4JC40CCA8014147	CBF STUNNER	
16		ME4JC36DBC8231852	CB SHINE	AHMED KHAN
17		ME4JF082E78658019	ACTIVA	GAJENDAR SINGH
18	AP29AG3698	ME4JF083A98631889	ACTIVA	LAL BOI LENTHANG
19	AP10AR8991	ME4JC404A98025937	CBF STUNNER	B. SANDEEP
20	AP10AC4089		DIO	
21	AP09CB3365	ME4JC449JA8011846	ACTIVA	GAUTHAM GARG
22	AP09BR6061	ME4JF083K88523376	ACTIVA	P.PREAM
23	AP29AX4118	ME4JC40CLB8062520	CBF STUNNER	DONKENA SATHISH GOUD
24	TS08DTR1576	ME4JC622GD8005293	DREAM NEO	BADUGULA GRACE HELEN
25	AP10AU8146	ME4KC098L78054799	UNICORN	MRIDULA MADHELA
26	AP13J2561		ETERNO	
27	AP29S4715	ME4JF082A78504251	ACTIVA	SRINIVAS UPPALAPATI
28	AP13M9673	M4JF083A88167167	ACTIVA DLX	ANITHA MANTRI SMTM
29	AP29AJ9371	ME4JF082L58036767	ACTIVA	P. SRIDEVI
30	AP10AZ0249	ME4JC448MB8649321	ACTIVA	RAKESH AGARWAL
31	TS08ET0767	ME4JC627AFT040740	DREAM NEO	NAVEEN KUMAR REDDY NEMMA
32	AP09AU7930	ME4JF085E48457683	ACTIVA	MOHD ZAHEER UDDIN GHORI
33	AP29AG0207	ME4JC366L88169806	CB SHINE	K. SREEKANTH SHARMA
34	TS10NTR1727	ME4JF505BGT082735	ACTIVA 3G	KALE ANIL KUMAR
35	TS08GTR9026	ME4JF504HFT693957	ACTIVA 3G	NALLA DURGA
36	AP29P4422	ME4JF082H68340883	ACTIVA	V.MAHESH KUMART
37	AP12M7145	ME4JC583GC8030902	DREAM YUGA	MIR MUSHEER HUSSAIN
38	TS10UC0194	ME4JF50ABKT849701	ACTIVA 5G	HARBOURFRONT INDIA LLP
39	TS10UC0855	ME4JF50AEKG064083	ACTIVA 5G	HARBOURFRONT INDIA LLP

Sd/- Fortune Motors Pvt.Ltd. (FORTUNE HONDA)

సంపాదకీయం

'నమోక్రసీ'పై సుప్రిమెసీ..!

వ్యవస్థల స్వతంత్రతకు సంకెళ్లు వేసి, డెమొక్రసీని నమోక్రసీగా మార్చజూస్తున్న కుతంత్రాల కాలమిది. ప్రజాస్వామ్యానికి అత్యంత కీలకమైన ఎలక్షన్ కమిషన్ కూడా ఇందుకు మినహాయింపు కాదన్నది కొత్త ముచ్చటేం కాదు. అధికారంలో ఉన్నవారి విధేయులే ఎన్నికల సంఘానికి అధినేతలుగా ఎంపికవుతుంటే అది కేవలం ఓ జేబు సంస్థగా మారిపోవడం మొదలై చాలాకాలమే అయింది. ఎక్కాల్సిన పీఠాల కోసం,

> కోర్టులు ప్రభుత్వాన్ని నడపడానికి ప్రయత్నించకూడదన్న విషయం తమకు తెలుసునని, నియంతృత్వ పరిస్థితులు ఏర్పడకుండా నిరోధించడానికే మా ప్రయత్నమని తేల్చి చెప్పింది. ఏది ఏమైనా, ఎన్నికల నిర్వాహణ అనే బృహత్తర బాధ్యత కలిగిన ఎన్నికల సంఘం చేతుల్లోనే ప్రజాస్వామ్యం భవిష్యత్ ఉందనేది ఎంత నిజమో... ఆ భవిష్యత్తుకు కార్యనిర్వాహక వ్యవస్థ నుంచి ప్రమాదం పొంచి ఉందనేది కూడా అంతే నిజం. ఈ నేపథ్యంలో ఈ తీర్పు నిరంతరం దాడికి గురవుతున్న భారత ప్రజాస్వామ్యానికి ఓ ఉపశమనం.

ఎగరాల్సిన (ఎ)జెండాల కోసం పాలకపక్షాలు పన్నే పన్నాగాలకే తప్ప, ప్రజాభిప్రాయానికి తావేలేని ఓ తంతుగా నేడు ఎన్నికల ప్రక్రియ సాగిపోతున్నది. ఫలితంగా స్వేచ్ఛాయుతమైన, నిష్పాక్షికమైన ఎన్నిక ఈ దేశానికి దశాబ్దాల ఆకాంక్షగానే మిగిలిపోయింది. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘంలో ఏకపక్ష నియామకాలకు అడ్డుకట్ట వేస్తూ భారత అత్యున్నత న్యాయస్థానం చారిత్రాత్మక తీర్పు నిచ్చింది. కేంద్రం జోక్యాన్ని కత్తిరించింది. ప్రధానమంత్రి, లోక్‌సభలో ప్రతిపక్షనేత, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తులతో కూడిన త్రిసభ్య కమిటీ సిఫారసుల ద్వారానే ఎన్నికల కమిషనర్‌ల ఎంపిక జరగాలని స్పష్టం చేసింది. ఈ తీర్పు ఓ మార్పుకు దారిచూపగలదన్న ఆశాభావం కలిగించడం ఇప్పటికో శుభపరిణామం.

ఎన్నికల కమిషనర్ల నియామకంలో ప్రభుత్వాల ఏకపక్ష వైఖరిని సవాలు చేస్తూ, ఈ ఎంపికలో కొలీజియం తరహా విధానాన్ని కోరుతూ పలు ప్రజా ప్రయోజన వాజ్యాలు దాఖలైన విషయం తెలిసిందే. వీటిపై విచారణ జరిపిన ఐదుగురు సభ్యుల సుప్రీం ధర్మాసనం గత నవంబర్ 24న రిజర్వులో ఉంచిన తీర్పును గురువారంనాడు ఏకాభిప్రాయంతో వెల్లడించింది. ఈ సందర్భంగా ధర్మాసనం చేసిన పలు వ్యాఖ్యలు ఆలోచించదగినవి. "ఎన్నికల నిర్వహణ అనేది ప్రజాస్వామ్యంలో అతి పవిత్రమైన కర్తవ్యం. అత్యంత నిజాయితీగా, నిబద్ధతతో నిర్వర్తించాల్సిన ఈ ప్రక్రియను దుర్వినియోగం చేస్తే ఆ పర్యవసానాలు విధ్వంసకరంగా ఉంటాయి. తుదకు ప్రజాస్వామ్యానికే సమాధి కడతాయి" అన్న వ్యాఖ్య ఈ దేశానికి ఓ హెచ్చరిక. "ఇటీవల కొంత కాలంగా ఎన్నికల ప్రక్రియ నిరంతరంగా దుర్వినియోగమవుతోంది. రాజకీయాల్లో ధన, కండ బలం భారీగా పెరిగిపోయింది. రాజకీయాలు నేరపూరితమై, పార్టీలకు అధికారమే అంతిమ లక్ష్యంగా మారిపోయింది." అన్న విమర్శ వర్తమానానికి నిలువు టద్దం. ఈ పరిస్థితుల్లో మీడియాలో సైతం ఓ మెజారిటీ భాగం తన పాత్రను విస్మరించడమే గాక, పక్షపాత ధోరణితో వ్యవహరిస్తోందని చెప్పడమూ సత్యదూరం కాదు.



ఈసీ స్వతంత్రతపై కూడా ధర్మాసనం కొన్ని విలువైన అభిప్రాయాలను వ్యక్తీకరించింది. అధికారపక్షం ఒత్తిళ్ళకు లొంగిపోయేవారు స్వతంత్ర సంస్థల నియామకాలకు తగరనీ, అధికారంలో ఉన్నవారికి బానిసలుగా వ్యవహరించే వారు స్వతంత్ర సంస్థలకు నేతృత్వం వహించలేరనీ కుండబద్దలు కొట్టింది. ఇవి భావికి సూచికలే కాదు, గతానికీ ప్రతీకలు. ఇప్పటి వరకూ నియమితులైన వారిలో అనేకుల నిర్వాకాలకు నిదర్శనాలు. ఇవి ఇక ముందు పునరావృతం కావడానికి వనరుల లేమి ఓ కారణం కాకూడదని కోర్టు పేర్కొంది. "ఆర్థిక వనరులకు కోతపెట్టడం కూడా ఎన్నికల కమిషన్‌ను లొంగదీసుకొనేందుకు ఓ మార్గం. దానివల్ల ఎన్నికల సంఘం దుర్బలంగా మారిపోవచ్చు" అని చెపుతూ... ఎన్నికల సంఘానికి శాశ్వత సచివాలయంతోపాటు, భారత సంఘటిత నిధి నుండి నేరుగా ఆర్థిక వనరులు సమకూరేలా నిబంధనల్లో మార్పులు చేయాలని స్పష్టం చేసింది. లొంగదీసుకోవడానికి ఏలికలు ఏ రూపంలో ప్రయత్నించినా తట్టుకోగలిగిన స్వతంత్ర శక్తిగా ఎన్నికల సంఘం ఉండాలన్న ప్రజల ఆకాంక్షను ఇది ప్రతిబింబిస్తోంది. తీర్పుతో పాటు ధర్మాసనం చేసిన ఈ వ్యక్తీకరణలు ఎన్నికల సంఘం స్వతంత్రతను కాపాడుకోవడంలో ఒక ముందడుగు. అదే సమయంలో ఈ దేశ ప్రజాస్వామిక విలువలను బలహీన పరచాలనుకునే శక్తులకు చెంపపెట్టు.

అందుకే దేశంలో స్వేచ్ఛాయుతమైన, నిష్పాక్షికమైన, పారదర్శకమైన ఎన్నికలకు ఈ తీర్పు మార్గం సుగమం చేయడంలో ఓ మైలురాయి వంటిదని ప్రజాస్వామ్యవాదులందరూ హర్షిస్తున్నారు. ప్రతిపక్షాలన్నీ స్వాగతిస్తుండగా, పాలకపక్షం నుండి ఏ స్పందనా లేకపోవడం గమనార్హం. కాకపోతే కొందరు ఇది శాసన, కార్యనిర్వాహక వ్యవహారాల్లో న్యాయస్థానం జోక్యం చేసుకోవడమేనని అక్కడక్కడా వినిపించీ వినిపించనట్టుగా గొణుగుతున్నారు. ఇలాంటి ఆరోపణలకు సైతం పరోక్షంగానే అయినా ధర్మాసనం ముందస్తుగా గట్టి సమాధానమే ఇచ్చింది. కోర్టులు ప్రభుత్వాన్ని నడపడానికి ప్రయత్నించకూడదన్న విషయం తమకు తెలుసునని, నియంతృత్వ పరిస్థితులు ఏర్పడకుండా నిరోధించడానికే మా ప్రయత్నమని తేల్చి చెప్పింది. ఏది ఏమైనా, ఎన్నికల నిర్వాహణ అనే బృహత్తర బాధ్యత కలిగిన ఎన్నికల సంఘం చేతుల్లోనే ప్రజాస్వామ్యం భవిష్యత్ ఉందనేది ఎంత నిజమో... ఆ భవిష్యత్తుకు కార్యనిర్వాహక వ్యవస్థ నుంచి ప్రమాదం పొంచి ఉందనేది కూడా అంతే నిజం. ఈ నేపథ్యంలో ఈ తీర్పు నిరంతరం దాడికి గురవుతున్న భారత ప్రజాస్వామ్యానికి ఓ ఉపశమనం.

ఆరెస్సెస్‌లో ఆ గుబులెందుకు? 'సర్నా' ఆదివాసీల ప్రశ్న!

తమ మతాచార పద్ధతిని (కోడ్‌ను) విడిగా ఒక మతంగా వర్గీకరించాలనే ఆదివాసీల డిమాండ్ ఆరెస్సెస్, దాని శాఖోపశాఖల్లో గుబులు రేకెత్తిస్తోంది. నవంబర్ 2020లో జరిగిన జార్ఖండ్ అసెంబ్లీ 'సర్నా' ప్రకృతిని మాత్రమే ఆరాధించే ఒక గిరిజన తెగ అని 2021 జనాభా లెక్కల్లో వారి మతాన్ని ప్రకృతి ఆరాధకులుగానే రాయాలని తీర్మానించింది. జార్ఖండ్ పక్క రాష్ట్రాల్లో కూడా ఈ తెగ ఉంది. తమ సంస్కృతీ సాంప్రదాయాలను విడిగా గుర్తించాలన్న వీరి డిమాండ్ చాలా కాలంగా ఉన్నా ఇటీవల ఊపందుకుంది.



ధీరేంద్ర కే ఝా

2020లోనే వీరు తమ డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఉద్యమించారు. 2021 ఫిబ్రవరిలో హార్వార్డ్ విశ్వవిద్యాలయంలో మాట్లాడుతూ... జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరేన్ "ఆదివాసీలు ఎప్పుడూ హిందువులు కారు, కాలేరు!" అని నొక్కి వక్కాణించారు. అది ఆ రాష్ట్రంలోని అనేక మంది మేధావుల ప్రశంసలందుకుంది. 2020 నుండి అనేక రాష్ట్రాల్లోని గిరిజనులు "గిరిజన మతాన్ని" పరిగణనలోకి తీసుకోవాలని ఆందోళన చేస్తున్నారు. 'సర్నా' మతాచారాన్ని (కోడ్‌ను) లెక్కలోకి తీసుకోవాలని పోరాడుతున్నారు. ఈ డిమాండ్ సాధనకై జార్ఖండ్,

> సర్నా 'కోడ్' డిమాండ్ సంఘ్ పరివార్ ఆలోచనా ధోరణికి విరుద్ధమైంది. గిరిజనులు అడవుల్లో నివసించే హిందువులని (వనవాసులని) ఆరెస్సెస్ దశాబ్దాలుగా ప్రచారం చేస్తున్నది. వారి మతాన్ని విడిగా గుర్తించ నిరాకరిస్తున్నది. వేదాల వారసులైన హిందువులే అసలు సిసలైన భారతీయులనే వాదనకు ఈ గిరిజన మతం విరుద్ధమైంది. గిరిజనులను హిందువుల్లోకి తెచ్చేందుకు బాధ్యత తీసుకున్న ఆరెస్సెస్ 'అఖిల భారతీయ వనవాసి కళ్యాణ ఆశ్రమం' (ఎబివికెఎ) కృషికి దెబ్బే!

చత్తీస్‌ఘడ్ వంటి అనేక రాష్ట్రాల గిరిజనులు ఆ మధ్య ఢిల్లీలో ధర్నా చేశారు. 2021 జనాభా లెక్కల ప్రక్రియ ప్రారంభం కాలేదు. 2022 జూన్‌లో "తదుపరి ఉత్తర్వులు" వెలువడేవరకు జనాభా లెక్కలు ఆలస్యమవుతాయని పార్లమెంటులో ప్రకటించింది మోడీ సర్కార్! కారణం 'కోవిడ్ 19' అని కూడా ఆ ప్రకటనలో పేర్కొంది.

ప్రస్తుతానికి జనాభా లెక్కల్లో హిందు, క్రిస్టియన్, ఇస్లామిక్, సిక్కు, బౌద్ధ, జైన అనే ఆరు మతాల పేర్లు రాసేందుకే అవకాశం ఉంది. ఆదివాసిక్రిస్టియన్లు తమ మతాన్ని క్రిస్టియానిటీగా ప్రకటించుకునే అవకాశం ఉండగా, ఇతరులకు "ఇతర మత ఆచారాలు" అని రాసుకునే అవకాశముంది. 'సర్నా' అని రాస్తేనే తమ సంస్కృతిని కాపాడుకోగలమనే నమ్మిక ఈ గిరిజనుల్లో ఉంది.

ఈ సర్నా 'కోడ్' డిమాండ్ సంఘ్ పరివార్ ఆలోచనా ధోరణికి విరుద్ధమైంది. గిరిజనులు అడవుల్లో నివసించే హిందువులని (వనవాసులని) ఆరెస్సెస్ దశాబ్దాలుగా ప్రచారం చేస్తున్నది. వారి మతాన్ని విడిగా గుర్తించ నిరాకరిస్తున్నది. వేదాల వారసులైన హిందువులే అసలు సిసలైన భారతీయులనే వాదనకు ఈ గిరిజన మతం విరుద్ధమైంది. గిరిజనులను హిందువుల్లోకి తెచ్చేందుకు బాధ్యత తీసుకున్న ఆరెస్సెస్ 'అఖిల భారతీయ వనవాసి కళ్యాణ ఆశ్రమం' (ఎబివికెఎ) కృషికి దెబ్బే!

క్రిస్టియన్ మతంలోకి పెద్ద ఎత్తున గిరిజనుల మతమార్పిడులను అడ్డుకునే సాకుతో ఈ ఎబివికెఎను 1952లో స్థాపించారు. దీనికి సైద్ధాంతిక నేతృత్వం ఎం.ఎస్. గోల్వల్కర్. గిరిజనులు తగు సంఖ్యలో ఉన్న దేశంలోని అన్ని జిల్లాల్లో చిన్న చిన్న ఎబివికెఎ కేంద్రాలను ఆరెస్సెస్ స్థాపించింది. ఈ కేంద్రాలు పాఠశాలల నిర్వహణతో పాటు ఇతర సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు - హెల్త్ క్యాంప్‌లు, పెద్ద సంతల నిర్వహణ, ఆటలు ఆడించడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నది. 'సర్నా కోడ్' కావాలనే పేర జరిగే ఉద్యమం హిందూ సమాజాన్ని 'చీల్చే కుట్ర' అని జార్ఖండ్‌లో పాలాము జిల్లా వనవాసి కళ్యాణ కేంద్ర కార్యదర్శి అశ్విని కుమార్ మిశ్రా చెప్పుకొచ్చారు. "వనవాసీల్లాగే మేమూ చెట్లని, నదుల్ని, కొండల్ని పూజిస్తాం. ఏమితేడా లేదు. మేమంతా హిందువులమే" అన్నారు.

ఇప్పుడు జరిగే ఉద్యమంలోని ఆదివాసీలను వ్యతిరేకం చేసుకోకుండా ఆరెస్సెస్ నిశ్చలంగా ఉంది. ఇటీవల బెంగుళూరులో జరిగిన ఆరెస్సెస్ జాతీయ సమ్మేళనం సందర్భంగా కూడా ఈ విషయంపై పెదవి విప్పలేదు. నవంబర్ 15న జన్ జాతీయ గౌరవ్ దివస్ నాడు మోహన్ భగవత్ చత్తీస్‌ఘర్‌లో ఒక ఉపన్యాసం చేశారు. ఎటువంటి వివాదాలకు తావివ్వకుండా భారతదేశం తమ మాతృభూమి అనుకునే వారంతా భారతీయులే వంటి సాదా మాటలతోనే మోహన్ భగవత్ ఉపన్యాసం ముగిసిపోయింది. ప్రపంచం మొత్తం మీద భిన్నత్వంలో ఏకత్వం కలది హిందుత్వం మాత్రమే" అన్నారు మోహన్ భగవత్. విడిగా మతం కావాలనే డిమాండ్ కాకుండా హిందువుల్లోనే వారుండాలనే సలహా మినహా గిరిజనుల మనోభావాలను దెబ్బతీసే ఏమాటా ఆయన ఉపన్యాసంలో లేదు. అయితే... దేశ అత్యున్నత రాజ్యాంగ పదవిలోకి ద్రౌపది ముర్ము ఎన్నికైన తర్వాత ఆదివాసి మతం కోసం డిమాండ్ మరింత ఊపందుకుంది.

గిరిజనుల డిమాండ్‌ను కేంద్ర ప్రభుత్వం తప్పనిసరిగా వ్యతిరేకిస్తుందనే భరోసా ఆరెస్సెస్‌లో

> గిరిజనుల డిమాండ్‌ను కేంద్ర ప్రభుత్వం తప్పనిసరిగా వ్యతిరేకిస్తుందనే భరోసా ఆరెస్సెస్‌లో కనపడుతోంది. సర్నా కోడ్ కోసం పెద్ద సంఖ్యలో గిరిజనులు ఆందోళన చేస్తున్న మరో రాష్ట్రం చత్తీస్‌ఘర్. అక్కడి ఒక ఆరెస్సెస్ నేత ఈ పరిస్థితిని ఏదో ఒకరకంగా మోడీ సర్కార్ సరిచేస్తుందన్న నమ్మకంతో ఉన్నాడు. "ఎట్టి పరిస్థితిలోనూ మరో మతాన్ని కొత్తగా సెన్సస్ లెక్కల్లో చేర్చరు" అన్న గట్టి నమ్మకం తనకుందన్నాడీ మహానుభావుడు. ఈ లోపు హిందువులుగా ఉన్న మనల్ని చీల్చే ఏ కుట్రలనూ సాగనీయరాదని తాము వనవాసీలను "ఒప్పిస్తా"మన్నాడు.

కనపడుతోంది. సర్నా కోడ్ కోసం పెద్ద సంఖ్యలో గిరిజనులు ఆందోళన చేస్తున్న మరో రాష్ట్రం చత్తీస్‌ఘర్. అక్కడి ఒక ఆరెస్సెస్ నేత ఈ పరిస్థితిని ఏదో



ఒకరకంగా మోడీ సర్కార్ సరిచేస్తుందన్న నమ్మకంతో ఉన్నాడు. "ఎట్టి పరిస్థితిలోనూ మరో మతాన్ని కొత్తగా సెన్సస్ లెక్కల్లో చేర్చరు" అన్న గట్టి నమ్మకం తనకుందన్నాడీ మహానుభావుడు. ఈ లోపు హిందువులుగా ఉన్న మనల్ని చీల్చే ఏ కుట్రలనూ సాగనీయరాదని తాము వనవాసీలను "ఒప్పిస్తా"మన్నాడు.

ఆదివాసీలను ఆరెస్సెస్ నుండి కచ్చితంగా వేరుచేసే గీత ఈ 'సర్నా'కోడ్. "ఆరెస్సెస్ సర్నాకోడ్‌ను వ్యతిరేకిస్తున్నది. వనవాసీలు పేర ఆదివాసీలను హిందువులుగా మార్చేందుకు అది ప్రయత్నిస్తోంది. ఇంతకాలం ఆదివాసీలను ఒకరికి వ్యతిరేకంగా మరొకర్ని రెచ్చగొట్టి అది తన పబ్బం గడుపుకుంది" అంటారు జార్ఖండ్‌లోని ఆదివాసి గ్రూపుల కేంద్రీయ సమితి నాయకుడు అజయ్ టిర్కే. సర్నాకోడ్ కోసం సాగే ఉద్యమానికి నాయకత్వం వహించే సంస్థ ఇది. ఈ ఉద్యమం ఊపందుకునే సరికి ఆరెస్సెస్ మరో పల్లవి లంకించుకుంది. మరో మతాన్ని (సర్నాను) గనుక ఎంచుకునేట్లయితే హిందువులుగా ఇప్పటిదాకా అందుకున్న రాయితీలేవీ వర్తించవని ప్రచారం చేస్తున్నారు. 2011 జనాభా లెక్కల్లో దాదాపు 50లక్షల మంది గిరిజనులు "ఇతరులు" అని తమ మతాన్ని రాశారని టిర్కే అంటారు. ఇది 40లక్షలుగా ఉన్న జైన్ల కంటే ఎక్కువ అని టిర్కే చెప్పారు.

ఆదివాసీల సాంస్కృతిక అస్తిత్వాన్ని ఇది దిగమింగే చర్య. "ఆరెస్సెస్ ఆదివాసీలను హిందువులుగా పేర్కొనడాన్ని నేను అంగీకరించను" అంటారు జార్ఖండ్‌కు చెందిన ప్రఖ్యాత ఆదివాసి కవి అనుజ్ లుగూన్. "ఆదివాసీలు ప్రత్యేక అస్తిత్వం ఉన్నవారు. హిందువుల నమ్మకాల కంటే మా విశ్వాసాలు వేరు. మా తాత్విక చింతనే వేరు" అంటారాయన. వర్ణాశ్రమ ధర్మం హిందువులకు కీలకం. ఆదివాసీలకు దానికి సంబంధమే లేదు. వర్ణాశ్రమ పద్ధతికి వెలుపల వారుంటారు.

'సర్నా' మతాన్ని అనుమతించకపోతే తానే జనాభాలెక్కల్లో ఓఆర్‌పీ (అదర్ రెలిజియస్ ప్రాక్టీసెస్) అని రాస్తాన"ని లుగూన్ తెగేసి చెప్పారు. "ఆదివాసీల సాంస్కృతిక వారసత్వం, మతపరమైన తాత్విక చింతన, ఆదివాసీ గ్రూపులు ఎంత భిన్నమైనవైనా అవన్నీ 'జల్, జంగల్, జమీన్'తో ముడిపడివున్నాయి" అంటారు లుగూన్. "ఆదివాసీల డిమాండ్‌ను అంగీకరించడం మంచిది. ఎందుకంటే అది రాజకీయాలతో సంబంధం లేనిది. అది ఆదివాసీల సాంస్కృతిక అస్తిత్వంతో ముడిపడి ఉంది" అని లుగూన్ తేల్చి చెప్పారు.

ఒక మతం వారిని మరో మతంలో బలవంతంగా కలిపే ప్రయత్నం గాని, లేదా ఒప్పించే ప్రయత్నంగాని సంక్లిష్టమైనవి. ఇది ఊహించలేని పరిణామాలకు దారితీయవచ్చు. లోతులు తెలియనంత క్రోధాన్ని రగిలించవచ్చు. తనపై సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా గిరిజనులను హిందువుల్లో కలిపేసు కోవచ్చని ఆరెస్సెస్

> 'సర్నా' మతాన్ని అనుమతించకపోతే తానే జనాభాలెక్కల్లో ఓఆర్‌పీ (అదర్ రెలిజియస్ ప్రాక్టీసెస్) అని రాస్తాన"ని లుగూన్ తెగేసి చెప్పారు. "ఆదివాసీల సాంస్కృతిక వారసత్వం, మతపరమైన తాత్విక చింతన, ఆదివాసీ గ్రూపులు ఎంత భిన్నమైనవైనా అవన్నీ 'జల్, జంగల్, జమీన్'తో ముడిపడివున్నాయి" అంటారు లుగూన్. "ఆదివాసీల డిమాండ్‌ను అంగీకరించడం మంచిది. ఎందుకంటే అది రాజకీయాలతో సంబంధంలేనిది. అది ఆదివాసీల సాంస్కృతిక అస్తిత్వంతో ముడిపడి ఉంది" అని లుగూన్ తేల్చి చెప్పారు.

భావిస్తోంది. ఇంత తీవ్రమైన ప్రతిఘటన రావడంతో సర్ సంఘ్ చాలక్ నుండి సామాన్య కార్యకర్త వరకు ఆరెస్సెస్ పరివారం గందరగోళంలో పడింది.

(కారవాన్ సౌజన్యంతో)
స్వేచ్ఛానువాదం: ఆరెస్బీ.



కేంద్రం 'బండ' బాదుడు

సెకనుకు రూ.3.5లక్షలు, నిమిషానికి రూ.2.1కోట్లు, గంటకు రూ.126కోట్లు, రోజుకు రూ.3,024కోట్లు, నెలకు రూ.90,720కోట్లు, ఏడాదికి రూ.10.88లక్షల కోట్లు, గడిచిన ఎనిమిదన్నరేండ్లలో రూ.92లక్షల కోట్లు... ఏంటి ఈ లెక్కలన్నీ? భారతదేశానికి ఏ ఎగుమతుల రూపంలో వచ్చిన ఆదాయమో, లాభాలో అనుకుంటే మీరు కచ్చితంగా పొరపాటు పడ్డట్టే. ఎందుకంటే ఇది బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి చేసిన అప్పు. 2014-15లో భారతదేశం అప్పు రూ.62,78,553కోట్లు ఉండగా, ఇప్పుడది 2022-23వ ఆర్థిక సంవత్సరానికి రూ.147.19లక్షల కోట్లకు పెరిగింది. మరి ఇప్పుడెందుకు ఈ లెక్కలనేగా మీ సందేహం. తాజాగా బుధవారం దేశంలో మరోసారి పెరిగిన గ్యాస్ ధరలను చూస్తే ఈ లెక్కలను గుర్తుచేయాల్సి వచ్చింది. అంటే దేశంలోని ప్రతీ భారతీయుని నెత్తిన సగటున రూ.1లక్షకు పైగా తలసరి అప్పు ఉందన్న మాట. మరి ఇంత భారీ స్థాయిలో అప్పులు చేస్తున్న భారతదేశంలో నిత్యావసర ధరలెందుకు మండుతున్నాయో భారతీయులకు అర్థం కాక జుట్టుపీక్కుంటున్నారు. ఒకసారి గ్యాస్ ధరల పెరుగుదలను గుర్తుచేసుకుంటే బీజేపీ అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలో అంటే 2014లో రూ.414లు ఉంది. ఆ వెంటనే 2015లో రూ.606కు పెరిగింది. 2016లో రూ.747కు పెరిగింది. ఈ లెక్కన 2021లో రూ.819, 2022లో రూ.1150 తాజాగా 2023 మార్చి1న హైదరాబాద్ నగరం సహా వివిధ ప్రాంతాల్లో రూ.1170 దాటి 1200లకు చేరువ అవుతోంది. దీనిపై దేశ వ్యాప్తంగా నిరసనలు మిన్నంటాయి. ఒక పక్క ఎడతెరిపి లేకుండా పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి, మరో పక్క గ్యాస్ ధరలు పెంచడం సామాన్యులకు ఇబ్బందులు తెచ్చి పెడుతోంది. గతేడాది జూలై నుండి కాస్తంత స్థిరంగా ఉన్నట్టు కనిపించినా ఎవరూ ఊహించని విధంగా మళ్లీ కేంద్రం షాకిచ్చింది. దీంతో వంటింట్లో గ్యాస్ మంటలు చెలరేగినట్టయింది. అంతకంతకూ పెరుగుతున్న దేశ అప్పుతో పాటు తలసరి అప్పు, నిత్యావసర ధరలు కూడా అమాంతం పెరుగుతున్నాయి. ఇప్పటికే జీఎస్టీతో చాలా సరుకుల ధరలు పెరిగి కునారిల్లుతున్న దేశ జనాభాపై గ్యాస్ భారం అంతకంతకూ పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. దాదాపు డొమెస్టిక్ సిలిండర్‌పై ఉన్న సబ్సిడీని ఎత్తేసినట్టే కాగా గడిచిన ఎనిమిదేండ్లుగా కేంద్ర బడ్జెట్‌లోనూ పెట్రోల్ గ్యాస్ అధారిత సబ్సిడీలకు మంగళం పాడినట్టుగా తెలుస్తోంది. 2019లో లోక్‌సభ ఎన్నికల ముందు గ్యాస్ సబ్సిడీ దేశీయంగా సుమారు రూ.34వేల కోట్లుగా ఉండగా, తీరా ఎన్నికల్లో అధికారం చేజిక్కించుకుని ప్రస్తుతం రూ.5వేల కోట్లకు కుదించడం బట్టి గ్యాస్‌పై సబ్సిడీ ఎత్తేసినట్టేనని రుజువు అవుతోంది.

గ్యాస్ కనెక్షన్‌లేని నిరుపేద కుటుంబాలకు ఉచితంగా గ్యాస్ పంపిణీ చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద మొదటి సారిగా మే 1, 2016న ఈ పథకాన్ని ప్రారంభించింది. తొలి విడతగా దేశంలోని 1,47,43,862 మందికి ఉజ్వల గ్యాస్ పంపిణీ చేసింది. ఆ తర్వాత రెండో విడతగా 10 ఆగస్టు 2021న పీఎంయూవై 2.0 కింద ఉత్తరప్రదేశ్‌లోని మహోబా జిల్లాలో వర్చువల్‌గా ప్రధాని ప్రారంభించారు. ఇప్పటికే కేంద్రం విడుదల చేసిన నివేదిక ప్రకారం మొత్తం 8.03కోట్ల మందికి ఉజ్వల గ్యాస్ పంపిణీ చేయగా అందులో అగ్రభాగం బీజేపీ పాలిత రాష్ట్రాలకు ఇచ్చినట్టు విపక్షాలు ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. ఇక తాజాగా గ్యాస్ ధరలు అంతకంతకూ పెంచుకుంటూ పోతుండటంతో చాలా మంది పేద, మధ్య తరగతి ప్రజలు గ్యాస్ కనెక్షన్ ఉన్నా రీఫిల్ నింపుకోలేని పరిస్థితులు కనిపిస్తున్నాయి. రానురానూ గ్యాస్ వినియోగం కూడా చాలా వరకూ తగ్గిపోయే సూచనలు కనిపిస్తున్నాయి. ఒక వైపు నిత్యావసర ధరలు పెరుగుతుండటం, మరోవైపు ఆదాయ వనరులు సన్నగిల్లడంతో అనివార్యంగా పేద, మధ్యతరగతి ప్రజలు కష్టాల్లోకి నెట్టబడుతున్నారు. ఇక కూలీ పనులకు వెళ్లే వారి పరిస్థితి మరింత దారుణంగా ఉండనుంది. గ్యాస్ ధరల పెంపుపై దేశ వ్యాప్తంగా ప్రజలు నిరసనలు పెరిగినా కేంద్రం పట్టించుకోకపోవడం బాధాకరం.



వి. నాగయ్య
9441877695

ర్యాగింగ్! ఇది 'ప్రీతి' కరమా?



యాడ నుంచి వచ్చిందో
కాగడా పెట్టి వెతికినా దొరకని,
మానవత్వపు జాడలు
వర్ణించలేని వేదన సొంతమైన
"ర్యాగింగ్" ఆట.

పైశాచిక వికృత చేష్టల చెరలో,
కఠినానుభూతులు
ఎదలో రొదపెడుతోన్న వేళ,
మనోతటాకంలో నిశ్చలత్వం
నిర్వీర్యమయ్యేదాకా
గద్దింపు గులకరాళ్లు
పడుతూనే ఉంటే,
మాటల శరాలు
మదిలో ముళ్ళై గుచ్చుకోగా,
కంటికి కనపడని ఘాతాలతో
మనసు గాయపడుతోంటే
మనుగడ మగతృష్ణకాగా
ఆకాంక్షలు, కలలు కల్లలై పోగా,
వడగాడ్పుకు మాడిపోయిన
లేత ఆకులా,
పొంగి పొంగి ఉరికే జలపాతంలా,
ఈ బాధలు నే తాళలేనంటూ
గుండెనిండా అలజడి
ప్రకంపనల వత్తిడిలో
మాటలు లేని మూగతనంతో
రెక్కలు తెగిన విహంగమై,
గుండెలుపిండే వ్యథనాగ్నిని
చల్లార్చే లేపనం
ఆత్మహత్యేననుకుంటూ,
తిరిగిరాని లోకాలోకనకై
అనంత వాయువుల్లో కలిసిపోతున్న
ప్రాణాల విలువ తెలీకనేమో!
"ర్యాగింగ్ భూతం"
హుంకరింపులు, విజృంభణలు.


తనలో తానే తొంగిచూడలేని
అగాధాలను చూస్తూ
చీకటి తీవెల వీణను మీటుతోన్న
ఓ విద్యార్థీ!
విద్యనర్థించాలి కానీ
సాటివారి ప్రాణాలను కాదు.

వేమూరి శ్రీనివాస్
9912128967

ర్యాగింగ్ ఓ పైశాచిక ప్రవృత్తి

విద్యాలయాలు విలువలకు నిలయాలు. చదువులు సంస్కారాలద్దాల్సిన చోట ర్యాగింగ్ విషసంస్కృతి జడలు విప్పి యువత జీవితాలతో చెలగాట మాడుతున్న సంఘటనల నేపథ్యంలో వీటికి ఎవరు బాధ్యత వహించాలి? యజమానులా, ప్రభుత్వాలా, సమాజమా... ఓసారి తాజా పరిస్థితులను పరిశీలిద్దాం... ఉన్నత, వృత్తి విద్య, వైద్య విద్య కళాశాలలలో ర్యాగింగ్ విష సంస్కృతి, వేధింపుల కబంధ హస్తాల్లో ఎందరో యువతీ, యువకులు అర్థాంతరంగా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఎన్నో ఆశ(ఆశయా)లు లక్ష్యాలతో ఉన్నత చదువుల కోసం వచ్చి ర్యాగింగ్ బారిన పడుతున్నారు. తప్పు చేసిన వాళ్లకు శిక్షలుపడే సంగతేమో గానీ, భరించలేని బాధితులు వాళ్లకు వాళ్లే శిక్షలు వేసుకుంటున్నారు. వాళ్ల తల్లిదండ్రులకు కడుపుకోతను మిగుల్చుతున్నారు. ఆయా రంగాల్లో సమాజానికి ఎంతోచేయూతను ఇవ్వాల్సిన యువతరం వారి బంగారు భవిష్యత్తును బలి చేసుకుంటున్నారు. ఇలా ఈ మధ్య ఇద్దరు అమ్మాయిలు వైద్య విద్యార్థిని ప్రీతి, బీటెక్ విద్యార్థిని రక్షితలు ర్యాగింగ్ వేధింపులు భరించలేక బలవన్మరణానికి పాల్పడ్డారు. సీనియర్ విద్యార్థులు జూనియర్లకు ఎంతో ఆదర్శంగా ఉండాల్సిన బాధ్యతలను విస్మరించి, ర్యాగింగ్ చేస్తూ వారిని భయభ్రాంతులకు గురిచేయడం ముమ్మాటికీ మంచి పద్ధతి కాదు. శృతిమించుతున్న సీనియర్ల ఆగడాలు, బరితెగింపు వ్యాఖ్యలు, వికృత చేష్టల గురించి కళాశాలల యాజమాన్యాలు, సంబంధిత అధికారుల నిర్లక్ష్యం వల్ల ఇటు తల్లిదండ్రులకు చెప్పుకోలేక సీనియర్ల ఆగడాలు తట్టుకోలేక ఆత్మహత్యలకు లోనవుతు న్నారు. ఇటువంటి పరిస్థితు లలో ఈ సమాజం, ప్రభుత్వా లు లోపాన్ని సరిదిద్దడంలో ఉదాసీనత వీడాలి. ప్రజల ఆరోగ్యాలకు భరోసా ఇచ్చే వైద్యులను "కనిపించే దేవుళ్ళుగా-ప్రాణబిక్ష పెట్టే ప్రాణప్రదాతలు"గా గౌరవిస్తారు. ఇలాంటి పవిత్రమైన బాధ్యతాయుతమైన వైద్య విద్యార్థులు ఎంతో ఓర్పును, నేర్పును కలిగి ఉండాలి. తమ తోటి వైద్య విద్యార్థు(మెడికో)ల పట్ల కిరాతకంగా, అమానవీయంగా ప్రవర్తించే వాళ్ళు భవిష్యత్తు లో వైద్య పట్టాలు పుచ్చుకున్నాక, రోగులకు సాంత్వన, ఆరోగ్య భరోసా, నమ్మకం ఏర్పలచగలరా!. వీరిది ముమ్మాటికీ క్షమించ రాని నేరం. ఈ పైశాచిక విష సంస్కృతి మూలంగా ఉన్నత చదువులు చదివి ఎన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించి, సమాజానికి ఎంతో సేవలు చేయాలనే సదాశయాలను మరిచి తమ జీవితాలను అంతం చేసుకుంటున్నారు. గడిచిన ఐదేండ్ల కాలంలో సీనియర్ల దౌర్జన్యాలను, తీవ్రమైన పని భారాన్ని వైద్య విద్యార్థులు తట్టుకోలేక 119మంది ఆత్మహత్యలకు పాల్పడినట్లు జాతీయ వైద్య మండలి (ఎన్.ఎం.సి) గణాంకాలు చెపుతున్నాయి. మెడికో పీజీ విద్యార్థులకు వారానికి 48గంటలే పనిచేయాలనే ఆదేశాలు ఆచరణలో అమలు కావడం లేదు. దీనికి తోడు సీనియర్ల కళాశాలలో, వసతి గృహాల్లో పరాకాష్టకు చేరి హద్దులు దాటిపోతోంది. గుంజీలు తీయించడం, గోడకుర్చీలు వేయించడం, దుస్తులు విప్పించడం, ఆహారం, మద్యం తెమ్మనడం, ఒత్తిళ్లు, శారీరక హింసలు చేస్తూ ఉన్నట్లు ఇంతకుముందే ఈ బాహ్య ప్రపంచానికి ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియాల్లో వైరలైన విషయం అందరికీ తెలిసిందే. వాటి నుంచైనా కఠిన శిక్షలు, కౌన్సిలింగ్ చేసి జాగ్రత్తలు తీసుకుంటే నేడు ప్రీతి, రక్షితలలా ఇంకొందరి మరణాలు జరిగేవి కావు. ఈ నిర్లక్ష్యం ఇంకెన్నాళ్లు? ఇంకెంతమంది ఈ ర్యాగింగ్ భూతానికి బలవాలీ! అని బాధిత కుటుంబాలు, సమాజం దిగ్భ్రాంతికి గురవుతోంది. ప్రభుత్వం తక్షణమే ప్రభుత్వ ప్రయివేటు కళాశాలలలో వసతి గృహాల్లో, భోజనశాలల్లో తదితర చోట్ల సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఉంచాలి, వాటిని ఎప్పటి కప్పుడు పనిచేసేలా ప్రతిరోజూ పర్యవేక్షణ చేయాలి. జాతీయ వైద్య కమిషన్ ఆదేశాల మేరకు ప్రతి వైద్య కళాశాలలో ర్యాగింగ్ నిరోధక బందాన్ని ఏర్పరిచి పర్యవేక్షణ పెంచాలి. ఇవి ఉత్సవ విగ్రహం కారాదు. ర్యాగింగ్ బాధితులు ఫిర్యాదు చేయడానికి వీలుగా ఫిర్యాదు పెట్టెలను, ఫోన్ నెంబర్లను కనబడేలా ఉంచాలి. కొత్త, పాత విద్యార్థుల మధ్య ప్రత్యక్షంగా పరిచయాలు చేయాలి. ర్యాగింగ్ చర్యలకు పాల్పడితే శిక్షలు, జరిమానాలు, కఠిన చట్టాల గూర్చి అవగాహనపరచాలి. అనునిత్యం కౌన్సిల్ నిర్వహిస్తూ గాడి తప్పుతున్న విధానాలను, గురుతర బాధ్యతలను, ఒకరినొకరు గౌరవించుకునే విధానాన్ని నైతిక విలువలను కళాశాలలో పెంపొందించాలి. అన్ని చోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. ర్యాగింగ్‌కు పాల్పడే విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడాలి. ర్యాగింగ్‌కు పాల్పడిన తోడ్పడిన వారిని వైద్య విద్యకు అనర్హులుగా ప్రకటించా లనే చట్టాన్ని ఈ మధ్య జరుగుతున్న వరుస అమానవీయ ఆత్మహత్య సంఘటనలతో అమలు చేయాలనే డిమాండ్ ముందు కొస్తున్నదని విద్యార్థులను హెచ్చరించాలి. విద్యార్థుల భవిష్యత్ అంధ కారమవుతుందని మానవీయ దృక్పథంతో ఉపేక్షించడం వల్ల వీరి ఆగడాలు మితిమీరి పోతున్నాయి.





> ర్యాగింగ్ వేధింపులను ఎదుర్కొనేవారు మౌనంగా భరించవద్దు. ఆ సమస్యను తల్లిదండ్రులతోనో, సన్నిహితులతోనూ పంచుకుంటే పరిష్కారం దొరుకుతుంది. ఆత్మహత్యలే అంతిమమార్గం కారాదు. మనసు నుంచి ఆత్మహత్యల ఆలోచనను తరిమివేయాలి. ఆత్మవిశ్వాసం పెంచుకోవాలి. ఉన్నత చదువులు, మహోన్నత ఆశయాలు, లక్ష్యాల ముందు క్షణికావేశానికి లోనుకారాదు. ప్రపంచంలో అతి విలువైనది ఏదైనా ఉందా అంటే? అది "ప్రాణం" ఒక్కటే. అంత విలువైన జీవితాన్ని చేజార్చుకోవద్దు.

వరుస సంఘటనల దృష్ట్యా.. ర్యాగింగ్ నిరోధక కమిటీలు, నిఘా బృందాలు, కళాశాల యాజమాన్యాలు, ప్రభుత్వాలు ఉదాసీనత వీడి కఠిన చర్యలకు పూనుకోవాలి. ర్యాగింగ్‌ను, ఆత్మహత్యలను తగ్గించడానికి ఎప్పటి కప్పుడు కళాశాలలో విద్యార్థుల మధ్య కౌన్సిలింగ్ శిబిరాలు నిర్వహించాలి. ర్యాగింగ్ శృతి మించి పరాకాష్టకు చేరి హత్యలు, ఆత్మహత్యలకు దారితీస్తున్నాయి. ర్యాగింగ్‌కు ఆస్కారం ఉన్న కళాశాలైన, కార్యాలయాలైన, వసతిగృహాలైన, పబ్లిక్ ప్రదేశాలైన ర్యాగింగ్ వేధింపులను నివారించడానికి బలమైన యంత్రాంగం, ఫిర్యాదు అందగానే ఆ ప్రదేశానికి చేరి బాధితులను రక్షించడం, బాధ్యులను శిక్షించేలా నిఘా యంత్రాంగాన్ని పెంచాలి. ర్యాగింగ్ వేధింపులను ఎదుర్కొనే వారు మౌనంగా భరించవద్దు. ఆ సమస్యను తల్లిదండ్రులతోనో, సన్నిహితులతోనూ పంచుకుంటే పరిష్కారం దొరుకుతుంది. ఆత్మహత్య లే అంతిమమార్గం కారాదు. మనసు నుంచి ఆత్మహత్యల ఆలోచనను తరిమివేయాలి. ఆత్మవిశ్వాసం పెంచుకోవాలి. ఉన్నత చదువులు, మహోన్నత ఆశయాలు, లక్ష్యాల ముందు క్షణికావేశానికి లోనుకారాదు. ప్రపంచంలో అతి విలువైనది ఏదైనా ఉందా అంటే? అది "ప్రాణం" ఒక్కటే. అంత విలువైన జీవితాన్ని చేజార్చుకోవద్దు.

మేకిరి దామోదర్
సెల్ 9573666650

పగటి కునుకు మంచిదే...



ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపడానికి నిద్ర చాలా ముఖ్యం. అలసిన శరీరానికి విశ్రాంతి చాలా అవసరం. అందుకే రాత్రి నిద్రకి అధిక ప్రాధాన్యం ఇస్తారు. శరీరం తిరిగి శక్తిని పొందటం కోసం ప్రతిరోజు కనీసం 7-9 గంటలు నిద్రపోవాలని చెబుతారు. కానీ మనలో చాలా మందికి నిద్రలేమి సమస్యలు, ఒత్తిళ్ళ కారణంగా కంటి నిండా నిద్ర కరువైంది. అటువంటి వారికి పవర్ న్యాప్స్ చక్కగా ఉపయోగపడతాయి. అదేనండీ అప్పుడప్పుడూ కాసేపు కునుకు. రోజు మొత్తం మీద పగటి వేళ కనీసం 8 నుంచి 30 నిమిషాల వరకు చిన్న కునుకు తీయడం మంచిదట. ఎప్పుడైనా, ఎక్కడైనా విశ్రాంతి తీసుకోవడానికి చాలా మంది ప్రయత్నిస్తారు. రోజులో వేర్వేరు సమయాల్లో పవర్ న్యాప్స్ తీసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు.

- పగటి పూట పవర్ న్యాప్ తీసుకోవడానికి సరైన సమయం లేదని నిపుణులు అంటున్నారు. అది వ్యక్తి వ్యక్తిగత కారకాలపై ఆధారపడి ఉంటుంది. పగలు 9-5 వరకు పనిలో ఉండే వ్యక్తులు నిద్రించడానికి ఉత్తమ సమయం భోజనం తర్వాత లేదా మధ్యలో కూడా తీసుకోవచ్చు. కొన్నిసార్లు ఇది మధ్యాహ్నం 12.30 నుంచి 2 గంటల మధ్య ఉంటుంది. సాయంత్రం 4 తర్వాత నిద్రపోవడం అంత ఆరోగ్యం కాదు. ఎందుకంటే పగటి పూట ఆలస్యంగా నిద్ర పోతే అది రాత్రిపూట నిద్రకు అంతరాయం కలిగిస్తుంది. సిర్కాడియన్ రిథమ్‌కి ఆటంకం ఏర్పడుతుంది.
- అప్పుడప్పుడు కునుకు మంచిదే కదా అని గంటలు గంటలు పడుకుంటే మాత్రం మెదడు పనితీరుని గణనీయంగా దెబ్బతీస్తుంది. అందుకే ఎక్కువ సేపు కాకుండా కొన్ని నిమిషాల నిద్ర ఆరోగ్యానికి మంచి చేస్తుంది.
- రెగ్యులర్ పవర్ న్యాప్స్ తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. దీని వల్ల జ్ఞాపకశక్తి మెరుగుపడుతుంది. సృజనాత్మకత బాగుంటుంది. గుండె జబ్బులు, స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గించే అవకాశం ఉంది. గుండె ఆరోగ్యానికి అప్పుడప్పుడు కునుకు చాలా ప్రయోజనకరంగా ఉంటుందని పరిశోధనలు చెబుతున్నాయి.
- రెగ్యులర్ న్యాపింగ్ వల్ల కొన్ని ప్రతికూల ప్రభావాలు ఉన్నాయి. రోజుకి గంట లేదా అంతకంటే ఎక్కువ సేపు నిద్రపోయే వారికి గుండె సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం 1.82 రెట్లు ఎక్కువ అని పలు పరిశోధనలు చెబుతున్నాయి. అందుకే కాసేపు కునుకు మాత్రమే ఆరోగ్యకరం. కొన్ని ఆరోగ్య పరిస్థితుల కారణంగా కూడా తరచూ నిద్రవస్తుంది.
- పవర్ న్యాప్స్, మెడిటేషన్... ఇవి రెండు పూర్తి భిన్నంగా ఉంటాయి. ధ్యానం చేసే వాళ్ళు స్పృహలో ఉంటారు. కానీ నిద్రపోయేవాళ్ళు అపస్మారక స్థితిలోకి వెళతారు. రెండింటి వల్ల రక్తపోటు, ఒత్తిడి స్థాయిలు, ఆందోళన తగ్గడంతో పాటు మెరుగైన మానసిక స్థితి ఏర్పడుతుంది. ధ్యానం చేయడం వల్ల మనసు, శరీరం ప్రశాంతంగా ఉంటాయి. 18-60 ఏండ్ల వయసు వాళ్ళు కనీసం 7 లేదా అంతకంటే ఎక్కువ గంటలు నిద్రపోవడం వల్ల రోగనిరోధక వ్యవస్థ బాగుటుంది. గుండెని రక్షించడంలో సహాయపడుతుంది. మెదడు పనితీరు బాగుంటుంది.
- దీర్ఘకాలికంగా నిద్రలేమితో బాధపడే వాళ్ళకి తగినంత నిద్రలేకపోవడం వల్ల మెదడు పనితీరు మందగిస్తుంది. అధిక రక్తపోటు, గుండె జబ్బులు, పక్షవాతం, మధుమేహం, ఊబకాయం, డిప్రెషన్‌కు గురవుతారు. కాబట్టి ఈ సమస్య ఉన్న వారు వెంటనే తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

కలమే మన బలం

ఉమ్మడి కుటుంబంలో బిజీగా గడిపే సభ్యుల మధ్య ఒంటరితనం ఆమె నేస్తమయింది. అదే ఆమె మనసును సాహిత్యం వైపుకు మళ్ళించింది. విస్తృతంగా చదివిన పుస్తకాలకు ప్రభావితం అయ్యింది. రాయాలనే కాంక్షను మరింత పెంచింది. అక్షరాన్ని ఆయుధంగా చేసుకుని కలం బలంతో సమాజాన్ని మార్చవచ్చనే నమ్మకంతో రాయడం మొదలుపెట్టింది. ఆమే సత్యనీలిమ. ఆమె సాహిత్య పరిచయం నేటి మానవిలో...



మీ బాల్యం, పెరిగిన వాతావరణం, చదువు ఎలా కొనసాగింది?

మాది సంప్రదాయమైన బ్రాహ్మణ కుటుంబం. అయినా కూడా వ్యవసాయ కుటుంబం. నా బాల్యమంతా మా గ్రామంలోనే గడిచింది. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి వరకు చదువుకున్నాను. మా గ్రామానికి 35 కిలోమీటర్ల దూరంలో ఉన్న వనపర్తిలో ఇంటర్, డిగ్రీ పూర్తి చేశాను. నేను పెరిగింది పల్లె వాతావరణం. ఉదయాన్నే పలకరించే సూర్యుడు, పక్షులు, ఇంట్లో ఉండే లేగదూడల పరుగులు ఇవే కాలక్షేపాలు. మేము ముగ్గురం అమ్మాయిలమే కాబట్టి ఆంక్షలు కూడా ఎక్కువే. పొలానికి వెళ్ళి అక్కడ కూడా వారు చేసే పనులు చూస్తూ నాకు చేతనైన సహాయం చేస్తూ ఎంతో ఆనందంగా గడిపాను.

సాహిత్యంతో మీ పరిచయం?

మాది ఉమ్మడి కుటుంబం. అయితే అందరూ ఎవరి పనుల్లో వారు ఎప్పుడూ బిజీగా గడిపేవారు. దాంతో నేను ఒంటరిగానే గడిపేదాన్ని. ఆ ఒంటరితనమే నా నేస్తమయింది. అదే నేను సాహిత్య రంగంలో పరిచయం కావడానికి కారణమయింది.



రాయడంలో మీకు స్ఫూర్తి ఏమిటి?

అప్పట్లో మా ఇంటికి అనేక దినపత్రికలు వచ్చేవి. వాటిలో ఆదివారం పుస్తకంలో కవితలు, కథలు చాలా బాగుండేవి. వారి పేర్లతో, ఫొటోలతో అందంగా ఉండేవి. అందులో నాపేరు, ఫొటో కూడా చూసుకోవాలనే కోరిక చిన్నతనం నుండే ఉండేది. అంతేకాకుండా శ్రీశ్రీ, సినారె గార్ల కవితలు కూడా పత్రికలలో చదివాను. నండూరి వారి ఎంకి గురించి కూడా చదివాను. ఇలా ఇవన్నీ నా సాహిత్య ప్రస్థానానికి బాటలు వేసాయి. నేను ఏడవతరగతి చదివేటప్పుడు మొట్టమొదటి సారి అమ్మ గురించి రాసిన కవిత పేపర్లో వచ్చింది. అది చాలా ఆనందమనిపించింది.



ఇప్పటి వరకు మీరు చేసిన రచనలు, ముద్రించిన పుస్తకాలు?

ఇప్పటివరకు దాదాపు 500 కవితలు, 100 పాటల వరకు రాసాను. రవి కిరణాలు అనే సంపుటిల్లో అమ్మ గురించి, పసిపిల్లలపై జరుగుతున్న దాడుల గురించి ఇందులో కవితలు ఉన్నాయి. నీ తలపుల్లోనే అనేది అన్నీ ప్రేమ కవితలు. ప్రేమ అంటే ఏమిటి, దాన్ని ఎలా అర్థం చేసుకోవాలి, దాని అనుభూతి ఏంటి అనే విషయాలపై రాసిన దీర్ఘ కవిత ఇది. అమృత మూర్తికి అక్షర నీరాజనం అనే సంకలనానికి సంపాదకత్వం వహించాను. ఇందులో 108 మంది కవుల కవిత్వాన్ని సేకరించి మాతృదినోత్సవం సందర్భంగా 2020లో తీసుకొచ్చారు.

ఓ రచయిత్రిగా, మహిళగా ఏమైనా సమస్యలు ఎదుర్కొన్నారా..?

ఎదుర్కోవడం జరిగింది. ఎక్కడైనా ప్రోగ్రాంలకు వెళ్ళినప్పుడు అవకాశమే ఇచ్చేవారు కాదు. బంధువులతో కూడా అవమానాలు చాలానే జరిగాయి. అయినా కూడా నా నిర్ణయం మార్చుకోకుండా మావారు ఇచ్చిన ప్రోత్సాహంతో సాహిత్య రంగంలో కొనసాగుతూనే ఉన్నాను.

సమాజంపై సాహిత్యం ఎలాంటి ప్రభావం చూపుతుందనుకుంటున్నారు..?

ప్రస్తుతం ఉన్న సమాజంలో మార్పు రావడం చాలా అవసరం. కానీ దీన్ని మార్చడం అంత సులభం కాదు. అది ఒక్కరితో అయ్యేపని కాదు. అందరం కలిసికట్టుగా నిలబడి అక్షరాన్ని ఆయుధంగా చేసుకొని కలాన్ని బలంగా చేసుకుని ప్రతిఒక్కరు ప్రయత్నిస్తే తప్పకుండా సాధ్యమవుతుంది. దీనికి నా వంతు కృషి నేను చేస్తున్నాను.

కుటుంబ సహకారం ఎలా వుంది?

ఒంటరిగా ఉండి, ప్రశాంత వాతావరణంలో కూర్చొని రాస్తుంటాను. మావారు, పిల్లలు ఎప్పుడూ కూడా నాకు సహకరిస్తూనే ఉంటారు. వారు ఇలా సహకరించకపోతే రచయిత్రిగా నేను లేననే చెప్పాలి.



ఉద్యోగం, కుటుంబం, సాహిత్యం ఈ మూడింటిని సమన్వయం చేసుకునే క్రమంలో ఏమైన సమస్యలు ఎదుర్కొంటున్నారా? ఒక వేళ ఎదురైతే వాటిని ఎలా జయిస్తున్నారు?

అప్పుడప్పుడు సమస్యలు వస్తుంటాయి. ఆ సమయంలో చాలా ఒత్తిడికి గురవుతుంటాను. అలా ఇబ్బందిపడుతున్నపుడు మా అమ్మాయి అమ్మలా నాకు పనులలో సహాయం చేస్తుంది. ఇంట్లో తనే వంటపని చేస్తూ సహకరిస్తుంది.

ఓ రచయితగా మీ కర్తవ్యం?

సమాజానికి ఆదర్శంగా ఉండాలి, నా పిల్లలను మంచి పౌరులుగా తీర్చిదిద్ది, సాహిత్యం వైపు అడుగులు వేసేలా చేయాలని కోరుకుంటున్నాను.

ఇప్పటి వరకు అందుకున్న పురస్కారాలు?

డాక్టర్ సి.నారాయణ రెడ్డి సాహితీ, అలిశెట్టి సాహితీ పురస్కారం, సాహితీ సేవారత్న, యం.వి.నరసింహారెడ్డి పురస్కారం, మహిళా శిరోమణి, చిత్రావతి సాహిత్య కళాపురస్కారం, జాతీయ, రాష్ట్రస్థాయి ఉగాది పురస్కారం-2019, స్ఫూర్తి రత్న పురస్కారం, అక్షరాలతోవలో జాతీయస్థాయి ఉత్తమ కవితా పురస్కారం అందుకున్నాను. వీటితో పాటు ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్, తెలుగు బుక్ ఆఫ్ ది రికార్డ్స్, తెలంగాణ బుక్ ఆఫ్ ది రికార్డ్స్, జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్స్, జైఇండియన్ బుక్ ఆఫ్ ది రికార్డ్స్ ఇలా ఎన్నో అందుకున్నాను.

మిస్ అవుతున్నాయా..?

మనకు పీరియడ్స్ చాలా ముఖ్యమైనవి. అవి సకాలంలో రావడం శరీర ఆరోగ్యాన్ని సూచిస్తుంది. కానీ కొందరిలో పీరియడ్స్ మిస్ అవుతూ ఉంటాయి. ఆ విషయాన్ని చాలామంది తేలిగ్గా తీసుకుంటారు. కానీ ఇది ఎన్నో అనారోగ్యాలకు సూచన కావచ్చు. ఒకటి లేదా రెండు రోజులు ఆలస్యంగా పీరియడ్స్ రావడం సర్వసాధారణం. కానీ ఒక నెల వచ్చి ఇంకో నెల రాకపోవడం లాంటివి జరిగితే మాత్రం సీరియస్‌గా తీసుకోవాలి. దీనికి గల కారణమేంటో తెలుసుకోవాల్సిన అవసరం ఉంది.

- ఎక్కువ కాలం పాటు ఒత్తిడికి గురవుతున్న వారిలోనూ రుతు చక్రం దెబ్బతింటుంది. ఒత్తిడి కారణంగా క్రమరహిత పీరియడ్స్ లేదా లేట్ పీరియడ్స్ వచ్చే అవకాశం ఉంది. అలాగే కడుపునొప్పి, పొత్తికడుపు దగ్గర తిమ్మిరిగా అనిపించడం వంటివి కూడా జరుగుతాయి. వైద్యులు చెబుతున్న ప్రకారం ఒత్తిడి రాకుండా వ్యాయామం చేయడం చేయాలి. ఆరోగ్యకరమైన తాజా ఆహారం తినాలి.
- చాలామంది గర్భనిరోధక పద్ధతులను పాటిస్తారు. అందులో గర్భనిరోధక మాత్రలు వాడే వారిలో పీరియడ్స్ మిస్ అయ్యే అవకాశం ఉంది. ఈ మాత్రలు శారీరకంగా, మానసికంగా ఎంతో ప్రభావాన్ని చూపిస్తాయి. ఈస్ట్రోజన్ హార్మోన్లలో తీవ్ర మార్పులకు కారణం అవుతాయి. కాబట్టి వీటి వల్ల కూడా రుతుక్రమం ఆలస్యం అయ్యే అవకాశం ఉంది.
- హార్వర్డ్ హెల్త్ చెబుతున్న ప్రకారం పిసిఓఎస్ ఉన్న చాలామంది ఆండ్రోజెన్ హార్మోన్‌ను కలిగి ఉంటారు. దీనివల్ల అండాశయాలపై చిన్న గాలి తిత్తులు ఏర్పడతాయి. వాటి వల్ల జుట్టు అధికంగా పెరగడం, మొటిమలు, పిల్లలు పుట్టకపోవడం, అధిక బరువు పెరగడం, క్రమరహిత రుతుక్రమం వంటివి కలుగుతాయి. కాబట్టి పీరియడ్స్ మిస్ అయితే పిసిఓఎస్ సమస్య ఉందేమో చెక్ చేయించుకోవడం ఉత్తమం.



- అధిక బరువు వల్ల పునరుత్పత్తి వ్యవస్థను నియంత్రించే హార్మోన్ ఈస్ట్రోజన్ అధికంగా ఉత్పత్తి అవుతుంది. దీనివల్ల పీరియడ్స్ మిస్ అవ్వడం, ఆలస్యంగా రావడం వంటివి జరుగుతూ ఉంటాయి.

17 నుంచి సీపీఐ(ఎం) జన చైతన్య యాత్ర

(మొదటిపేజీ తరువాయి)



తీర్పునివ్వడం సంతోషకరమన్నారు. వ్యక్తి స్వేచ్ఛకు భంగం కలిగించేలా బీజేపీ, సంఘ్‌పరివార్ శక్తులు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. సామాజిక న్యాయంపై దాడి చేస్తున్నాయని చెప్పారు. దళితులు, గిరిజనులు, మైనార్టీలు, మహిళల మీద దాడులు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ అధికారంలో ఉంటూనే ప్రజాస్వామ్యం, లౌకికత్వం, సామాజికన్యాయం, ఫెడరలిజంపై దాడి చేస్తున్నదని విమర్శించారు. రాజ్యాంగ స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. లౌకికత్వం, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకునేందుకు రాష్ట్ర ప్రజలు ఉద్యమించడంలో ముందున్నారని చెప్పారు. ఆ స్ఫూర్తిని, వారసత్వాన్ని కొనసాగించి సీపీఐ(ఎం)కు ప్రజలంతా సహకరించాలని కోరారు.

దేశాన్ని కాపాడుకోవడం కోసమే ఈ యాత్ర : తమ్మినేని

(మొదటిపేజీ తరువాయి)

ఈనెల 17 నుంచి చేపట్టే జనచైతన్య యాత్రలో విస్తృతంగా ప్రచారం చేస్తామన్నారు. పది లక్షల కరపత్రాలు పంచుతామనీ, రెండు లక్షల పోస్టర్లు, బీజేపీ ప్రమాదంపై బుక్‌లెట్ల ద్వారా ప్రచారం నిర్వహిస్తామని అన్నారు. ఈ యాత్రలో ప్రత్యేక ఆకర్షణగా మోటార్ సైకిళ్లుంటాయని వివరించారు. నాయకుల బృందం బస్సులో ఉంటుందన్నారు. రాష్ట్రంలో ప్రభంజనంలా ఈ యాత్రను చేపడతామని అన్నారు. ఇది సీపీఐ(ఎం) కోసమో, బీజేపీని విమర్శించడం కోసమో కాదనీ చెప్పారు. దేశాన్ని కాపాడుకోవడం కోసమని వివరించారు. వామపక్షాలు, ఇతర లౌకికశక్తులు, సామాజిక సంఘాలు, మేధావులు మద్దతునివ్వాలని విజ్ఞప్తి చేశారు.

పనిచేసే ప్రభుత్వాన్ని దీవించాలి

(మొదటిపేజీ తరువాయి)

మండలం విఠలాపూర్‌లోని 105 మంది, గంగాపూర్‌లోని 10 మంది, మాచాపూర్‌లోని నలుగురు రైతులకు, అర్హులైన లబ్ధిదారులకు పట్టా ప్రొసీడింగ్ కాపీలు జెడ్పీ చైర్మెన్ రోజాశర్మతో కలిసి మంత్రి అందజేశారు. ఏండ్ల తరబడి నెలకొన్న భూ సమస్యకు మంత్రి హరీశ్‌రావు చొరవతో పరిష్కారం లభించింది. 119 మందికి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో భూ సమస్య సాకారం కావడంతో లబ్ధిదారులలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వారం పది రోజుల్లో దాచారం భూ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తెలిసీతెలియక అసైన్డ్ భూమి కొన్న వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందక ఇబ్బందులు ఎదురవ్వడం, పలువురి భూమి కాస్తులో ఉన్నదని తమ దృష్టికి వచ్చిందన్నారు. రోజులతరబడి రెవెన్యూ ఆఫీసుల చుట్టూ తిరిగితే కానీ పనిని మీ గ్రామానికే అధికారులు, ప్రజాప్రతినిధులను పంపించి భూ సమస్యలు పరిష్కారం చేయించినట్టు తెలిపారు. ఇవాల్టి నుంచి మీ భూమికి సర్వ హక్కులు చేకూరాయన్నారు. మీరు హక్కుదారులుగా మారారని, దాదాపు 109 ఎకరాల మేర భూమి మీ పేరిట పట్టా చేసి మంజూరు పత్రాలు అందజేస్తున్నట్టు వివరించారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రజలకు బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. మండుటెండలలో విఠలాపూర్ చెరువు మత్తడి దూకుతున్నదన్నారు. ఇదంతా సీఎం కేసీఆర్ కృషితో సాధ్యమైందన్నారు. త్వరలోనే నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల్లో భూ రెవెన్యూ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ మాణిక్ రెడ్డి, గ్రామ సర్పంచ్ నవీన్, చిన్నకోడూర్ మండల ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పట్టం కట్టేది ఎవరికి?

(మొదటిపేజీ తరువాయి)

21 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. వారికి సీరియల్ నెంబర్లను ఎన్నికల కమిషన్ కేటాయించింది. దీంతో అభ్యర్థులకు కేటాయించిన సీరియల్ నెంబర్‌కు ఎదురుగా మొదటి ప్రాధాన్యతా ఓటు వేయాలని ఉపాధ్యాయులు, అధ్యాపకులను అభ్యర్థిస్తున్నారు. అయితే నామినేషన్ వేసిన వారిలో ఒక్కరు కూడా ఉపసంహరించుకోకపోవడం గమనార్హం. దీంతో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ తీవ్రంగా ఉన్నది. అయితే ఏ అభ్యర్థికి ఇది లాభం చేకూరుస్తుందన్నది అందరిలోనూ ఉత్కంఠ రేపుతోంది. ఉపాధ్యాయులు, అధ్యాపకుల్లో ఇదే చర్చ విస్తృతంగా సాగుతున్నది. ఈ నియోజకవర్గంలో 29,749 మంది ఓటర్లున్నారు. 137 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈనెల 13న ఉదయం ఎనిమిది నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. ఈనెల 16న ఓట్ల లెక్కింపు ఉంటుంది. ఇందుకు సంబంధించి ఎన్నికల కమిషన్ ఏర్పాట్లు చేస్తున్నది. బ్యాలెట్ పత్రాలను రూపొందించడం, పోలింగ్ కేంద్రాలకు పంపించడం, ఎన్నికల నిర్వహణకు పోలింగ్ అధికారులు, సహాయకులను సిద్ధం చేయడం వంటి పనుల్లో నిమగ్నమైంది. ప్రస్తుత ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్ధన్‌రెడ్డి పదవీకాలం ఈనెల 29వ తేదీతో ముగియనున్న విషయం తెలిసిందే.

మాణిక్‌రెడ్డివైపు ఉపాధ్యాయుల మొగ్గు

ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో 21 మంది అభ్యర్థులున్నారు. టీఎస్‌యూటీఎఫ్ అభ్యర్థిగా పాపన్నగారి మాణిక్‌రెడ్డి, పీఆర్టీయూటీఎస్ నుంచి గుర్రం చెన్నకేశవరెడ్డి, ఎస్టీయూటీఎస్ నుంచి బి భుజంగరావు, పీఆర్టీయూ తెలంగాణ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్ధన్‌రెడ్డి, బీసీటీఏ నుంచి ఎస్ విజయకుమార్, టీపీటీఎఫ్ నుంచి వినయ్‌బాబు, బీజేపీ నుంచి ఏవీఎన్ రెడ్డి, జీటీఏ నుంచి కాసం ప్రభాకర్, టీఎస్‌టీసీఈఏ నుంచి స్వతంత్ర అభ్యర్థిగా అయినేని సంతోష్‌కుమార్, స్వతంత్ర అభ్యర్థిగా గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి ప్రధాన పోటీదారులుగా ఉన్నారు. అయితే ఈ ఎన్నికల్లో అధికార పార్టీ బీఆర్ఎస్ ఎవరికీ మద్దతు ప్రకటించకపోవడం గమనార్హం. టీఎస్‌యూటీఎఫ్ బలపరిచిన పాపన్నగారి మాణిక్‌రెడ్డివైపు ఎక్కువ మంది ఉపాధ్యాయులు మొగ్గు చూపుతున్నట్టు తెలుస్తున్నది. 2017 ఎన్నికల్లో ఆయన రెండో స్థానంలో నిలిచారు. దీంతో ఉపాధ్యాయుల్లో కొంత సానుభూతి ఉన్నది. ఇంకోవైపు ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ, ఉపాధ్యాయుల సంక్షేమానికి ఎంతో కృషి చేశారు. అనేక పోరాటాల్లో భాగస్వాములయ్యారు. కాంట్రాక్టు అధ్యాపకులు, గురుకుల ఉపాధ్యాయులు, కేజీబీవీ, మోడల్ స్కూళ్లలో పనిచేస్తున్న టీచర్లు కూడా ఆయనకు మద్దతును ప్రకటించారు. ప్రచారంలోనూ విశేష స్పందన వస్తున్నది. ఆయన అందరికీ అందుబాటులో ఉంటారు. అందుకే మాణిక్‌రెడ్డిని గెలిపించాలని ఉపాధ్యాయులు భావిస్తున్నట్టు తెలుస్తున్నది.

ఇతర అభ్యర్థులకు ప్రతికూల పవనాలు

టీఎస్‌యూటీఎఫ్ బలపరిచిన మాణిక్‌రెడ్డి కాకుండా బరిలో ఉన్న ఇతర అభ్యర్థులకు ప్రతికూల పవనాలు వీస్తున్నాయి. ఎన్నో ఏండ్ల తర్వాత చేపట్టిన బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ నిలిచిపోయింది. దీంతో ఉపాధ్యాయులు ఆగ్రహంతో ఉన్నారు. ప్రతినెలా ఒకటో తేదీన జీతాలు రాకపోవడం, డీఏలు పెండింగ్‌లో ఉండడం ఉపాధ్యాయుల్లో తీవ్రమైన అసంతృప్తికి కారణంగా ఉన్నది. చివరికి జీపీఎఫ్ రుణాలు, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ తీసుకోవడానికి నెలలపాటు ఆగాల్సిన దుస్థితి ఎదురవుతున్నది. ఇంకోవైపు 317 జీవో బాధితులు, స్పౌజ్ టీచర్లు, భాషా పండితులు, పీఈటీలు కూడా గుర్రుగా ఉన్నారు. సిట్టింగ్ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్ధన్‌రెడ్డి రెండుసార్లు గెలిచినా ఉపాధ్యాయుల సమస్యల పట్ల శాసనమండలిలో గొంతు వినిపించలేదన్న విమర్శ ఉన్నది. పీఆర్టీయూటీఎస్ అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డి అధికార పార్టీకి అనుకూలంగా ఉండడంతో ఆయన పట్ల వ్యతిరేకత వస్తున్నది. దీంతో చెన్నకేశవరెడ్డికి ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. బీజేపీ నుంచి ఓ కార్పొరేట్ పాఠశాల యజమాని ఏవీఎన్ రెడ్డి బరిలో ఉండగా ఆర్ఎస్ఎస్ అనుబంధ సంఘమైన తపస్ ఆయన్ను బలపరుస్తున్నా ప్రచారం నామమాత్రంగానే చేస్తున్నట్టు తెలుస్తున్నది. కార్పొరేట్ యాజమాని కావడంతో ప్రభుత్వ ఉపాధ్యాయులు ఆయన్ను మండలిలో తమ గొంతు వినిపించే అభ్యర్థి అని భావించడం లేదు. 29,749 ఓట్లలో ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉపాధ్యాయులే 16,890 ఉన్నారు. సీపీఎస్ రద్దు, నూతన విద్యావిధానం గురించి ఆయన ప్రస్తావించడం లేదు. దీంతో మెజార్టీ ఓటర్లు ఏవీఎన్ రెడ్డి పట్ల వ్యతిరేకతతో ఉన్నారు. ఇంకోవైపు ప్రయివేటు విద్యాసంస్థల్లో పనిచేసే అధ్యాపకులు 4,587 మంది ఓటర్లుగా ఉన్నారు. కార్పొరేట్ యజమాని కావడంతో డబ్బులు పంచి, ప్రలోభాలకు గురిచేసి గెలవాలని ఆయన భావిస్తున్నారు. ఇది ఉపాధ్యాయుల గౌరవాన్ని తగ్గించినట్టు అవుతుంది కాబట్టి దాన్ని సహించడం లేదు. ఈ పరిస్థితుల్లో సహజంగా నిత్య ఉపాధ్యాయుల సమస్యలపై ఉద్యమించే టీఎస్‌యూటీఎఫ్ అభ్యర్థి మాణిక్‌రెడ్డికే ఉపాధ్యాయుల నుంచి సానుకూలత కనిపిస్తున్నది. పోలింగ్ నాటికి ఉపాధ్యాయులపై ఏ ప్రభావాలు ఏ పరిస్థితికి దారితీస్తాయో వేచిచూడాల్సిందే.

విద్యా స్వేచ్ఛకు భంగం

మోడీ ప్రధాని అయ్యాక పరిస్థితి తీవ్రం

- బీజేపీ పాలనలో పెరిగిన దాడులు
- తాజా నివేదికలో వెల్లడి

న్యూఢిల్లీ : మోడీ పాలనలో దేశంలో విద్యా స్వేచ్ఛ ప్రమాదంలో ఉన్నది. ఆలోచనలను, వాస్తవాలను నిర్భయంగా వెల్లడించే పరిస్థితులు దేశంలోని విద్యాసంస్థల్లో కనిపించడం లేదు. బీజేపీ సర్కారు హయాంలో విద్యా స్వేచ్ఛపై దాడులు పెరిగి రక్షణ కరువైంది. 2014లో మోడీ ప్రధాని అయిన తర్వాత ఈ ధోరణి మరింతగా కొనసాగింది. అంతర్జాతీయ పరిశోధకుల గ్రూపు తయారు చేసిన ఒక నివేదికలో ఈ విషయం వెల్లడైంది. ప్రపంచవ్యాప్తంగా 2917 మంది నిపుణుల ద్వారా "అకడమిక్ ఫ్రీడమ్ ఇండెక్స్ అప్‌డేట్ 2023" పేరిట ఈ నివేదికను రూపొందించారు.

ఈ నివేదిక ప్రకారం.. భారత్, యూఎస్ఏ, మెక్సికో వంటి 22 దేశాల్లో విద్యా స్వేచ్ఛ ఆందోళనకరంగా ఉన్నది. ఇక్కడి యూనివర్సిటీలు, స్కాలర్‌ల విద్యా స్వేచ్ఛ గణనీయంగా తగ్గింది. గత పదేండ్ల కంటే కూడా ఇది తక్కువగా ఉండటం గమనార్హం. ప్రపంచవ్యాప్తంగా 179 దేశాలో భారత ర్యాంకు 0.4 కంటే తక్కువ ఇండెక్స్ స్కోరుతో దిగువ 30శాతం దేశాల జాబితాలో ఉన్నది. అలాగే యూఎస్ఏ 0.8 కంటే తక్కువ ఇండెక్స్ స్కోరుతో టాప్ 50 శాతం దేశాల జాబితాలో ఉన్నది.

పరిశోధన, బోధించే స్వేచ్ఛ, విద్యా మార్పిడి మరియు వ్యాప్తి స్వేచ్ఛ, విశ్వవిద్యాలయాల సంస్థాగత స్వయంప్రతిపత్తి, విద్యా మరియు సాంస్కృతిక వ్యక్తీకరణ మరియు క్యాంపస్ సమగ్రత లేదా క్యాంపస్‌లో భద్రతా ఉల్లంఘనలు మరియు నిఘా లేకపోవడం వంటి సూచికలను ఇండెక్స్ స్కోరుకు ఉపయోగించారు.

యూనివర్సిటీ స్వయంప్రతిపత్తి పడిపోవడం ద్వారా భారత్‌లో విద్యా స్వేచ్ఛ 2009 నుంచి పడిపోవడం ప్రారంభించింది. 2013 నుంచి పైన పేర్కొన్న అన్ని సూచికల్లో క్షీణతను నమోదు చేశాయి. 2014లో కేంద్రంలో తొలిసారి బీజేపీ అధికారంలోకి వచ్చి మోడీ ప్రధాని అయ్యాక ఈ ధోరణి కొనసాగటం గమనార్హం. విద్యావేత్తల భావప్రకటనా స్వేచ్ఛపై పరిమితులు, సంస్థాగత స్వయంప్రతిపత్తిపై ఒత్తిడి వంటివి ఇతర దేశాలతో పోల్చినపుడు భారత్‌లో ఉన్నాయని విద్యావేత్తలు ఆందోళన వ్యక్తం చేశారు.

మోడీ హిందూ జాతీయవాద ప్రభుత్వం హయాంలో విద్యా స్వేచ్ఛపై దాడులు జరిగాయనీ, తగిన న్యాయప్రక్రియ లేకపోవడం వల్లనే అది సాధ్యమైంది. స్వేచ్ఛ లేకపోతే యూనివర్సిటీలు పరిశోధనల సరిగ్గా జరగవనీ, సమాజంలో విద్యావేత్తలు వారి పాత్రను పూరించలేరని, విద్యార్థులు స్వతంత్ర ఆలోచనలను పెంపొందించుకోలేరని ఫ్రీడ్రిచ్ అలెగ్జాండర్ యూనివర్సిటీ ప్రొఫెసర్ కత్రిన్ కిన్జెల్‌బాచ్ ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దేశంలోని ప్రొఫెసర్లు, విద్యావేత్తలు, స్కాలర్లకు కావాల్సినంత స్వేచ్ఛను ఇవ్వాలనీ నిపుణులు సూచించారు. బీజేపీ సర్కారు తన సిద్ధాంతాన్ని విద్యాసంస్థలపై రుద్దాలని ప్రయత్నిస్తున్న తీరు దేశ భవిష్యత్తును ప్రమాదంలోకి నెడుతుందని అన్నారు.

సంపదపై దురాశ వల్లే అవినీతి

(మొదటిపేజీ తరువాయి)

ప్రతి ఒక్కరి జీవితంలోనూ ఏదో రూపంలో భాగమైందని పౌరులే చెప్పే స్థాయికి చేరింది. దీని మూలాలపై పెద్దగా చర్చ చేయటం అవసరంలేనప్పటికీ.. సంపదపై దురాశ అనేది అవినీతి క్యాన్సర్‌గా వృద్ధి చెందటానికి దోహదపడుతున్నది' అని పేర్కొంది. ప్రజా సేవలో ఉన్నవారిలో కొంతమంది వ్యక్తిగత ప్రయోజనాల కోసం వెంపర్లాడటంపై అత్యున్నత న్యాయస్థానం తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేసింది.

సోనియాకు తీవ్ర అస్వస్థత

న్యూఢిల్లీ : కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఆమెను ఢిల్లీలోని గంగారామ్ ఆస్పత్రిలో చేర్పించారు. ఆమె జ్వరం, ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతున్నట్టు ఆస్పత్రి విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది. ఆమెను పరిశీలిస్తున్నామనీ, పరీక్షలు నిర్వహిస్తున్నామనీ, ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని పేర్కొంది. సోనియా గాంధీని డిపార్ట్‌మెంట్ ఆఫ్ చెస్ట్ మెడిసిన్ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ అరూప్ బసు నేతృత్వంలోని వైద్యుల బృందం పర్యవేక్షిస్తున్నది. గురువారమే ఆమెను ఆస్పత్రిలో చేర్చినట్టు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. కాగా.. సోనియా గాంధీ (76) ఆస్పత్రిలో చేరడం ఈ ఏడాదిలో ఇది రెండోసారి.

ప్రమాదంలో ప్రజాస్వామ్యం

(మొదటిపేజీ తరువాయి)

సలహాదారు అయిన శామ్ పిట్రోడా ట్విట్టర్‌లో షేర్ చేశారు.

ఇజ్రాయిల్‌కు చెందిన స్పైవేర్ పెగాసస్ తనతో పాటు అనేక మంది రాజకీయ నాయకుల ఫోన్‌లలో ఇన్‌స్టాల్ అయినట్టు రాహుల్ గాంధీ ఆరోపించారు. నా ఫోన్‌లోనూ పెగాసస్ ఉన్నదనీ, ఈ విషయంలో కొందరు నిఘా అధికారులు నన్ను పిలిచి జాగ్రత్తగా ఉండాలనీ, ఫోన్‌లో తానేమీ మాట్లాడినా రికార్డింగ్ చేస్తున్నామని చెప్పారని రాహుల్ అన్నారు.

ప్రజాస్వామ్యానికి కావాల్సిన సంస్థాగత ప్రక్రియ పార్లమెంట్, పత్రికా స్వేచ్ఛ, న్యాయవ్యవస్థ వంటివి నిర్బంధించబడుతున్నాయని రాహుల్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య ప్రాథమిక నిర్మాణంపై దాడిని మనం ఎదుర్కొంటున్నామని తెలిపారు. భారత్ అనేది రాష్ట్రాల కలయిక అని రాజ్యాంగంలో పేర్కొనబడిందనీ, చర్చలు, సంభాషణలు అవసరమని అన్నారు. భారత్‌లో పత్రికలు, మైనారిటీలపై దాడులు జరుగుతున్నాయని చెప్పారు. తనపై అనేక సంఖ్యలో క్రిమినల్ కేసులు నమోదయ్యాయని అన్నారు. మీడియా, ప్రజాస్వామ్య నిర్మాణంపై ఇలాంటి దాడి జరుగుతున్నపుడు ఒక ప్రతిపక్ష నేతగా ప్రజలతో ఆలోచనలు పంచుకోవడం చాలా కష్టమని రాహుల్ తెలిపారు.

మహిళల ఇంటి పని దేశ జీడీపీలో 7.5శాతం

(మొదటిపేజీ తరువాయి)

విడుదల చేసింది. 64 దేశాల్లోని మహిళల 'అన్‌పెయిడ్' శ్రమను లెక్కించే ప్రయత్నం చేసింది. వారంతా ఒకరోజు 'అన్‌పెయిడ్' పనిగంటలు 1640 కోట్లు ఉన్నాయని ఐఎల్‌వో వివరించింది.

భారత్‌లోని మహిళల 'అన్‌పెయిడ్' పనిగంటలపైనా ఎస్‌బీఐ కీలక విషయాలు విడుదల చేసింది. ఆర్థిక వ్యవస్థలో వారికి ప్రాతినిథ్యం దక్కితే ఆ ప్రభావం ఏమేరకు ఉంటుంది? అన్నది తెలుసుకోవటమే తమ నివేదిక ముఖ్య ఉద్దేశమని ఎస్‌బీఐ వివరించింది. జనవరి-డిసెంబర్ 2019 ఎన్ఎస్ఎస్ గణాంకాల ఆధారంగా ఈ నివేదికను రూపొందించామని పరిశోధకులు తెలిపారు.గృహసంబంధ పనుల్లో మహిళల శ్రమను వెలకట్టేందుకు తాము ప్రయత్నించామని ఎస్‌బీఐ వివరించింది. ఇంటి పనుల కోసం చేసిన శ్రమను...ఒక మహిళ మరో ఇంటి వద్ద ఉపయోగిస్తే, గ్రామీణ ప్రాంతాల్లో నెలకు కనీసం రూ.5వేలు ఆదాయం వస్తుందని, పట్టణాల్లో కనీసం రూ.8వేలు వస్తుందని నివేదిక అంచనావేసింది. వారి పనిగంటల విలువ రూ.22.7 లక్షల కోట్లు ఉంటుందని అంచనాకట్టింది. మహిళలు చేస్తున్న 'అన్‌పెయిడ్' శ్రమ సగటున ప్రతిరోజూ 7.2గంటలుందని తెలిపింది. ఆర్థిక వ్యవస్థలో మహిళల ప్రాతినిథ్యం పెరగాలని, కార్మికరంగంలో వారి శ్రమకు తగిన ఫలితం రావాలన్నదే తమ అధ్యయనం ముఖ్య ఉద్దేశమని ఎస్‌బీఐ తెలిపింది.

అంగన్వాడీ వ్యవస్థను

స్వచ్ఛంద సంస్థలకు ఇచ్చే కుట్ర



భద్రాద్రి కలెక్టరేట్ వద్దే నిద్రిస్తున్న అంగన్‌వాడీలు

గ్రాట్యుటీ చట్టాన్ని అమలు చేయాలి

- తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి
- కలెక్టరేట్లు ఐసీడీఎస్ కార్యాలయాల ఎదుట వంటావార్పు, ధర్నా

నవతెలంగాణ- విలేకరులు

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అంగన్వాడీ వ్యవస్థకు నిర్వీర్యం చేసి స్వచ్ఛంద సంస్థలకు అప్పగించి ప్రయివేటీకరించేందుకు చేస్తున్న కుట్రను నిరసిస్తూ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) మూడ్రోజులపాటు చేపట్టిన సమ్మె శుక్రవారం మూడోరోజుకు చేరింది. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టరేట్లు, ఐసీడీఎస్ కార్యాలయాల ఎదుట ధర్నా చేశారు. మహబూబ్ నగర్ జిల్లా మున్సిపల్ టౌన్ హాల్ నుంచి భారీ ర్యాలీగా పట్టణ పుర వీధుల గుండా వన్ టౌన్ క్రిస్టియన్ పల్లి పాలకొండ కలెక్టరేట్ చేరుకొని రెండు గంటలపాటు బైటాయించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జయలక్ష్మి ధర్నా లో పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఐసీడీఎస్‌కు 50 శాతం బడ్జెట్ తగ్గించి క్రమంగా ప్రయివేటీక రించడానికి కుట్ర చేస్తోందన్నారు. జీవో నెంబర్ 8, 19 సవరించాలని, ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని, సీని యార్టీ ప్రకారం క్వాలిఫికేషన్ ఆధారం గా ప్రమోషన్లు ఇవ్వాలని కోరారు. కింది స్థాయిలో ఉన్న వేధింపులు, పని ఒత్తిడి ఆపాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపో తే ప్రగతిభవన్ ముట్టడిస్తామని హెచ్చ రించారు. ధర్నా అనంతరం అంగన్వా డీ పీడీ జరినాబేగంకు వినతిపత్రం అందజేశారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట వంటావార్పు, భోజన కార్యక్రమాలు సాయంత్రం ఐదు గంటల వరకు కొనసాగింది. కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి జిల్లా కోశాధికారి చంద్రకాంత్, జిల్లా సహాయ కార్యదర్శి టి సత్తయ్య, రాజ్‌కుమార్, యూని యన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పుష్పలత ప్రభావతి గౌస్య బేగం తదితరులు పాల్గొన్నారు.



మహబూబ్‌నగర్‌లో...

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వరకు ర్యాలీగా వెళ్లి కలెక్టర్ ఈవోకి వినతిపత్రం అందజేశారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ భవన్ నుంచి ర్యాలీ నిర్వహించి అనం తరం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనం తరం జాయింట్ కలెక్టర్ మోతిలాల్‌కి వినతిపత్రం అందజేశారు. నారాయణ పేట జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్క్ ఎదుట అంగన్వాడీలు సమ్మె నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం కార్యదర్శి నరసింహా రావుకు వినతిపత్రాన్ని అందజేశారు.

రంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఎండను సైతం లెక్కచేయకుండా తమ డిమాండ్లతో కూడిన ప్లకార్డులను ప్రదర్శిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినా దాలు చేశారు. ఐసీడీఎస్‌ను పరిరక్షిం చాలి, ఐసీడీఎస్‌కు బడ్జెట్ పెంచి అంగన్‌వాడీలను ఆదుకోవాలి, నూతన జాతీయ విద్యావిధానాన్ని రద్దు చేయాలి, 4 లేబర్ కోడ్స్‌ను రద్దు చేసి కార్మికుల హక్కులను కాపాడాలని దిక్కులు పిక్కటిల్లేలా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ పాల్గొని మాట్లాడారు. ఐసీడీఎస్ వ్యవస్థను కనుమరుగు చేయడానికి మోడీ ప్రభుత్వం కుట్రలు చేస్తోందన్నారు. స్త్రీ, శిశుసంరక్షణ కోసం పని చేస్తున్న ఐసీడీఎస్‌కు నిధులు కుదించడమే ఇందుకు నిదర్శనమని తెలిపారు. అనంతరం స్త్రీ- శిశు సంక్షేమ శాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు. చేవెళ్లలో అంగన్‌వాడీలు నిరసన తెలి పి, కలెక్టరేట్‌కు వెళ్లారు. వికారాబాద్ కలెక్టరేట్ ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు నిరసన తెలిపారు.

యాదాద్రిభువనగిరి జిల్లా కలెక్టరే ట్ ఎదుట అంగన్‌వాడీలు వంటా వార్పు చేసి నిరసన తెలిపారు. సూర్యా పేట జిల్లా పెన్‌పహాడ్‌లో నిరసన తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ కలెక్టరేట్ వద్ద ధర్నా చౌక్‌లో వందలాది మంది అంగన్వాడీ టీచర్లు బైటాయించి ధర్నా కొనసాగించారు. ఈ సందర్భంగా ధర్నా వద్దకు జిల్లా జిల్లా స్త్రీ సంక్షేమ శాఖ అధికారి లెనినాకు వినతి పత్రం అందజేశారు. ఆమె సానుకూలంగా స్పందించారు. అంతకుముందు దీక్షా శిబిరాన్ని సీపీఐ (ఎం) మాజీ ఎంపీ మిడియం బాబు రావు, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బి.మధు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మచ్చా వెంకటేశ్వర్లు, సీఐటీయూ అధ్యక్ష, కార్యదర్శులు బ్రహ్మచారి, ఏజే.రమేష్ సందర్శించి మద్దతు తెలిపి, మాట్లాడారు. ఖమ్మం జిల్లా పరిషత్ కార్యాలయం నుంచి పాత బస్టాండ్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించి అనంతరం పాత బస్టాండ్ సెంటర్‌లో భారీ మానవహారం కార్య క్రమం నిర్వహించారు. హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌కి మెమొరాండం అందజేశారు.

నిర్మల్ జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. అనంతరం అదనపు కలెక్టర్ రాంబాబుకు వినతిపత్రం అందజేశారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నమొల్ల కిరణ్ ఆధ్వర్యం లో జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట అంగన్ వాడీలు ధర్నా నిర్వహించి జిల్లా కలెక్టర్ హేమంత్‌కు వినతిపత్రం అందజేశా రు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ వద్ద మూడవ రోజు శుక్రవారం అంగన్‌వాడీలు పెద్దఎత్తున పాల్గొన్నారు. నిరసన చేపట్టి నినాదా లతో హోరెత్తించారు. తమ 20 డిమా ండ్లు పరిష్కరించాలని ప్లకార్డులు ప్రదర్శిస్తూ బైటాయించారు. అనంత రం అంగన్వాడీ కార్యకర్తలు పాద యాత్రగా ధర్నా చౌక్, సీపీ, రైల్వే కమాన్, జెడ్పి ఆఫీస్, సుభాష్ నగర్, సంజీవయ్య కాలనీ, దుబ్బ మీదుగా కొత్త కలెక్టరేట్‌కు చేరుకొని అక్కడ పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి జిల్లా కలెక్టర్ ఏవోకు, ఐసిడిఎస్ పీడీకి వినతి పత్రం అందజేశారు. కామారెడ్డి జిల్లా కేంద్రం లో అంగన్‌వాడీలు, నాయకులు ర్యాలీ గా కలెక్టరేట్‌కు పెద్దఎత్తున తరలి వెళ్లారు. వీరి ఆందోళనకు కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇచ్చింది. మాజీ మంత్రి షబ్బీర్ అలీ కలెక్టరేట్ వద్దకు వచ్చి సంఘీభావం తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరిస్తా మని వెల్లడించారు.



హైదరాబాద్‌లో...

అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

సీఎం కేసీఆర్‌కు జూలకంటి రంగారెడ్డి లేఖ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే, సీపీఐ(ఎం) కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి కోరారు. ఈ మేరకు శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావుకు ఆయన లేఖ రాశారు. రాష్ట్రంలో 70 వేల మంది అంగన్వాడీ ఉద్యోగులున్నారనీ, 40 ఏండ్లకు పైగా వీరు సేవలందిస్తున్నా కనీస వేతనం, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర చట్టబద్ధ సౌకర్యాలేవి లేవని తెలిపారు. తమిళనాడు, పాండిచ్చేరి రాష్ట్ర ప్రభుత్వాలు వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిం చాయనీ, తమిళనాడు, కర్నాటకలో హెల్త్ కార్డులిచ్చారనీ, పశ్చిమబెంగాల్, కేరళ తదితర రాష్ట్రాల్లో రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ పండుగ బోనస్ తదితర సౌకర్యాలు కల్పిస్తున్నారని చెప్పారు. అంగన్వాడీ వర్కర్ పేరును టీచర్‌గా మార్చారనీ, టీచర్లతో సమానంగా వేతనం తదితర సౌకర్యాలు కల్పిస్తామని సీఎం ఇచ్చిన హామీ నెరవేరలేదని గుర్తుచేశారు. "కేంద్రం అమలు చేస్తున్న పోషన్ ట్రాకర్ యాప్‌తో పాటు రాష్ట్ర ప్రభుత్వం ఎన్‌హెచ్‌టీఎస్ యాప్‌ను తేవడం ద్వారా అంగన్వాడీ ఉద్యోగులకు పని భారం పెరగడంతో పాటు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రూ.5 లక్షలు, హెల్పర్లకు రూ.3 లక్షలు ఇవ్వాలి. వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని వారు చాలాకాలంగా కోరుకుంటున్నారు. 2022 మే నెలకు అంగన్వాడీ ఉద్యోగులకు 1972 గ్రాట్యుటీ చట్టం వర్తింపజేయాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదు. దీంతో వయస్సు పైబడిన వారు ఇబ్బందులు పడుతున్నారు. 2017 నుంచి టీఏ, డీఏ, ఇంక్రిమెంట్, ఇన్‌ఛార్జ్ అలవెన్సులు, 2018 లో అంగన్వాడీ టీచర్లకు రూ.1,500, హెల్పర్లకు రూ.750, మినీ వర్కర్లకు రూ.1,250 పెంచిన వేతనాన్ని ఇవ్వడం లేదు....." అని ఆయన తెలిపారు."నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి. ఐసీడీఎస్ బడ్జెట్ ను పెంచాలి. జాతీయ విద్యా విధాన చట్టాన్ని రద్దు చేయాలి. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ చెల్లించడంతో పాటు వేతనంలో సగం పెన్షన్ నిర్ణయించి అమలు చేయాలి. టీచర్లతో సమానంగా వేతనం, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత సౌకర్యాలు కల్పించాలి. 2018 అక్టోబర్‌లో కేంద్రం పెంచిన వేతనాన్ని అమలు చేసి, 2017 నుంచి టీఏ, డీఏ బకాయిలు చెల్లించాలి. 2021 జూలై, అక్టోబర్, నవంబర్ నెలల పీఆర్సీ ఎరియర్స్‌ను చెల్లించాలి. గ్రామ సర్పంచులను చైర్మెన్‌గా నియమించే పద్ధతిని వెంటనే ఉపసంహరించుకోవాలి. మదర్స్ కమిటీలకు చైర్మెన్ తల్లులను మాత్రమే నియమించాలి. ఆరోగ్య లక్ష్మి మెనూ ఛార్జీలు పిల్లలకు రూ.1.15 పైసల నుంచి రూ.5కు, గర్భిణీ, బాలింతలకు రూ.2.40 పైసల నుంచి రూ.10కు పెంచాలి. డబుల్ సిలిండర్లు అన్ని కేంద్రాలకివ్వాలి. ఎలాంటి షరతులు లేకుండా మినీ అంగన్వాడీ సెంటర్లన్నింటినీ మెయిన్ సెంటర్లుగా గుర్తిం చాలి. హెల్త్ కార్డులివ్వడంతో పాటు వేతనంతో కూడిన మెడికల్ సెలవులు అమలు చేయాలి. 2017 నుంచి ఇంక్రిమెంట్, ఇన్ ఛార్జ్ అలవెన్స్ బకాయిలు చెల్లించాలి. ఎన్‌టీహెచ్‌ఎస్ యాప్‌ను రద్దు చేసి, పోషన్ ట్రాకర్ మాత్రమే కొనసాగించాలి. ఆన్ లైన్ చేయడానికి వీలుగా ఐప్యాడ్ లను ఇవ్వాలి. మట్టి ఖర్చుల కింద రూ.50 వేలు చెల్లించాలి. అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహిచే కార్యక్రమాలకు ఇచ్చే డబ్బులు రూ.250 నుంచి రూ.2 వేలకు పెంచాలి. ఎండాకాలంలో ప్రభుత్వ పాఠశాలలతో సమానంగా అంగన్ వాడీ కేంద్రాలకు వేసవి సెలవు లివ్వాలి. జీవో నెంబర్ 14, 19, 8 లను వెంటనే సవరించాలి... " అని జూలకంటి ఆ లేఖలో డిమాండ్ చేశారు.

భారీగా డబ్బు కుమ్మరించి బయటపడ్డారు!

- త్రిపుర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై సీపీఐ(ఎం)

న్యూఢిల్లీ : త్రిపురలో తుది ఫలితాలు ఇంకా వెలువడనప్పటికీ మొత్తం 60 స్థానాలున్న ఆ రాష్ట్ర అసెంబ్లీలో బీజేపీ కూటమి స్వల్ప మెజారిటీ దిశగా పయనిస్తోందని సీపీఐ(ఎం) పేర్కొంది. త్రిపుర ఫలితాలపై పార్టీ పొలిట్‌బ్యూరో గురువారం వ్యాఖ్యానిస్తూ, 2018 ఎన్ని కల్లో 44 సీట్లు పొందిన బీజేపీ కూటమి ఈసారి బటాబొటీ మెజారిటీతో సరిపెట్టు కోవాల్సి వచ్చిందని పేర్కొంది. ఈ ఎన్ని కల్లో బీజేపీ అసాధారణ రీతిలో డబ్బు కుమ్మరించి, స్వల్ప మెజార్టీతో బయటపడింది. బీజేపీని తిరస్కరించి, వామపక్ష సంఘటన, ప్రతిపక్ష అభ్యర్థులకు ఓటు వేసిన ప్రజలను సీపీఐ(ఎం) అభినందించింది. గత ఐదేండ్లుగా ఎదురవుతున్న తీవ్రమైన అణచివేతను కూడా ఎదుర్కొని ధైర్యంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించడానికి ముందుకు వచ్చిన వేలాది మంది సీపీఐ(ఎం), వామపక్ష సంఘటన కార్యకర్తలకు పొలిట్‌బ్యూరో అభినందనలు తెలియజేసింది. బీజేపీ ప్రభుత్వం అనుసరించిన క్రూర నిర్బంధం వల్ల కార్యకర్తలెవరూ దీర్ఘకాలంగా ప్రజలను కలుసు కోలేక పోయారని పేర్కొంది. ప్రజల ప్రయోజనాలను పరిరక్షించేందుకు మరింత నిబద్ధత, శక్తి సామర్థ్యాలతో సీపీఐ(ఎం), వామపక్ష సంఘటన్ కృషి చేస్తాయని పొలిట్‌బ్యూరో పేర్కొంది.

బీజేపీ ఎమ్మెల్యే ఇంట్లో నోట్ల కట్టలు

- లంచం తీసుకుంటూ పట్టుబడ్డ పుత్రరత్నం



(మొదటిపేజీ తరువాయి)

డిటర్జెంట్స్ లిమిటెడ్ (కెఎస్‌డిఎల్)కి చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. సబ్బులు, ఇతర డిటర్జెంట్లు తయారీకి అవసరమైన ముడిసరుకు కోసం కాంట్రాక్ట్ ఇచ్చేందుకు విరూపాక్షప్ప కుమారుడు ప్రశాంత్ మాదల్ 40 శాతం కమిషన్‌ను డిమాండ్ చేయగా, కాంట్రాక్టర్ 30 శాతానికి ఒప్పందం కుదుర్చుకుని లోకాయుక్తకు సమాచార మిచ్చాడు. దీంతో, గురువారం సాయంత్రం ప్రశాంత్ పట్టుబడినట్లు కర్నాటక లోకాయుక్త బిఎస్ పాటిల్ తెలిపారు. ఎమ్మెల్యే నివాసంలో జరిపిన సోదాల్లో రూ.6.10 కోట్లు, అతని కార్యాలయంలో రూ.2.2 కోట్లు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ప్రశాంత్‌ను 14రోజుల జ్యుడీషియల్ కస్టడీకి బెంగళూరులోని లోకాయుక్త కోర్టు పంపించింది. ప్రశాంత్ బెంగళూరు నీటి సరఫరా, మురుగు నీటి బోర్డు (బిడబ్ల్యుఎస్ఎస్‌బి)లో చీఫ్ అకౌంటెంట్‌గా పనిచేస్తున్నారు. అవినీతి వెలుగు చూడటంతో కెఎస్‌డిఎల్ ఛైర్మన్ పదవికి విరూపాక్షప్ప రాజీనామా చేశారు. ఇప్పటికే 40 శాతం కమిషన్లు అంటూ కర్నాటక సీఎం బొమ్మై సహా పలువురు బీజేపీ నేతలు పీకల్లోతు అవినీతిలో కూరుకుపోయిన నేపథ్యంలో విరూపాక్షప్ప రాజీనామా చేయాల్సి వచ్చింది.

ధరణిలో తప్పులను సరిదిద్దాలి

- సీసీఎల్ఏ కమిషనర్‌కు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం వినతి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ధరణి పోర్టల్‌లో దొర్లిన భూసంబంధిత తప్పులను సరిదిద్ది సక్రమ పాస్ పుస్తకాలను ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కోరింది. ధరణి పోర్టల్‌లో దొర్లిన తప్పులను తొలగించే, రద్దు చేసే మాడ్యూల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసింది. ఈమేరకు శుక్రవారం ఆ సంఘం ప్రధాన కార్యదర్శి పశ్యపద్మ, రాష్ట్ర నాయకులు ప్రభులింగం, జంగయ్య తదితరుల బృందం ఇదే అంశంపై సీసీఎల్ఏ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని కోరారు. బాధిత రైతుల భూహక్కులను కాపాడాలన్నారు. ఈ మాడ్యూల్‌ను త్వరితగతిన ఏర్పాటు చేసి అమలు చేయకపోతే, రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను పోరాటాలను ఉధృతం చేస్తామని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం పేర్కొంటుంది.

మార్క్‌ఫెడ్‌ను బలోపేతం చేయాలి

- మంత్రి నిరంజన్‌రెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

పత్తి, కందులు, మొక్కజొన్న, మిరప, పసుపు పంటల సేకరించేందుకు అవకాశాలను పరిశీలించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆదేశించారు. తద్వారా మార్క్‌ఫెడ్‌ను బలోపేతం చేయాలని కోరారు. శుక్రవారం మార్క్ ఫెడ్ 'నూతనవ్యాపార ప్రతిపాదనలపై' హైదరాబాద్ మంత్రుల నివాస సముదాయంలో సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కందులను పప్పుగా మార్చి మార్కెటింగ్ చేసే అవకాశాలు పరిశీలించాలని సూచించారు. ఆదిలాబాద్‌లోని మార్క్‌ఫెడ్ సొంత ప్రాసెసింగ్ యూనిట్‌లో పత్తి సేకరణ, పత్తి బేళ్ల మార్పిడికి అవకాశాలపై అధ్యయనం చేయాలన్నారు. వేరుశెనగ ప్రాసెసింగ్ ప్లాంట్ల అధ్యయనం కోసం గుజరాత్‌కు వెళ్లాలని అధికారులను ఆదేశించారు. కచ్చితమైన హామీ ప్రాతిపదికన వాణిజ్య సేకరణ ద్వారా అవసరమైన మొక్కజొన్న సరఫరా కోసం ఇతర రాష్ట్రాలతో ఒప్పందం కుదుర్చుకునే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. వ్యవసాయ శాఖ కార్యదర్శి ఎం.రఘు నందన్‌రావు, మార్క్ ఫెడ్ చైర్మెన్ మార గంగారెడ్డి, పాలకవర్గ సభ్యులు రంగారావు, విజయ్‌కుమార్, మేనేజింగ్ డైరెక్టర్ ఎం.యాదిరెడ్డి, జనరల్ మేనేజర్ బి.విష్ణువర్ధన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ భూములు పంచండి

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో



తెలంగాణ రాష్ట్రంలోని అగ్రిగోల్డ్ ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని బాధితులకు పంచాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఆ పని చేయకుంటే తామే ఆస్తులను స్వాధీనం చేసుకుని బాధితులకు పంచుతామని హెచ్చరించారు. శుక్రవారం తెలంగాణ అగ్రిగోల్డ్ బాధితుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎన్ బాలమల్లేష్ అధ్యక్షతన ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద ధర్నా నిర్వహించారు. దీనికి కూనంనేని సాంబశివరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. తెలంగాణలో దాదాపు 5 లక్షల మంది డిపాజిట్ దారులు అగ్రిగోల్డ్ సంస్థకు రూ.500 కోట్లు డిపాజిట్ చేశారని తెలిపారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఆ సంస్థకు రూ. వెయ్యికోట్లకు పైగా ఆస్తులు ఉన్నాయనీ, వాటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని బాధితులకు డబ్బులు, ప్లాట్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా అగ్రిగోల్డ్ బాధితులు 32 లక్షల మంది ఉన్నారన్నారు. పొరుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లో అక్కడి ప్రభుత్వం రూ.20వేలు లోపు ఉన్న డిపాజిట్ దారులకు తిరిగి డబ్బు చెల్లించారనీ, తెలంగాణలో కూడా కొంత మేరకైనా బాధితులకు డబ్బులు చెల్లించి ఊరట కల్పించాలని డిమాండ్ చేశారు. అగ్రిగోల్డ్ బాధితుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎన్. బాలమల్లేష్ మాట్లాడుతూ శనివారం హిమాయత్‌నగర్‌లో భిక్షాటన చేస్తూ, నిరసన తెలుపుతామని చెప్పారు.

ఈనెల 14, 15, 16 తేదీల్లో జిల్లా కలెక్టర్ల కార్యాలయాల ముందు ధర్నాలు, నిరాహార దీక్షలు చేపడతామన్నారు. కార్యక్రమంలో తెలంగాణ అగ్రిగోల్డ్ బాధితుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి వెంకటేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు జి రజిత, రాష్ట్ర కోశాధికారి రామారావు, రాష్ట్ర నాయకురాలు ఎన్. సునీత, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య, గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్, బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర నాయకులు ఎల్ శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కొత్త సీఎస్ ఇప్పటికీ కలవలేదు...

- ఢిల్లీకంటే రాజ్‌భవనే దగ్గర
- సుప్రీంలో పెండింగ్ బిల్లుల కేసుపై గవర్నర్ ట్వీట్


నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో



'ప్రోటోకాల్ ప్రకారం ఇప్పటికీ గవర్నర్‌ను కలిసేందుకు నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి టైం దొరకలేదు. ఢిల్లీ కంటే రాజ్‌భవన్ దగ్గర్లోనే ఉంది' అంటూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని ఉద్దేశించి గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ట్వీట్ చేశారు. ప్రభుత్వ బిల్లుల్ని గవర్నర్ ఆమోదించకుండా పెండింగ్‌లో పెడుతున్నారంటూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో రిట్ పిటీషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గవర్నర్ ట్వీట్ చర్చనీయాంశంగా మారింది. రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన పది బిల్లులను గవర్నర్ పెండింగ్‌లో పెట్టారని ప్రభుత్వం తరపున ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సుప్రీంకోర్టులో గురువారం రిట్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. వాటికి తక్షణమే ఆమోద ముద్ర వేసేలా ఉత్తర్వులు ఇవ్వాలని పిటిషన్‌లో కోరారు. దీనిపై స్పందిం చిన గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ పై విధంగా ట్వీట్ చేశారు. "రాజ్ భవన్ ఢిల్లీ కంటే దగ్గరగా ఉంటుంది. సీఎస్‌గా బాధ్యతలు తీసుకున్నాక రాజ్‌భవన్‌కు రావడానికి శాంతికుమారికి సమయం లేదా? అధికారికంగా రాలేదు. ప్రొటోకాల్ లేదు. కనీసం మర్యాదపూర్వకంగా కూడా సీఎస్ నన్ను కలవలేదు. స్నేహపూర్వక వాతావరణంలో అధికారిక పర్యటనలు ఉపయోగపడతాయి" అని గవర్నర్ ట్వీట్ చేయడం గమనార్హం.

శ్రీచైతన్యపై కఠిన చర్యలు తీసుకోవాలి

- హెచ్‌ఆర్సీకి ఎస్ఎఫ్ఐ ఫిర్యాదు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

శ్రీచైతన్య కళాశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ (హెచ్‌ఆర్సీ)కి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, కార్యదర్శి టి నాగరాజు నేతృత్వంలో ఫిర్యాదు చేశారు. కార్పొరేట్ శ్రీచైతన్య కళాశాలలో మార్కులు, ర్యాంకుల దాహం కోసం విద్యార్థులను వేధింపులకు గురి చేస్తున్నదని తెలిపారు. కృష్ణారెడ్డి, ఆచార్య, జగన్, నరేష్‌లపై ఐపీసీ 305, 302 సెక్షన్లు నమోదు చేసినా పోలీసులు ఇంత వరకు వారిని అరెస్టు చేయలేదని పేర్కొన్నారు.

యాజమాన్యంతో సెటిల్‌మెంట్ కోసం పోలీసులు ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. శ్రీచైతన్య యాజమాన్యంపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరొక విద్యార్థి నష్టపోకుండా కమిషన్ స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లెనిన్ గువేరా, కె అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-2పై ఉచిత అవగాహన సదస్సు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో త్వరలో నిర్వహించబోయే గ్రూప్-2 పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థుల కోసం క్రిష్ణప్రదీప్ 21వ సెంచరీ ఐఏఎస్ అకాడమి ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం పది నుంచి ఉచిత అవగాహన సదస్సును నిర్వహించనున్నది. ఈ మేరకు ఆ అకాడమి చైర్మెన్ పి క్రిష్ణప్రదీప్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. హైదరాబాద్‌లో ఉన్న అశోక్‌నగర్‌లోని తమ అకాడమిలో ఈ సదస్సును నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సదస్సులో సీనియర్ అధ్యాపకులతో గ్రూప్-2 సిలబస్, సన్నద్ధత, ప్రణాళిక, నోట్సు మేకింగ్, సమయపాలన వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు హాజరుకావాలని కోరారు.

త్రిపురలో చెలరేగిన హింస

ప్రతిపక్షాల ఇండ్లపై బీజేపీ గూండాల దాడులు



(మొదటిపేజీ తరువాయి)

అధికారితో సహా 25మంది గాయపడ్డారు. అగర్తలాలోని బదర్‌ఘాట్ ఏరియాలో సీపీఐ(ఎం) కార్యకర్త ఇంటిపై బీజేపీ ముష్కరులు దాడి చేశారు. అప్పటికే ఆ కార్యకర్త తన కుటుంబ సభ్యులను తీసుకుని వెళ్లిపోయాడు. దీంతో ఆయన ఇంటిని కాషాయ మూకలు తగులబెట్టాయి. ఇటువంటి దాడులే మోహన్‌పూర్, సూర్యమణి నగర్, రామ్‌నగర్, బెలోనియా, సోనామురా తదితర ప్రాంతాల్లో చోటుచేసుకున్నాయి. తిప్రా మోతా కార్యకర్తల ఇళ్లపైనా దాడులకు పాల్పడడంతో వారు ప్రతిదాడులకు దిగారు. దీంతో కొన్ని చోట్ల ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. తెలియామురా, కృష్ణపూర్ నియోజకవర్గాల్లో తిప్రా మోతా పార్టీ మద్దతుదారుల ఇండ్లపై దాడులు జరిగాయి.

ఈ దాడిలో తెలియమురా సబ్ డివిజనల్ పోలీసు అధికారి ప్రసూన్ కాంతి తలకు తీవ్ర గాయమైంది. ఆగ్రహించిన తిప్రా మద్దతుదారులు బీజేపీ మండల కార్యాలయంపై దాడి చేశారు. పోలీసులు వారిని అడ్డుకోవడానికి ప్రయత్నించగా, పోలీసులపై కూడా వారు దాడి చేశారు. ఇలాగే దక్షిణ త్రిపురలోని శాంతిబజార్, సెఫాయిజలా జిల్లాలోని బిషల్‌ఘర్‌ల్లో కూడా హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్నాయి. ఎస్‌డీఎం కార్యాయాలను, కొన్ని వాహనాలను కూడా ధ్వంసం చేశారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి దాడి చేసినవారిని వదిలేసి బాధితులపైనే లాఠీచార్జికి దిగారు. దొంగే దొంగ అన్న చందంగా బీజేపీ కార్యకర్తలపై ప్రతిపక్షాలే దాడులకు దిగుతున్నాయని పాలక పార్టీ ఎదురు దాడి చేసింది.

గురువారం ఓట్ల లెక్కింపు జరుగుతుండగానే, బిషాల్‌ఘర్ సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఇంటిపై కొందరు దుండగులు బాంబులు విసిరారు. ఇక్కడ గెలుపొందిన బీజేపీ అభ్యర్థి సుశాంత దేవ్ మాట్లాడుతూ, మోతా కార్యకర్తలు అకస్మాత్తుగా తమ పార్టీ కార్యాలయంపై దాడి చేసి విధ్వంసానికి దిగారని, పదిమంది పార్టీ కార్యకర్తలు గాయపడ్డారని తెలిపారు.

భారత్-బంగ్లాదేశ్ సరిహద్దులోని రవిదాస్‌పరా ప్రాంత ప్రజలు సీపీఐ(ఎం)కి ఓటు వేశారని ఆరోపిస్తూ బీజేపీ మద్దతుదారులు దాడికి దిగారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసినప్పటికీ, ఫిబ్రవరి 16న పోలింగ్ తర్వాత కూడా దాడులు కొనసాగుతూనే వున్నాయి. ఇప్పటివరకు ఈ దాడుల్లో 52మందికి పైగా గాయపడ్డారు.

రైస్ మిల్లర్ల నుంచి బియ్యం సేకరణకు విజిలెన్స్ బృందాలు

- ధాన్యం అమ్ముకున్న మిల్లర్లపై క్రిమినల్ కేసులు : పౌరసరఫరాల సంస్థ చైర్మెన్ సర్దార్ రవీందర్ సింగ్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్


రైస్ మిల్లర్ల నుంచి (కస్టమ్ మిల్లింగ్ రైస్) సేకరణ విషయంలో మరింత కఠినంగా వ్యవహరించాలని పౌరసరఫరాల సంస్థ చైర్మెన్ సర్దార్ రవీందర్ సింగ్ అధికారులను ఆదేశించారు. సీఎంఆర్‌లో జరుగుతున్న జాప్యంపై శుక్రవారం పౌరసరఫరాల సంస్థ కార్యాలయంలో ఆ సంస్థ ఎండీ అనిల్‌కుమార్‌తో కలిసి రవీందర్‌సింగ్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ సీఎంఆర్ సేకరణలో జరుగుతున్న జాప్యాన్ని నివారించి యుద్ధప్రాతిపదికన భారత ఆహార సంస్థకు (ఎఫ్‌సీఐ) బియ్యాన్ని అప్పగించడానికి అవసరమైన చర్యలు తీసుకోవడానికి వీలుగా 25 మంది పౌరసరఫరాల సంస్థ విజిలెన్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, పౌరసరఫరాల సంస్థ ఉన్నత అధికారులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. ఈ బృందాలు శనివారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా రైసు మిల్లుల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తాయనీ, ముందుగా సీఎంఆర్ పెండింగ్‌లో ఉన్న జిల్లాల నుంచి తనిఖీలు ప్రారంభించేలా ప్రణాళికలు తయారు చేసుకోవాలని వారికి సూచించారు. ప్రభుత్వం కేటాయించిన ధాన్యం రైసు మిల్లుల్లో ఉందా? లేదా? గడువు ప్రకారం సీఎంఆర్ అప్పగించారా? పెండింగ్ ఉన్న సీఎంఆర్ ఎంత? వంటి అంశాలతో పాటు, కరెంట్ బిల్లులు, ఎ.బి రిజిస్టర్లను తనిఖీ చేయాలని సూచించారు. ప్రభుత్వం కేటాయించిన బియ్యాన్ని అమ్ముకున్న రైసు మిల్లర్లపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. సీఎంఆర్‌లో జాప్యం చేస్తున్న మిల్లుల నుంచి ధాన్యాన్ని ఇతర మిల్లులకు షిఫ్టింగ్ చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో ప్రజా పంపిణీ కోసం అవసరమైన బియ్యాన్ని మిల్లర్ల నుంచి సేకరించామనీ, ఇక నుంచి ప్రతి బియ్యం గింజను భారత ఆహార సంస్థ (ఎఫ్‌సిఐ)కి అప్పగించవలసిందేననీ, ఎట్టి పరిస్థితిలోనూ పౌరసరఫరాల సంస్థ తీసుకోబోదని స్పష్టం చేశారు. సీఎంఆర్ అప్పగింతలో ఎంత జాప్యం జరిగితే కార్పొరేషన్‌పై అంత ఆర్థికభారం పడుతుందని ఈ విషయాన్ని గుర్తించి అధికారులు మరింత క్రియాశీలకంగా పనిచేయాలన్నారు.

2021-22లో రెండు సీజన్లలో గడువులోగా రైస్ మిల్లర్ల నుంచి బియ్యం తీసుకోకపోవడంలో కొంతవరకు ఎఫ్‌సీఐ కారణం అయితే కొంతభాగం పౌరసరఫరాల అధికారుల అలసత్వం కూడా ఉందని తెలిపారు. ప్రత్యేక బందాలకు ఆయా జిల్లాల అధికారులు సహకరించాలని ఏ మాత్రం సహాయనిరాకరణ చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిర్దేశించిన గడువులోగా ఎఫ్‌సిఐకి సీఎంఆర్ ఇవ్వకపోతే ఆ బియ్యానికి బదులుగా 25 శాతం జరిమానాతో నగదు రూపంలో వసూలు చేస్తామే తప్ప బియ్యాన్ని మాత్రం తీసుకోబోమని స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని మిల్లర్లకు కూడా తెలియజేయాలని ఆదేశించారు. 2019-20కి సంబంధించిన 118 మంది మిల్లర్లపై విధించిన 25 శాతం జరిమానాను కూడా వసూలు చేయాలనీ, అలాగే మార్చి 25వ తేదీలోగా ఆయా జిల్లా అధికారులు ఎఫ్‌సిఐకి బిల్లులు సమర్పించాలని ఆదేశించారు.

ప్రాజెక్టుల బిల్లులకు పైసల్లేవ్‌!

నిధులిస్తేనే పనులు: కాంట్రాక్టర్లు

- ప్రజాప్రతినిధుల్లో అసంతృప్తి
- ఎన్నికల వేళ ఆందోళన
- ఖర్చులకు కాసులు కావాలంటూ గుసగుస



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్‌

రాష్ట్రంలో నీటి పారుదల ప్రాజెక్టుల బిల్లులు భారీగా పేరుకుపోయాయి. వర్కింగ్‌ ఏజెన్సీలు, కాంట్రాక్టర్లు పనులు చేస్తూ, బిల్లులు సమర్పించినా నిధులు విడుదల కావడం లేదు. ఈనేపథ్యంలో ప్రాజెక్టుల పనులపై తీవ్ర ప్రభావం పడుతున్నది. పైసలిస్తేనే పనులు చేస్తామని కాంట్రాక్టర్లు మొండికేస్తుండగా, ఇంజినీరింగ్‌ శాఖ ఉన్నతాధికారులు తలలు పట్టుకునే పరిస్థితి ఏర్పడింది. ఇక చిన్నా, చితక కాంట్రాక్టర్ల తిప్పలు చెప్పనలవి కావు. రాష్ట్రంలో 26 భారీ, 13 మధ్య తరహా ప్రాజెక్టుల పనులు జరుగుతున్నాయి. వీటికి సంబంధించి రూ.8000 కోట్లకుపైగా బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇందులో కాళేశ్వరం ప్రాజెక్టు వాటా రూ.3000 కోట్లు కాగా, తర్వాతి స్థానంలో రూ.2,300 కోట్లతో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు ఉంది. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుకు రూ.300 కోట్ల దాకా బిల్లులు ఇవ్వాల్సి ఉంది. సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టుకుగాను రూ.759.42 కోట్లు, శ్రీపాదసాగర్‌ ఎత్తిపోతల పనుల కింద రూ.437 కోట్లు, మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి రూ.142.55 కోట్ల బిల్లులు రావాల్సి ఉంది. రానున్న ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలకు ప్రాధాన్యత పెంచిన నేపథ్యంలో బిల్లుల చెల్లింపులు ఆలస్య మవుతున్నాయనే ప్రచారం అధికారవర్గాల్లో జరుగు తున్నది.

ఇవ్వాల్సిందే

ఏ పనులు చేపట్టాలన్నా ఇప్పటి వరకు చేసిన పనుల బిల్లులు ఇవ్వాల్సిందేనని వర్కింగ్‌ ఏజెన్సీలు, కాంట్రాక్టర్లు చెబుతున్నారు. ఇక కాంట్రాక్టర్లలో అధిక శాతం ప్రజాప్రతినిధులే ఉండటం గమనార్హం. ఇందులో మాజీలు సైతం ఉన్నారు. రాష్ట్రంలో అధికార పార్టీ ఖాతాలో 103 మంది దాకా శాసన సభ్యులు ఉండగా.. వారిలో 40 మంది దాకా కాంట్రాక్టర్లే. వీరిలో కొందరు నేరుగా ప్యాకేజీలు దక్కించుకోగా, మరికొందరు సబ్‌ కాంట్రాక్టులు తీసుకుని పనులు చేస్తున్నారు. బిల్లుల మంజూరులో తీవ్ర జాప్యం జరుగుతుండటంతో కొందరు ప్రజాప్రతినిధులు అసంతృప్తిగా ఉన్నట్టు సమాచారం. సొంత నియోజకవర్గాల్లో పనులు చేసినట్టు ఉంటుంది, కొంత సంపాదించుకున్నట్టు ఉంటుందనే కారణంతో కాంట్రాక్టులు తీసుకుని పనులు చేశారు. బిల్లులు రాకపోవడంతో ఉసూర్రమంటున్నారు. దాదాపు రెండు, మూడేండ్లుగా బిల్లుల చెల్లింపుల్లో జాప్యం జరుగుతున్న నేపథ్యంలో వడ్డీలు సైతం అదనపు భారంగా మారుతున్నాయని చెబుతున్నవారూ ఉన్నారు.

నివేదిక పంపినా...

ఇటీవల ప్రాజెక్టుల పురోగతిపై నీటి పారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సమీక్షలు చేయగా, బిల్లులు ఇవ్వకుండా పనులు చేయించలేమని అధికారులు స్పష్టం చేశారు. దాంతో ఏకకాలంలో పెద్ద మొత్తంలో కాకుండా ప్రాధాన్యతా క్రమంలో నిధులు విడుదల చేసేలా ప్రభుత్వాన్ని కోరాలని అప్పట్లో అధికారులు నిర్ణయించారు. నిధుల విడుదలకు సంబంధించి ఓ జాబితాను సర్కారుకు సమర్పించారు. అయితే ఆ సమావేశంలో నిర్ణయాలు తీసుకుని ఆర్థిక శాఖకు నివేదిక పంపినా, కాసులు రాకపోవడం గమనార్హం. ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి ప్రాజెక్టులపై తీవ్ర ప్రభావం చూపుతున్నదనే చర్చ అధికారుల్లోనూ జరుగుతుండటం అందరికీ తెలిసిందే.

కేటాయింపులే

తాజా బడ్జెట్‌లో సాగునీటి ప్రాజెక్టులకు కేటాయించింది రూ. 26 వేల కోట్లు మాత్రమే. ఇందులోనూ నిర్మాణాల కోసం రూ. 7 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేయనున్నారు. మిగతా సొమ్ము ఉద్యోగుల జీతభత్యాలు, ఇతర అవసరాల కోసం వినియోగించనున్నట్టు సమాచారం. ఇదిలావుండగా నిటి అయోగ్‌ చెప్పినా కేంద్రం మిషన్‌ కాకతీయకు నిధులు ఇవ్వలేదు. అలాగే ఏఐబీపీ నుంచి సాధారణంగా వచ్చే నిధులనూ తగ్గించింది. కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలని కోరినా, పట్టించుకోలేదు. సరికదా పక్కనే ఉన్న కర్నాటకలోని భద్ర ప్రాజెక్టుకు రూ.5000 కోట్లు కేంద్రబడ్జెట్‌లో కేటాయించింది. ఆర్థిక క్రమశిక్షణా రాహిత్యమే బకాయిలు మిగలడానికి కారణమని సాగునీటిరంగ నిపుణులు సారంపల్లి మల్లారెడ్డి అన్నారు. అంచనాలు అతిగావేయడం, బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోవడం మూలానా బిల్లుల చెల్లింపులు ఆలస్యమవుతున్నాయనీ, దీంతో కాంట్రాక్టర్లు పనులు చేయడానికి నిరాకరిస్తున్నారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌ఆర్‌బీఎం పేర ఆంక్షలు విధించడం, బ్యాంకులు సైతం రుణాలు ఇవ్వకపోవడంతో ప్రస్తుత పరిస్థితికి కారణమని వివరించారు. సాగునీటి శాఖ పెండింగ్‌ బిల్లులపై ఇంజినీర్‌ ఇన్‌ చీఫ్‌ సి. మురళీధర్‌ను సంప్రదించే ప్రయత్నం చేయగా, అందుబాటులో లేరు.

6న లేబర్‌ కమిషనరేట్‌ ముట్టడి

- కనీస వేతనాలను సవరించాలి
- పోస్టరావిష్కరణలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి భూపాల్‌



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్‌

రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాలను సవరించాలని డిమాండ్‌ చేస్తూ ఈ నెల ఆరోతేదీన హైదరాబాద్‌లోని కార్మిక శాఖ కార్యాలయం వద్ద మహాధర్నా చేయనున్నట్టు సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి భూపాల్‌ ప్రకటించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సీఐటీయూ రాష్ట్ర కార్యాలయంలో మహాధర్నాకు సంబంధించిన పోస్టర్‌ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కనీస వేతనాల సలహా మండలి సభ్యులు భూపాల్‌, రాష్ట్ర కార్యదర్శులు జె. వెంకటేష్‌, పి. శ్రీకాంత్‌, రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. ఈశ్వరరావు, రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు, రాష్ట్ర కమిటీ సభ్యులు పి. సుధాకర్‌, యాటల సోమన్న తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూపాల్‌ మాట్లాడుతూ.. ఎనిమిదున్నరేండ్లుగా టీఆర్‌ఎస్‌ ప్రభుత్వం పారిశ్రామికవేత్తల ప్రయోజనం కోసం పనిచేస్తున్నదని విమర్శించారు. 73 షెడ్యూల్‌ ఎంప్లాయిమెంట్స్‌లో కోటి మంది కార్మికులకు ప్రభుత్వం అన్యాయం చేస్తున్నదన్నారు. 2014 తర్వాత కార్మిక శాఖ ద్వారా ప్రభుత్వానికి ప్రతిపాదనలు వెళ్లినా ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. ఐదేండ్లకోసారి నిత్యావసర సరుకుల ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు పెంచాలని చట్టాలు చెబుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రోజుకు రూ.150 వేతనం నిర్ణయించి కార్మికుల శ్రమను దోపిడీ చేయడానికి కార్పొరేట్‌ సంస్థలకు అవకాశం కల్పించిందని విమర్శించారు. 2021 జూన్‌లో ఐదు రంగాలకు కనీస వేతనాలు పెంచుతూ ఫైనల్‌ నోటిఫికేషన్స్‌ ఇచ్చారనీ, వాటిని గెజిట్‌ చేయాలని డిమాండ్‌ చేశారు. కనీస వేతనం రూ.26 వేలు, రోజుకు ఏడుగంటలు, వారానికి ఐదు రోజుల పని విధానాన్ని అమలు చేయాలని కోరారు. కాంట్రాక్టు వలస కార్మికులకు చట్టాలు అమలు చేయాలని డిమాండ్‌ చేశారు.

నిజమైన భారతీయతను ప్రజల్లోకి తీసుకెళ్లడం అత్యవసరం

రచయిత, రాజకీయ విశ్లేషకులు తెలకపల్లి రవి



నవతెలంగాణ-కాప్రా

నిజమైన భారతీయతను ప్రజలలోకి తీసుకెళ్లడం ఈ కాలంలో అత్యవసరం అని రచయిత, రాజకీయ విశ్లేషకులు తెలకపల్లి రవి అన్నారు. తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్‌ ఆధ్వర్యంలో గొడుగు యాదగిరిరావు రచించిన "భారతీయత అజేయం" కవితా సంకలనాన్ని హైదరాబాద్‌ ఈసీఐఎల్‌లోని కమలానగర్‌ సీఐటీయూ హాలులో శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. సభకు ప్రముఖ రచయిత పిబి.చారి అధ్యక్షత వహించారు. తెలకపల్లి రవి మాట్లాడుతూ.. యాదగిరిరావు ఎప్పుడూ ఒంటరిగా ఉండరని.. ఈసీఐఎల్‌లో కవులను పోగుచేసి పద్మభూషణ్‌ డాక్టర్‌ ఏఎస్‌ రావు జన్మదినం సందర్భంగా కవితా సంకలనాలు తీసుకొచ్చి ఆవిష్కరణలు జరిపేవారని తెలిపారు. పుస్తకాల ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేసేవారని గుర్తు చేశారు. వాటిలో తాను చాలా కార్యక్రమాల్లో భాగస్వామ్యం అయ్యానన్నారు. భారతీయత అంటే ఆర్‌ఎస్‌ఎస్‌, మనువాదులు చెప్పే రీతిగా నిచ్చెన మెట్ల సంస్కృతి కాదన్నారు. భారతీయత అంటే అందరూ సమానంగా జీవించే ప్రక్రియ అన్నారు.

తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర కన్వీనర్‌ జి.రాములు మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతి వికాసంలో మాయని మచ్చ మనువాదం అని.. దాని దుర్మార్గపు పోకడలను తూర్పార పట్టిన కవితా సంకలనం యాదగిరిరావు రాసిన 'భారతీయత అజేయం' అద్భుతంగా చూపించిందన్నారు. భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. తాను ఈ పుస్తకంలో ముందుమాట రాశానని చెప్పారు. ప్రధాన వక్త పీఏ దేవి మాట్లాడుతూ.. భారతీయతను మనువాదులు వక్రీకరించారని, దానినే నిజమని రుజువు చేయటానికి అనేక తప్పుడు పద్ధతులు పాలకులు అనుసరిస్తున్నారని చెప్పారు. రచయిత గొడుగు యాదగిరిరావు మాట్లాడుతూ.. తాను రాసిన కవితలను, వ్యాసాలను చదివి తనను ప్రోత్సహించిన అందరికీ ధన్యవాదాలు చెప్పారు. అనంతరం ఆహ్వానితులకు చేనేత వస్త్రాలతో ఆత్మీయ సత్కారం చేశారు. స్ఫూర్తి గ్రూప్‌ బాధ్యులు శ్రీమన్నారాయణ వందన సమర్పణ చేశారు.

స్ఫూర్తి గ్రూప్‌ నాయకులు జి.శివరామకృష్ణ ఆహ్వానితులను వేదిక మీదికి ఆహ్వానించారు. గురజాడ అప్పారావు రాసిన దేశభక్తి గీతాన్ని రుక్కయ్య పాడారు. అధ్యక్షులు పి.బి చారి ఆవిష్కరణలో భాగస్వామయ్యారు. ప్రజాసంఘాల బాధ్యులు నరసింహారావు, సత్యం, రాజన్న, రచయిత జ్యోతి, శ్రీనివాసరావు, విద్యార్థి నాయకులు సంతోష్‌, మాజీ కౌన్సిలర్‌ చల్లా లీలావతి, ప్రముఖ రచయిత జయప్రకాష్‌, భాస్కర్‌రావు, కోమటి రవి, వెంకట్‌ ప్రసాద్‌ బాబు, బసవ పున్నయ్య, వెంకటేశ్వరరావు, మల్లేష్‌, శరత్‌ సుదర్శి, వినోద గారు శారద, జ్యోతి, ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్‌ 1 మెయిన్స్‌లో 1:150కి అవకాశం ఇవ్వండి

- సీఎం కేసీఆర్‌కు ఎమ్మెల్యే జగ్గారెడ్డి లేఖ

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్‌

గ్రూప్‌ 1 మెయిన్స్‌ ఎంపిక విధానంలో 1:50 కాకుండా 1:150కి అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్‌ ఎమ్మెల్యే జగ్గారెడ్డి కోరారు. రాష్ట్రం వచ్చిన తర్వాత మొదటిసారి బీఆర్‌ఎస్‌ ప్రభుత్వం గ్రూప్‌ 1 నోటిఫికేషన్‌ ఇచ్చిందని తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ఎంపిక విధానం వల్ల అనేక మంది నిరుద్యోగులు నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే అంశంపై శుక్రవారం సీఎం కేసీఆర్‌కు ఆయన లేఖ రాశారు. తదుపరి గ్రూప్‌ 1 నోటిఫికేషన్‌ వచ్చేవరకు చాలా మంది నిరుద్యోగులు వయసు రీత్యా దరఖాస్తు చేసుకునేందుకు అర్హత కోల్పోతారని పేర్కొన్నారు. అందువల్ల మెయిన్స్‌ ఎంపిక 1:50 కాకుండా 1:150 చేయాలని విజ్ఞప్తి చేశారు. పరీక్ష పేపర్‌ను ప్రాంతీయ భాషలో ఇవ్వాలని కోరారు.

వినికిడి పరికరాల దిగుమతి సుంకాన్ని మినహాయించాలి : శ్రీనివాస్‌ గౌర

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్‌

వినికిడి లోపమున్న పేదల కోసం ఆ పరికరాలపై విధిస్తున్న దిగుమతి సుంకాన్ని మినహాయించాలని గౌర గ్రూప్‌ చైర్మెన్‌ శ్రీనివాస్‌ గౌర కోరారు. ప్రపంచ వినికిడి దినోత్సవం సందర్భంగా మీనాక్షి వెంకటరామన్‌ ఫౌండేషన్‌ ఆధ్వర్యంలో హైదరాబాద్‌ గాంధీ ఆస్పత్రిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పుట్టుకతోనే వినికిడి లోపంతోనే జన్మించిన పలువురికి ఉచితంగా వినికిడి పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పరికరాలు ఇప్పటికే ఖరీదు ఎక్కువ కాగా, వాటిపై ఎక్సైజ్‌ డ్యూటీ వేస్తే మరింత భారంగా మారుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. వీటి ధరలు తగ్గే విధంగా సంబంధిత రంగ నిపుణులు ప్రభుత్వాన్ని సిఫారసు చేయలని కోరారు. మీనాక్షి వెంకటరామన్‌ ఫౌండేషన్‌ మేనేజింగ్‌ ట్రస్టీ జీ.వీ.సేతురామన్‌ మాట్లాడుతూ ఫౌండేషన్‌ ఆధ్వర్యంలో 2013 అక్టోబర్‌ నుంచి 1.38 లక్షల మందికి స్క్రీనింగ్‌ నిర్వహించినట్టు తెలిపారు. 400 మంది ఇంటర్న్‌లకు శిక్షణ ఇచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధీ ఆస్పత్రి డిప్యూటీ సూపరింటెండెంట్‌ డాక్టర్‌ శోభన్‌ బాబు, మెంటార్‌ రత్న బి.శెట్టి, మీనాక్షి వెంకటరామన్‌ ఫౌండేషన్‌ ఆపరేషన్స్‌ డైరెక్టర్‌ రంగనాధన్‌ తదితరులు పాల్గొన్నారు.

ఎగసిన 'గ్యాస్‌' నిరసన

ధర పెంపుపై రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగిన ఆందోళన

- పాల్గొన్న వామపక్షాలు, బీఆర్‌ఎస్‌ నేతలు
- ప్రజల సొమ్మునంతా గుజరాతీలకు దోచి పెడుతున్న మోడీ : మంత్రి జగదీశ్‌



నవతెలంగాణ- విలేకరులు

వంట గ్యాస్‌ ధర పెంపుపై నిరసన పెల్లుబుకింది. రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం వామపక్షాలు, ప్రజాసంఘాలు, బీఆర్‌ఎస్‌ ఆధ్వర్యంలో వినూత్న రీతిలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. దిష్టిబొమ్మలు దహనం చేశారు.

సూర్యాపేట జిల్లా మునగాలలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. సూర్యాపేట మండలంలోని రాయినిగూడెంలో ఐద్వా ఆధ్వర్యంలో, భువనగిరి జిల్లా చౌటుప్పల్‌లో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. వలిగొండలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఆలేరు మండలం, బీబీనగర్‌, మోత్కూరు, యాదగిరిగుట్ట తదితర మండలాల్లో రోడ్డుపై గ్యాస్‌ సిలిండర్లు పెట్టి నిరసన తెలిపారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా వైరా, ఖమ్మంరూరల్‌ మండలాల్లో గ్యాస్‌ ధరలపై నిరసన తెలిపారు. ఖమ్మం

బీఆర్‌ఎస్‌ ఆధ్వర్యంలో..

నల్లగొండ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో మహిళలు ఖాళీ సిలిండర్లతో ప్రదర్శన నిర్వహించారు. స్థానిక పెద్ద గడియారం చౌరస్తా వద్ద జరిగిన బహిరంగ సభలో మంత్రి జగదీశ్‌రెడ్డి మాట్లాడారు. ప్రధాని మోడీ మోసం బట్టబయలైందన్నారు. యావత్‌ భారతదేశంలో ప్రజల నుంచి వసూలు చేస్తున్న సొమ్మునంతా గుజరాతీలకు దోచిపెట్టారని విమర్శించారు. ఇప్పటివరకు 19 లక్షల కోట్ల ప్రజల సొమ్మును అదానీ, అంబానీలకు దోచిపెట్టడమే ఇందుకు నిదర్శనమన్నారు. అందులో మెజారిటీ మొత్తం తెలంగాణా ప్రజల సొమ్మేనని తెలిపారు. ఉజ్వల స్కీం లో ప్రధానమంత్రి మోడీ చేతుల మీదుగా లబ్ది పొందిన మొదటి మహిళ సైతం సిలిండర్‌ను కొనలేక కట్టెల పొయ్యిపై వంట చేస్తున్నారని చెప్పారు. మర్రిగూడ మండల కేంద్రంలోని తహసీల్దార్‌ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. దేవరకొండలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట కట్టెల పొయ్యి పెట్టి, వంట చేశారు. ఎమ్మెల్యే రమావత్‌ రవీంద్రకుమార్‌ పాల్గొన్నారు.

సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని రంగా థియేటర్‌ సెంటర్‌లో మహాధర్నాలో గ్యాస్‌ సిలిండర్‌లు, నల్ల జెండాలతో నిరసన తెలిపారు. ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌ నల్ల దుస్తులు ధరించి గ్యాస్‌ సిలిండర్‌ మోసుకుంటూ వచ్చారు. అనంతరం నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహనం చేశారు. హుజూర్‌నగర్‌లో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రంలో పెద్దఎత్తున ప్రదర్శన నిర్వహించి ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

సికింద్రాబాద్‌ జూబ్లీ బస్‌ స్టేషన్‌ వద్ద మాజీ ఎమ్మెల్యే సాయన్న కుమార్తెలు లాస్య, నందిత, నివదిత అధ్యక్షతన నిర్వహించిన ఈ ధర్నాలో మంత్రి శ్రీనివాస్‌ యాదవ్‌ మాట్లాడారు. రంగారెడ్డి జిల్లా బడంగ్‌పేట్‌ మున్సిపల్‌ కార్పొరేషన్‌ పరిధిలో మహిళలతో కలిసి మంత్రి సబితా ఇంద్రారెడ్డి భారీ ర్యాలీ నిర్వహించారు. మల్కాజిగిరి చౌరస్తాలో ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆధ్వర్యంలో ధర్నా చేశారు. నల్లకుంట ఫీవర్‌ హాస్పిటల్‌ చౌరస్తా వద్ద నిరసన తెలిపారు.

ఆసిఫాబాద్‌ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్‌ చౌక్‌లో జిల్లా పరిషత్‌ చైర్‌పర్సన్‌ కోవలక్ష్మితో కలిసి ఎమ్మెల్యే కోనేరు కోనప్ప నిరసన తెలిపారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో మున్సిపల్‌ చైర్మెన్‌ పెంట రాజయ్య ఆధ్వర్యంలో ప్రదర్శన చేపట్టారు. ఆదిలాబాద్‌ జిల్లా కేంద్రంలో ఎన్టీఆర్‌ చౌక్‌లో ఎమ్మెల్యే జోగు రామన్న, మున్సిపల్‌ చైర్మెన్‌ జోగు ప్రేమేందర్‌ రోడ్డుపైనే వంటావార్పు చేశారు. నిర్మల్‌ జిల్లా ఖానాపూర్‌ పట్టణంలో ఎమ్మెల్యే రేఖా శ్యామ్‌ నాయక్‌ ఆధ్వర్యంలో వంటావార్పు నిర్వహించారు.

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఆయా ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. రోడ్లపైన గ్యాస్‌ సిలిండర్లు పెట్టి ఆందోళనలు చేశారు. ప్రధాని మోడీ దిష్టిబొమ్మలు దహనం చేశారు. అలాగే నార్సింగి ప్రధాన రహదారిపై కాంగ్రెస్‌ నాయకులు ఆందోళన చేపట్టారు. మహబూబ్‌నగర్‌ జిల్లాలోని హన్వాడ మండల కేంద్రంలో ఎక్సైజ్‌ క్రీడా శాఖ మంత్రి వి.శ్రీనివాస్‌ గౌడ్‌ పాల్గొన్నారు. నాగర్‌కర్నూల్‌ కలెక్టర్‌ కార్యాలయం ఎదుట మహిళలతో కలిసి ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌ రెడ్డి, జడ్పీ చైర్మెన్‌ శాంత కుమారి ధర్నా నిర్వహించి వంటావార్పు చేశారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో ప్రభుత్వ విప్‌, ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆధ్వర్యంలో అంబేద్కర్‌ సెంటర్‌లో గ్యాస్‌ సిలిండర్‌లతో నిరసన తెలిపారు. అశ్వారావుపేటలో ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అధ్వర్యంలో నిరసన తెలిపారు. వైరాలో ఎమ్మెల్యే రాములునాయక్‌, తల్లాడలో ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పాల్గొన్నారు.

మేడ్చల్‌ జిల్లాలో దారుణం

- భార్య కండ్ల ముందే భర్తను కత్తులతో పొడిచి హత్య
- ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్‌

మేడ్చల్‌ మల్కాజిగిరి జిల్లాలో దారుణం జరిగింది. తమ కూతురు ప్రేమ వివాహం చేసుకుందనే కోపంతో యువతి కుటుంబ సభ్యులు యువకుడిని కత్తులతో పొడిచి హత్య చేశారు. అనంతరం యువతిని వారి వెంట తీసుకెళ్లారు. రెండ్రోజుల కింద జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. వివరాల్లోకెళ్తే..

దూలపల్లిలోనే సూరారం కాలనీలో హరీష్‌(28) కుటుంబం 6 నెలలుగా నివాసం ఉంటోంది. గతంలో ఎర్రగడ్డలో అతను నివాసం ఉన్న సమయంలో ఓ అమ్మాయిని ప్రేమించాడు. ఇది యువతి తల్లిదండ్రులకు తెలియడంతో వారు హరీష్‌ను హెచ్చరించారు. దాంతో అతడు దూలపల్లికి మకాం మార్చాడు. అక్కడ ఓ ఇంటిని నిర్మించుకొని తల్లితో కలిసి ఉంటున్నాడు. అయితే, గతంలో ప్రేమించిన అమ్మాయినే వివాహం చేసుకున్నాడు. దాంతో హరీష్‌పై పగ పెంచుకున్న అమ్మాయి కుటుంబ సభ్యులు అతడిని ఎలాగైనా అంతం చేయాలని పథకం వేశారు. ఇందుకోసం వారి కదలికలపై నిఘా పెట్టారు. రెండ్రోజుల కిందట దూలపల్లి వద్ద దంపతులను గమనించి హరీష్‌ను కత్తులతో పొడిచి దారుణంగా హత్య చేశారు. అనంతరం అమ్మాయిని తమతోపాటు తీసుకెళ్లారు. సమాచారం అందుకున్న పేట్‌ బషీరాబాద్‌ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు. ప్రేమ వివాహమే హరీష్‌ హత్యకు కారణమని పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు దర్యాప్త చేపట్టారు.

హరీష్‌ హత్య కేసులో ముగ్గురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరిని వివిధ కోణాల్లో ప్రశ్నిస్తున్నారు. తన చెల్లి వెంట పడొద్దని హరీష్‌ను యువతి సోదరుడు ఇదివరకే హెచ్చరించాడని పోలీసులు తెలిపారు. ప్రేమ, పెండ్లి విషయంలో ఇరువురి మధ్య గొడవలు జరిగాయని చెప్పారు. అయినా హరీష్‌ అమ్మాయిని వివాహం చేసుకోవడంతో అతడిపై యువతి సోదరుడు పగ పెంచుకున్నాడు. మరో ఇద్దరితో కలిసి వచ్చి హరీష్‌ను హత్య చేసినట్టు పోలీసులు వెల్లడించారు.

సాత్విక్‌ మృతి కేసులో నలుగురు అరెస్టు

నవతెలంగాణ-గండిపేట్‌

ఇంటర్‌ విద్యార్థి సాత్విక్‌ మృతి కేసులో నలుగురు నిందితులను పోలీసులు శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిం చారు. నార్సింగి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... రంగారెడ్డి జిల్లా నార్సింగిలోని ఇంటర్‌ విద్యార్థి సాత్విక్‌ శ్రీ చైతన్య కాలేజీలో ఒత్తిడికి గురై క్లాస్‌రూమ్‌లో ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వామపక్ష విద్యార్థి సంఘాలు ఆందోళనలు చేపట్టాయి. ఈ క్రమంలో పోలీసులు చర్యలు తీసుకున్నారు. ఈ కేసులో ప్రొఫెసర్‌ కృష్ణారెడ్డి, అచార్య, నరేష్‌, శోభన్‌ను అరెస్టు చేశారు. వీరిపై 305 సెక్షన్‌ కింద కేసు నమోదు చేశారు. వీరిని రాజేంద్రనగర్‌ ఉప్పర్‌పల్లి కోర్టుకు తరలించారు. కోర్టు సమయం అయిపోవడంతో అక్కడి నుంచి చర్లపల్లి జైలుకు తరలించారు. అంతకుముందు నలుగురికి నార్సింగిలోని ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం జడ్జి ఎదుట నిందితులను హాజరు పరిచారు. నిందితులకు జడ్జి 14రోజుల రిమాండ్‌ విధించారు.

ఆరుద్ర సతీమణి రామలక్ష్మి కన్నుమూత


(ఫైల్‌)

నవతెలంగాణ-హైదరాబాద్‌

ప్రముఖ రచయిత్రి, ఆరుద్ర సతీమణి కె.రామలక్ష్మి(92) కన్నుమూశారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె శుక్రవారం మధ్యాహ్నం హైదరాబాద్‌ మలక్‌పేటలోని తన నివాసంలో తుది శ్వాస విడిచారు. 1930 డిసెంబర్‌ 31న ఏపీలోని తూర్పుగోదావరి జిల్లాలో జన్మించిన ఆమె మద్రాసు విశ్వవిద్యాలయం నుంచి బీఏ పట్టా పొందారు. 1951 నుంచి రచనలు ప్రారంభించారు. విడదీసే రైలు బళ్లు, మెరుపు తీగె, అవతలి గట్టు, తొణికిన స్వర్గం, పెళ్లి, ప్రేమించు, ఆంధ్ర నాయకుడు వంటి ఎన్నో రచనలు చేశారు. 1954లో ఆమెకు కవి ఆరుద్రతో వివాహం జరిగింది. వీరికి ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్‌

పురుషులతో పాటు మహిళలకు సమాన వేతనం, చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలనీ, వారి శ్రమకు తగిన గౌరవం ఇవ్వాలని పలువురు వక్తలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్‌ చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ నెల 10,11 తేదీల్లో మండల కేంద్రాల్లో, 14,15 తేదీల్లో జిల్లా కేంద్రాల్లో ర్యాలీలు, సభలు, సమావేశాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రజాసంఘాల ప్రెస్‌మీట్‌ జరిగింది. అందులో ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి, రాష్ట్ర అధ్యక్షులు అరుణజ్యోతి, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్‌, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జే వెంకటేష్‌, ఏఐఏడబ్ల్యూయూ మహిళావింగ్‌ కన్వీనర్‌ బొప్పని పద్మ, డీవైఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కోట రమేష్‌, అనగంటి వెంకటేష్‌, ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మూర్తి, నాగరాజు, ఐద్వా ఉపాధ్యక్షులు ఆశాలత తదితరులు మాట్లాడారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ స్ఫూర్తిని ముందుకు తీసుకుపోవాలన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం స్కీమ్‌ వర్కర్లకు గ్రాట్యుటీ చెల్లించాలనీ, వారిని కార్మికులుగా గుర్తించి సామాజిక భద్రత కల్పించాలని కోరారు. మహిళలపై దేశంలో దాడులు రోజురోజుకీ పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వాటిని అరికట్టాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్‌ చేశారు. మహిళలకు ఉపాధి అవకాశాలను విస్తృత పర్చాలనీ, పనిప్రదేశాల్లో అంతర్గత ఫిర్యాదుల కమిటీలను ఏర్పాటు చేయాలని కోరారు. గృహహింస, కుల దురంహకార హత్యలకు వ్యతిరేకంగా చట్టం చేయాలని డిమాండ్‌ చేశారు. పంటలకు ఎమ్‌ఎస్‌పీ గ్యారంటీ చట్టాన్ని చేయాలన్నారు.

రైతులు, వ్యవసాయ కార్మికుల కుటుంబాలకు పూర్తి రుణమాఫీ చేయాలని డిమాండ్‌ చేశారు. ఉపాధి హామీ చట్టాన్ని పట్టణప్రాంతాలకూ వర్తింపచేయాలనీ, ఏడాదిలో 200 పనిదినాలు కల్పించి రూ600 కూలి చెల్లించాలని కోరారు. నాలుగు లేబర్‌ కోడ్‌లు, విద్యుత్‌ సవరణ చట్టం-2022ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్‌ చేశారు. ఆదాయపన్ను పరిధిలోకి రాని కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం నెలకు రూ.7,500 ఆర్థిక సహాయం చేయాలని కోరారు. మోడీ సర్కారు తెచ్చిన నూతన విద్యావిధానాన్ని రద్దు చేయాలని డిమాండ్‌ చేశారు.

మహిళల శ్రమను గౌరవించాలి

- 10,11 తేదీల్లో మండలాల్లో, 14,15 తేదీల్లో జిల్లా కేంద్రాల్లో ర్యాలీలు, సభలు : ప్రజాసంఘాల వక్తలు

మైనంపల్లి గెస్ట్‌హౌస్‌లో ప్రమాదం

- ఇద్దరు అడ్డా కూలీలు మృతి
- గోడ మీద నుంచి జారిపడి ఒకరు..
- గుండెపోటుతో మరొకరు..


(ఫైల్‌)

నవతెలంగాణ-నవీపేట్‌

నిజామాబాద్‌ జిల్లా జన్నేపల్లిలో గల మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు గెస్ట్‌హౌస్‌లో ఇద్దరు అడ్డాకులీలు మృతిచెందారు. ఈ ఘటన శుక్రవారం జరిగింది. ఎస్‌ఐ రాజారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని రాంపూర్‌ గ్రామానికి చెందిన కొండపల్లి రాజు(38) ఐదు సంవత్సరాలుగా నిజామాబాదులో అడ్డా కూలీగా పనిచేస్తున్నాడు. శుక్రవారం ఉదయం నిజామాబాద్‌ నుంచి మరో అడ్డ కూలీతో కలిసి గోడ కూల్చే పనికి జన్నేపల్లిలోని ఎమ్మెల్యే గెస్ట్‌హౌస్‌కు వచ్చారు. మధ్యాహ్నం భోజనం చేశాక గోడ ఎక్కిన రాజు ప్రమాదవశాత్తు జారి కింద పడిపోగా తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. అక్కడే ఉన్న మరో కూలి అది చూసి గుండెపోటుతో మృతిచెందాడు. దాంతో కాంట్రాక్టర్‌ రహీం అక్కడి నుంచి పరారైనట్టు సమాచారం. మృతుడు కొండపల్లి రాజుకు తల్లిదండ్రులున్నారు.

సర్కిల్ ఆఫీసుల వద్ద విద్యుత్ ఉద్యోగుల నిరసనలు



నవతెలంగాణ వనస్థలిపురం

పీఆర్సీ, ఈపీఎఫ్, జీపీఎఫ్, జేఎల్ఎంల కోసం ప్రభుత్వానికి వ్యతిరేకంగా టీజేఏసీ పిలుపు మేరకు అన్ని ట్రేడ్ యూనియన్‌ల ఆధ్వర్యంలో వనస్థలిపురం ఆటోనగర్ సరూర్‌నగర్ సర్కిల్ ఆఫీస్ వద్ద శుక్రవారం భోజనం విరామం సమయంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్ని యూనియన్ నాయకులు, అధికారులు, కార్మికులు, ఉద్యోగులు, సరూర్ నగర్ ఎస్సీఈ టీసీ రెడ్డి, డి ఈ పి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఉర్సు ఉత్సవాలకు ఎంపీకి ఆహ్వానం



నవతెలంగాణ-బడంగ్‌పేట్

జల్ పల్లి మున్సిపల్‌లోని పహడి షరీఫ్‌లో బాబా షర్ఫుద్దీన్ దర్గా ఉత్సవాలకు హాజరు కావాలని కోరుతూ 13వ వార్డు కౌన్సిలర్ పుష్పమ్మ కొండల్ యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు జీ.రంజిత్ రెడ్డిని దర్గా ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ఆహ్వానించారు. నాయకులు ఈరంకీ విజయ్ గౌడ్, దర్గా కమిటీ ప్రతినిధులతో కలిసి ఎంపీకి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. దర్గా వద్ద అన్ని సదుపాయాలు కల్పించేలా అధికారులను అప్రమత్తం చేస్తానని ఎంపీ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

కంటి వెలుగు కార్యక్రమం సక్రమంగా జరగాలి

- ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి
- అధికారులతో సమీక్ష సమావేశం



నవతెలంగాణ -ఎల్బీనగర్

అన్ని సెంటర్ లో కంటి వెలుగు కార్యక్రమం సక్రమంగా జరగాలని అధికారులను ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం అధికారులతో ఎమ్మెల్యే కంటి వెలుగు పై సమీక్షా సమావేశం నిర్వహించినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కంటి సమస్యలతో బాధ పడుతున్న ప్రతీ ఒక్కరినీ కంటి వెలుగు కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని కోరారు. సమస్యలను ఏ విధంగా అధిగమించాలి అనే విషయం మీద అధికారులతో చర్చించారు. 18 సంవత్సరాల లోపు వారికి కంటి వెలుగు వర్తించడం లేదని చెప్పగా అందుకు ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుతానికి ఎమ్మెల్సీ ఎలక్షన్ కోడ్ ఉందని.. కోడ్ అయి పోయాక ప్రభుత్వ అధికారులచే మాట్లాడి వారికి కూడా అవకాశం కల్పిస్తామని తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో ప్రజలు సెంటర్స్ రావడానికి ఇబ్బందులు పడటం వల్ల కొన్నిచోట్ల సెంటర్స్ మార్చాలని వారు విన్నవించుకున్నారు. దానికి ఎమ్మెల్యే స్పందిస్తూ మీరే అనువైన ప్రాంతం ప్రజలకి అందుబాటులో ఉండే విధంగా చెప్పండి కచ్చితంగా సహకరిస్తాము అని తెలిపారు.ప్రధానంగా నిరుపేదలు ఎక్కువగా ఉండే ప్రాంతాలలో వారికి సరైన వైద్యము అందాలని సూచించారు. ఇప్పటివరకు ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని మూడు సర్కిళ్లు సరూర్ నగర్,హయత్ నగర్,ఎల్బీనగర్ డివిజన్లలో 15 సెంటర్లలో సుమారు 80,000 మంది నమోదు చేసుకోగా 51,493 మంది కంటి వెలుగు కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు. సుమారు 10307 మందికి కంటి అద్దాలు ఇవ్వడం జరిగిందని.. దాదాపు 3010 మందికి కంటి ఆపరేషన్ సూచించడం జరిగిందని తెలిపారు. 11017 మందికీ కంటి అద్దాలు ఆర్డర్ చేయడం జరిగింది అని అధికారులు వివరించారు.ఎమ్మెల్యే ఇప్పటి వరకు మీ పనితీరు అద్భుతంగా ఉందని.. రాబోయే రోజుల్లో ఇప్పటి వరకు వచ్చిన వారి కంటే రెట్టింపు సంఖ్యలో ప్రజలు ఈ కంటి వెలుగు కార్యక్రమం సద్వినియోగం చేసుకునే విధంగా ప్రయత్నం చేయాలని ఆదేశించారు.రివ్యూ మీటింగ్ లో కమ్యూనిటీ ఆర్గనైజర్ కష్ణవేణి,కంటి వెలుగు ప్రాజెక్ట్ అధికారులు విక్రాంత్ రెడ్డి ,బలరాం ,రిసోర్స్ సభ్యులు అధికారులు పాల్గొన్నారు.

యథావిధిగా పారిశుధ్య కార్మికుల పని వేళలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

పారిశుధ్య కార్మికుల పని వేళలు యథావిధిగా కొనసాగుతాయని జీహెచ్ఎంసీ ఒక ప్రకటనలో తెలిపింది. పారిశుధ్య కార్మికులకు చలికాలంలో ఒక గంట సమయం మినహాయింపు ఇచ్చిన విషయం విదితమే. చలికాలంలో 6 గంటల నుండి 7 గంటల మధ్య సమయంలో హాజరు విధానం ఉన్న విషయం విదితమే. చలికాలం ముగిసినందున యథావిధిగా ప్రతిరోజు ఉదయం 5 గంటల నుండి 6 గంటల లోపు హాజరై అప్పటి నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు తప్పని సరిగా విధులు నిర్వర్తించాలని సంబంధిత అధికారులు తెలిపారు.



గూడ్స్,ప్యాసింజర్స్ వాహనాలపై స్పెషల్ డ్రైవ్

- మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్

నవతెలంగాణ-హయత్ నగర్

ప్రభుత్వ పన్నులు ఎగ్గొట్టడం వలన ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ముఖ్యంగా ప్యాసింజర్స్,గూడ్స్ వాహనాలపై స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నట్లు తుర్కయాంజల్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున రెడ్డి అన్నారు. శుక్రవారం హయత్‌నగర్ లో ఉన్న భాగ్యాలత వద్ద రెండో రోజు చేపట్టిన వాహనాల తనిఖీల్లో భాగంగా ఆయన మాట్లాడుతూ రోడ్ టాక్స్ లు,ఇన్సూరెన్స్, లైసెన్సులు, కాలం చెల్లిన వాహనాల పత్రాలను పరిశీలించి సరైన పత్రాలు లేని వారిపై కేసులు నమోదు చేసి నట్టు తెలిపారు.

కుక్కల నియంత్రణకు జీహెచ్ఎంసీ హై లెవెల్ కమిటీ ఏర్పాటు

నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరంలో వీధి కుక్కల నియంత్రణ, కుక్క కాటు నివారణకు జీహెచ్ఎంసీలో హై లెవల్ కమిటీలు ఏర్పాటు చేశారు. ఇటీవల మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి అధ్యక్షతన అన్ని పార్టీల కార్పొరేటర్‌లతోపాటు కమిషనర్, డిప్యూటీ మేయర్, స్వచ్ఛంద సంస్థలు, అధికారులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో కుక్కల నియంత్రణ, కుక్క కాటు ఇబ్బందులు లేకుండా చేయడానికి, ఏబీసీ మానిటరింగ్ కమిటీ వేయాలని తీర్మానించారు. అట్టి తీర్మానం మేరకు కుక్కల నియంత్రణకు హై లెవెల్ కమిటీ ఏర్పాటుకు కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ హై లెవల్ కమిటీలో బీఆర్ఎస్ పార్టీ నుండి రహమత్ నగర్ కార్పొరేటర్ సీఎన్.రెడ్డి, చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్, బీజేపీ నుండి బాగ్ అంబర్‌పేట్ కార్పొరేటర్ పద్మ, మల్కాజ్‌గిరి కార్పొరేటర్ వి.శ్రావణ్, కాంగ్రెస్ పార్టీ నుండి లింగోజిగూడ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, ఉప్పల్ కార్పొరేటర్ ఎం. రజిత, ఏఐఎంఐఎం పార్టీ నుండి పత్తర్‌గట్టి కార్పొరేటర్ సయ్యద్ సోహెల్ ఖాద్రీ, రియాసత్ నగర్ కార్పొరేటర్ మిర్జా ముస్తఫా బేగ్‌లు సభ్యులుగా ఉన్నారు. ఈ కమిటీకి కో-ఆర్డినేట్ ఆఫీసర్‌గా డా.జెడీ విల్సన్ (డిప్యూటీ డైరెక్టర్ వెటర్నరి) వ్యవ హరించనున్నారు. ఈ హై లెవల్ కమిటీ జీహెచ్ ఎంసీ పరి ధిలో ఉన్న ఎనిమల్ కేర్ సెంటర్లను పరిశీలించి అవసరమైన అభివృద్ధికి సూచనలు, సల హాలు నివేదిక అందజేస్తారని కమిషనర్ తెలిపారు.

బీజేపీ పాలనకు చరమగీతం పాడాలి

- పేద కుటుంబాల్లో అగ్గిరాజేసిన మోడీ సర్కార్
- విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి



నవతెలంగాణ-బడంగ్‌పేట్

బీజేపీ పాలనకు ప్రజలు చరమగీతం పాడాలని,గ్యాస్ సిలిండర్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి పేద ప్రజల కుటుంబాల్లో అగ్గిరాజేశారని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు. పెరిగిన గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న అల్మాస్గూడ ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద భారీ ధర్నా, రోడ్డుపై కట్టెల పొయ్యి మీద కాఫీ చేసి నిరసన తెలిపారు. అలాగే మంత్రి భారీగా హాజరైన మహిళతో పాదయాత్రగా బడంగ్ పేట్ లోనీ అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకున్నారు. అనంతరం మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. గడిచిన 8 సంవత్సరాల కాలంలో కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోదీ పాలనలో వంట గ్యాస్ సిలిండర్లతో పాటు పెట్రోల్, డీజిల్ ధరలు పెంచటంతో నిత్యావర వస్తువుల ధరలు పెరిగి పేద ప్రజలకు బతుకు భారంగా మారిందని మండి పడ్డారు. ఎండను సైతం లెక్క చేయకుండా రెండు కిలోమీటర్లు పాదయాత్ర చేసి నిరసన తెలిపిన మహిళలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. సాలు మోడీ సంపకు మోడీ అని మహిళల నినాదాలతో సభ ప్రాంగ ణం హోరెత్తింది ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పెద్దబావి శోభా ఆనంద్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, భీమిడి స్వప్న జంగారెడ్డి, సుర్ణగంటి అర్జున్, యాతం పవన్ యాదవ్, వై.రాంరెడ్డి, లక్కి మమత కష్టారెడ్డి, ముత్యాల లలిత కష్ణ, దీపిక శేఖర్ రెడ్డి,రోహిణి రమేష్ ముదిరాజ్, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గం ఉపాధ్యకులు నరేందర్ గౌడ్, యువజన విభాగం అధ్యక్షులు ముద్ద పవన్, కో ఆప్షన్ సభ్యులు రఘునందనాచారి,నాయకులు దండు గణేష్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

అలనాటి బొమ్మల రామారం పోలీస్ స్టేషన్...

- సాయుధ నక్సలైట్ దాడిని గుర్తు చేసుకున్న సీపీ చౌహాన్
- అప్పట్లో ప్రాణాలకు తెగించి పోరాడిన మెయిన్ సెంట్రీని అభినందించిన సీపీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

తాను 1999 సంవత్సరంలో నల్లగొండ 'ఏఎస్పీ'గా పని చేస్తున్న సమయంలో బొమ్మలరామారం పోలీసు స్టేషన్‌పై జరిగిన మావోయిస్టుల దాడిని ఏడుగురు పోలీసు సిబ్బంది ప్రాణాలకు తెగించి ఎదుర్కొన్నారని... అప్పట్లో సంచలనం రేపిన ఈ సంఘటనను రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ గుర్తు చేసుకున్నారు. అప్పట్లో ప్రాణాలకు తెగించి ఎదుర్కొన్న ఏడుగురు పోలీసు సిబ్బందిలో ఒకరైన కానిస్టేబుల్ గుత్త వెంకట్ రెడ్డిని శుక్రవారం నేరేడ్‌మెట్‌లోని రాచకొండ కమిషనరేట్‌లో ప్రత్యేకంగా అభినందించిన సీపీ అలనాటి ఘటనను గుర్తు చేసుకున్నారు.

1999 జనవరి 30న బొమ్మలరామారం పోలీసు స్టేషన్‌పై అర్ధరాత్రి హఠాత్తుగా జరిగిన మావోయిస్టుల దాడిని ప్రాణాలకు తెగించి ఎదుర్కొన్న ఏడుగురు పోలీసు సిబ్బందిలో గుత్తా వెంకట్ రెడ్డి ఒకరు. ఆ రోజు అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము వరకూ జరిగిన దాడిలో నలభై మందికి పైగా మావోయిస్టులు పాల్గొన్నారు. ఆ సమయంలో మెయిన్ సెంట్రీగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న కానిస్టేబుల్ గుత్త వెంకట్ రెడ్డి తన తోటి ఆరుగురు సిబ్బందితో కలిసి పోరాడి (ఒక కాలులో బుల్లెట్ దిగినప్పటికీ దాన్ని లెక్క చేయకుండా) మావోయిస్టుల దాడి నుండి స్టేషన్‌ను, సిబ్బందిని రక్షించారు. ఈ దాడిలో పోలీసుల వైపు ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు. ధైర్యంగా చేసిన పోరాటాన్ని పోలీసు శాఖ ఎప్పటికీ గుర్తు పెట్టుకుంటుందని ఆ దాడిలో పోరాడిన పోలీసులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, తగిన విధంగా గుర్తింపు ఇస్తుందని సీపీ అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం వెంకట్ రెడ్డి నల్లగొండ జిల్లాలో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్నారు. చౌహాన్ ఏఎస్పీగా ఉన్న సమయంలో కింది స్థాయి సిబ్బందికి సలహాలు, సూచనలు ఇస్తూ ఉండేవారనీ వెంకటరెడ్డి గుర్తు చేశారు. ఎప్పుడు ఏ అవసరమైనా తనను సంప్రదించాలని వెంకట్ రెడ్డికి సీపీ భరోసా ఇచ్చారు. సివిల్స్‌కి ప్రిపేర్ అవుతున్న వెంకట్ రెడ్డి కూతురు స్నేహ రెడ్డిని అభినందించిన సీపీ.. ప్రిపరేషన్‌కు అవసరమైన గైడెన్స్, ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు.

'నైపుణ్యతను వెలికి తీయడానికి సైన్స్ ఫెయిర్స్ దోహదం'



నవతెలంగాణ-సరూర్ నగర్

విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యతను వెలికి తీయడానికి సైన్స్ ఫెయిర్స్ ఎంతో దోహదపడతాయని ప్లాంట్ సైంటిస్ట్, ఉస్మానియా యూనివర్సిటీ సైన్స్ డిపార్ట్మెంట్ ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ జనార్దన్ రెడ్డి, పాఠశాల ఏజీఎం హేమంబార్ అన్నారు. వారు ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ చదువు, ఆట పాటలతో పాటు విద్యార్థులు ఉన్నత శిఖరానికి అధిరోహించడానికి ఇలాంటి సైన్స్ ఫేర్ కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. విద్యార్థులు తయారుచేసిన వస్తువులను పరిశీలించి వాటి పని చేసే విధానమును అడిగి తెలుసుకున్నారు. మేధోశక్తి ,మరింత జ్ఞానం పెరగడానికి భవిష్యత్తులో కూడా ఇలాంటివి ఏర్పాటు చేయాలన్నారు. అర్ఐ రవిప్రసాద్, ప్రిన్సిపల్ హరిప్రసాద్, ఏవో రాధా, ఉపాధ్యాయులు రామ్ మనోహర్, హనుమంతరావు, నరసింహచారి తదితరులు పాల్గొన్నారు.

వేతన సవరణ చేపట్టాలని టీఎస్‌పీఈఏ జాక్ ఆధ్వర్యంలో నిరసన



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ఉద్యోగుల వేతనాలను సవరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ అసోసియేషన్స్ జాయింట్ యాక్షన్ కమిటీ(టీఎస్‌పీఈఏ) నాయకులు పేర్కొన్నారు. రాష్ట్రశాఖ పిలుపు మేరకు శుక్రవారం మింట్ కాంపౌండ్‌లోని టీఎస్ఎస్‌పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాయలం వద్ద విద్యుత్ ఉద్యోగులు నిరసన ప్రదర్శన చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో విద్యుత్ ఉద్యోగుల పాత్ర కీలకమైందనిజాక్ నాయకులు చెప్పారు. ఇప్పటికీ వ్యవసాయ రంగానికి విద్యుత్ సరఫరా మెరుగ్గా అందించేందుకు రాత్రింబవళ్లు పనిచేస్తున్న తమను పట్టించుకోకపోవడం సరికాదని, సీఎం కేసీఆర్ స్పందించి వేతన సవరణ చేపట్టాలని డిమాండ్ వారు చేశారు. ఈపీఎఫ్ నుంచి జీపీఎఫ్‌కు మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాక్ నాయకులు వెంకటేశ్వర్లు, రమేష్ మేడి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే అభివృద్ధి



నవతెలంగాణ-బడంగ్‌పేట్

కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించటం జరిగిందని టీపీసీసీ కార్యదర్శి ఎల్మేటి అమరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న మల్లాపూర్ లోని వైఏఆర్ గార్డెన్‌లో జరిగిన కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపాల్టీ పరిధిలో ఉన్న వార్డు నెంబర్ 2, 3, 4లోని పలు కాలనీలకు చెందిన బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీల నాయకులు కార్యకర్తలు సుల్తాన్ ముర్తాన్, అబు బీన్ అలీ, కలీల్, సయ్యద్ కాజా, సలీం, తదితరులకు అమరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తున్నాయని విమర్శించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైనట్లు తెలిపారు .కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ల,పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి సామాన్య మధ్య తరగతి ప్రజలు జీవితాలతో చెలగాటం ఆడుతున్నదని విమర్శించారు.రానున్న ఎన్నికల్లో ప్రజలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీనీ అటూ కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ అధికారంలోకి తీసుక రావటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జల్ పల్లి మున్సిపాల్టీ మైనారిటీ సెల్ అధ్యక్షుడు అహ్మద్ బామ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగేటి మధుసూదన్ రెడ్డి, ఉమేష్, ఆంజనేయులు, సాయి గౌడ్, తదితరులు పాల్గొన్నారు .

ఐవీఎఫ్‌టీఎస్ ప్రచార కమిటీ చైర్మెన్‌గా కోటగిరి దైవ దినం నియామకం



నవతెలంగాణ-నాగోల్

ఇంటర్నేషనల్ వైశ్యఫెడరేషన్‌రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మెన్‌గా కోటగిరి దైవాధినంను నియమించారు.ఈ సందర్భంగా శుక్రవారం రాష్ట్ర పర్యాటక అభివద్ధి సంస్థ చైర్మెన్, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి ఉప్పల శ్రీనివాస గుప్తా నాగోల్‌లోని తన క్యాంపు కార్యాలయంలో ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజమౌళి గుప్తాతో కలిసి కోటగిరి దైవ దినం కు నియామక పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఐవీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పబ్బ చంద్రశేఖర్ గుప్తా, ఐవీఎఫ్ రాష్ట్ర యువజన ఉపాధ్యక్షులు నరేష్ గుప్త తో పాటు తదితరులు పాల్గొన్నారు.

సామాన్యుల నడ్డి విరుస్తున్న బీజేపీ ప్రభుత్వం



నవతెలంగాణ-సంతోష్ నగర్

కేంద్ర, ప్రభుత్వాలు నిత్యావసరాలు, ఇతర ధరలు పెంచుతూ పేదోడి నడ్డివిరుస్తున్నాయని బీఆర్ఎస్ యాకుత్ నియోజకవర్గ ఇన్ చార్జి సామ సుందర్ రెడ్డి, సంతోష్ నగర్ డివిజన్ అధ్యక్షులు చింతల శ్రీనివాస్, నాయకులు, మహిళలు పార్టీ శ్రేణులు విమర్శించారు. తాజాగా గ్యాస్ ధరను పెంచడాన్ని నిరసిస్తూ నియోజకవర్గం ఐ.ఎస్ సదన్ డివిజన్ చౌరస్తాలో ఆ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఆందో చేపట్టారు. గ్యాస్ బండ ఎత్తుకొని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న ధరలతో పేదలు మళ్లీ కట్టెల పొయ్యిలను ఆశ్రయించాల్సిన పరిస్థితి వస్తోందన్నారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీని చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు.

విద్యుత్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరిచాలి



నవతెలంగాణ-హైదరాబాద్

2022 నుంచి పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ, 2004 వరకు విధులలో ఉన్న ఉద్యోగులకు ఓల్డ్ పెన్షన్ స్కీమ్ ఈపీఎఫ్ , జీ పి ఎఫ్ అమలు చేయాలని విద్యుత్ ఉద్యోగుల సంఘం నాయకులు నిరంజన్ రెడ్డి జాంగిర్ రాజశేఖర్ లో అన్నారు. రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల ఐకాసా పిలుపుమేరకు టీఎస్‌పిఈజేఏసీ హబ్సిగూడ సర్కిల్ ఆధ్వర్యంలో విద్యుత్ ఉద్యోగులు, కార్మికులు వారి డిమాండ్ల సాధనకు మధ్యాహ్నం విరామ సమయంలో హబ్సిగూడ సర్కిల్, ఉప్పల్ కార్యాల యం వద్ద నిరసనలు తెలుపుతూ పెండింగ్‌లో ఉన్న పీఆర్సీని పాత పెన్షన్ స్కీంను వెంటనే అమలు చేయాలని, ఆర్టిజన్లకి ఏపీఎస్ఈబీ సర్వీస్ రూల్స్ ఇంప్లిమెంట్ చేయాలని, విద్యార్హతలను బట్టి వాళ్లకి పదోన్నతులు కల్పించాలని, పర్సనల్ పే ను సర్వీస్ పే లో కలిపిన తర్వాతే పే ఫిక్సేషన్ చెయ్యాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో హబ్సిగూడ సర్కిల్ డీఈటీ. సూర్యనారాయణ, చైర్మెన్ మంద.నిరంజన్ రెడ్డి, కో. చైర్మెన్ జహంగీర్, కన్వీనర్ రాజశేఖర్, కో కన్వీనర్ సాంబశివరావు, డీఈ సత్యమ్మ, నాయకులు సంపత్ రెడ్డి, వేణుగోపాల్, నరసింహ, వెంకటేష్, భూక్యా .శ్రీనివాస్ నాయక్, తదితర కార్మిక నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

అంధత్వ జీవితాల్లో వెలుగులు నింపేందుకే 'కంటి వెలుగు'



నవతెలంగాణ - మీర్‌పేట్

పేదల జీవితాల్లో అంధత్వం నుంచి వెలుగులు నింపే పథకం కంటి వెలుగు కార్యక్రమం అని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహాన్ అన్నారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 12వవ డివిజన్ పరిధిలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని కార్పొరేటర్ ఇంద్రావత్ రవి నాయక్ ఆధ్వర్యంలో ఆమె ప్రారంభించారు. కేసీఆర్ నేరుగా మున్సిపల్ వార్డులు, గ్రామాల్లోకి వెళ్లి శిబిరాలు ఏర్పాటు చేయాలనే నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నాగేశ్వర్, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు పల్లె జంగయ్య, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష్ గౌడ్,ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ నాయక్,జోజి, బీరప్ప, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

దక్షిణాదిలో కార్యకలాపాలను విస్తరించిన లుపిన్ డయాగ్నోస్టిక్స్



నవతెలంగాణ-హైదరాబాద్

అంతర్జాతీయంగా ఫార్మా రంగంలో అగ్రగామి సంస్థ లుపిన్ లిమిటెడ్ (లుపిన్) తమ నూతన ప్రాంతీయ రెఫరెన్స్ లేబరేటరీని హైదరాబాద్‌లో ఏర్పాటు చేసినట్లు వెల్లడించింది. లుపిన్ డయాగ్నోస్టిక్స్ నెట్‌వర్క్ విస్తరణ, దక్షిణ భారతదేశంలో తమ కార్యకలాపాలను విస్తరించుకోవాలనే కంపెనీ వ్యూహాలలో భాగం. ఈ రీజనల్ రెఫరెన్స్ లేబరేటరీ , లుపిన్ డయాగ్నోస్టిక్స్ ప్రస్తుత నెట్‌వర్క్ భారతదేశవ్యాప్తంగా 380కు పైగా లుపి మిత్రా (లుపిన్ ఫ్రాంచైజీ కలెక్షన్ కేంద్రాలు), 23 లేబరేటరీలకు జోడించడం జరుగుతుంది. నివారణ ఆరోగ్య సంరక్షణ ప్రతి ఒక్కరికీ చేరువ చేయడంతో పాటుగా అందుబాటు ధరలలో ఉంచడానికి లుపిన్ డయాగ్నోస్టిక్స్ కట్టుబడింది. ఈ లేబరేటరీ ప్రారం భంతో, లుపిన్ డయాగ్నోస్టిక్స్ అత్యధిక నాణ్యత కలిగిన, ఆధారపడతగిన డయాగ్నోస్టిక్ సేవలను హైదరాబాద్‌తో పాటుగా చుట్టుపక్కల నగరాల వినియోగదారులకు అందించనుంది."భారతదేశవ్యాప్తంగా వ్యక్తులతో పాటుగా కుటుంబాలకు సైతం అందుబాటు ధరలలో ఆరోగ్య సంరక్షణ సేవలను అందించాలనే మా లక్ష్యాన్ని కొనసాగిస్తుండటం పట్ల సంతోషంగా ఉన్నాము" అని లుపిన్ డయాగ్నోస్టిక్స్ సీఈఓ రవీంద్రకుమార్ అన్నారు. 'వ్యాధి నిర్ధారణ పరీక్షలు డాక్టర్లు, రోగులు పూర్తి సమాచారంతో నిర్ణయాలను తీసుకోవడంలో అత్యంత కీలకంగా నిలుస్తాయి. వ్యాధి నిర్వహణ, సరైన చికిత్స విధానాన్ని గుర్తించే దిశగా మొదటి అడుగుగా ఖచ్చితమైన వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిలుస్తాయి. మా వ్యక్తిగతీకరించిన ఇంటరాక్టివ్ స్మార్ట్ నివేదికలు డాక్టర్లు, రోగులు ఆరోగ్య లక్షణాలలో గత ధోరణులు విశ్లేషించేందుకు తోడ్పడటంతో పాటుగా నిర్ధారణ ఆధారితంగా చికిత్సలకు మార్గనిర్దేశనం చేసేందుకు సైతం తోడ్పడుతుంది" అని ఆయన అన్నారు.

నవీన్ హత్య కేసులో సీన్ రీ కన్‌స్ట్రక్షన్..!

- హరిహరకృష్ణను కస్టడీకి తీసుకున్న పోలీసులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన నవీన్ హత్య కేసు విచారణను పోలీసులు వేగవంతం చేశారు. ట్రయాంగిల్ లవ్ స్టోరీలో అస్సలు విషయాలపై కూపీ లాగుతున్నారు. నిందితుడిని 8రోజుల కస్టడీ ఇవ్వాలని పోలీసులు కోర్టును కోరారు. అయితే రంగారెడ్డి కోర్టు ఏడు రోజుల పోలీస్ కస్టడీకి అనుమతించింది. దాంతో చర్లపల్లి కేంద్ర కారాగారంలో రిమాండ్ ఖైదీగా ఉన్న హరిహరకష్ణను కస్టడీకి తీసుకున్న పోలీసులు సరూర్‌నగర్ సీసీఎస్‌కు తరలించారు. మొత్తం కేసును పోలీసులు సీన్ రీ కన్‌స్ట్రక్షన్ చేయనున్నారు.

స్నేహితుల పాత్రపై ఆరా

నల్లగొండ ఎంజీ యూనివర్సిటీలో ఇంజినీరింగ్ చేస్తున్న నవీన్‌ను హరిహర దారుణంగా హత్య చేసిన విషయం తెలిసిందే. తాను ప్రేమించిన అమ్మాయితో నవీన్ సన్నిహితంగా ఉంటున్నాడని ఈ దారుణానికి ఒడిగట్టాడని పోలీసులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చిన విషయం తెలిసిందే. అయితే నవీన్ హత్య కేసులో వెలుగుచూసిన విషయాలతోపాటు మరేమైనా రహస్యాలున్నాయా అని పోలీసులు అనుమానిస్తున్నారు. ముఖ్యంగా నిందితుడితో పాటు అతడికి కొందరు సహకరించినట్టు అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో స్నేహితుల పాత్రపై పోలీసులు దృష్టి సారించారు. హరిహరకష్ణతో పాటు అతడి స్నేహితులను కూడా ఏకకాలంలో విచారించే అవకాశాలున్నాయి. యువతి పాత్రపై కూడా పోలీసులు ఆరా తీయనున్నారు. మరోవైపు హత్య జరిగిన తర్వాత నిందితుడు ఓ స్నేహితుడి ఇంట్లో సేదతీరడం, మరో స్నేహితుడితో ఫోన్ మాట్లాడి డ్రగ్స్, గంజాయి గురించి చర్చించిన విషయాలపై పోలీసులు కూపీ లాగుతున్నారు. వీరికి గంజాయి, డ్రగ్స్‌పై ఎప్పటి నుంచి అలవాటైంది. ఎక్కడి నుంచి కొనుగోలు చేస్తున్నారని పోలీసులు ఆరా తీస్తున్నారు.

ఆ సమయంలో ఏం చేశాడు... కీలకం కానున్న సీన్ రీకన్‌స్ట్రక్షన్

నవీన్ హత్య చేసిన అనంతరం అతని గుండెను బయటకు తీశాడు. ఆ తర్వాత కత్తితో శరీరాన్ని విడిభాగాలుగాలు వేరు చేసి తలా, వేళ్లు, దుస్తువులు ఇతర శరీర విడిభాగాలను బ్యాగులో వేసుకొని పరారయ్యాడు. బ్రాహ్మణపల్లిలోని నిర్మానుష్య ప్రదేశంలో వాటిని పడేసిన నిందితుడు ఆదే ప్రాంతంలోని స్నేహితుడు హసన్ వద్దకు వెళ్లాడు. నవీన్‌ను హత్య చేసిన విషయాన్ని చెప్పాడు. అక్కడే స్నానం చేసుకుని అతని ఇంట్లోనే నిందితుడు హరిహరకృష్ణ గడిపినట్టు రిమాండ్ రిపోర్టులో తెలిపిన విషయం తెలిసిందే. నవీన్ హత్య విషయాన్ని హరిహరకష్ణ తన తండ్రికి చెప్పగా తండ్రి లొంగిపోవాలని సూచించాడు. అయినా నిందితుడు వారం రోజులపాటు తప్పించుకుని తిరిగాడు. ఆ సమయంలో ఏం చేశాడు? ఎవరెవరిని కలిశాడు? అనే విషయాలపై పోలీసులు దృష్టి సారించారు. ఈ కేసులో సీన్ రీకన్‌స్ట్రక్షన్ కీలకం కానుంది. రెండు నెలల ముందునుంచే హత్యకు పథకం వేసిన హరిహర ఆ సమయంలో ఎవరెవరిని సంప్రదించాడు, వారికి హత్య విషయం ఏమైనా చెప్పాడా అనే సమాచారాన్ని సేకరించనున్నారు. ముఖ్యంగా హత్య చేసిన విధానంతో పాటు ఆ తర్వాత జరిగిన పరిణామాలపై పోలీసులు సీన్ రీకన్‌స్ట్రక్షన్ చేయనున్నారు.

కట్టెల పొయ్యిపై వంట చేసే పరిస్థితి తెచ్చిన ఘనత మోడీదే



నవతెలంగాణ-తుర్కయాంజల్

మహిళలు కట్టెలమీద వంట చేసుకునే దుస్థితికి తీసుకువచ్చిన ఘనత కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వానికి దక్కుతుందని బీఆర్ఎస్ పార్టీ యువనేత మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి) అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి చేపట్టిన ప్రగతి నివేదన యాత్రలో భాగంగా 41వ రోజు ఆయన తుర్కయాంజల్ మున్సిపాల్టీ పరిధిలోని తొర్రూర్ గ్రామంలో శుక్రవారం గడపగడపకు తిరిగి సీఎం కేసీఆర్ నాయకత్వంలో, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆధ్వర్యలో జరుగుతున్న సంక్షేమ, అభివృద్ధి పనులను వివరిస్తూ, ప్రజలకు ఇంకా ఎలాంటి సమస్యలు ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో బంటి పాదయాత్ర చేస్తున్న సందర్భంలో ఒక ముసలి వ్యక్తి ఎదురుపడి మాట్లాడుతూ.. ఈరోజుల్లో కొడుకు, కోడళ్లు గంజి కూడా సరిగ్గా పోయటం లేదు. కానీ కేసీఆర్ ఫించన్లు, రేషన్ బియ్యం ఇస్తూ.. మమ్మల్ని ఆదుకుంటున్నాడని సంతోషం వ్యక్తం చేశారు. తొర్రూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలతో కలిసి తొర్రూరు కోహెడ రహదారిపై ఖాళీ సిలిండర్లు ఉంచి, ప్లకార్డులు ప్రదర్శిస్తూ రాస్తారోకో చేశారు. ప్రగతి నివేదన యాత్రలో బీఆర్ఎస్ తుర్కయాంజల్ మున్సిపల్ అధ్యక్షులు అమరేందర్ రెడ్డి, డీసీసీబీ వైస్ చైర్మెన్ కొత్తకుర్మ సత్తయ్య, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు వంగేటి లక్ష్మా రెడ్డి, మాజీ సర్పంచ్ కందాడ లక్ష్మా రెడ్డి,మున్సిపాలిటీ బిఆరెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కళ్యాణ్ నాయక్, కౌన్సిలర్స్ క భాగ్య ధన్రాజ్, కీర్తనా విజయానంద్ రెడ్డి, స్వాతి అమరేందర్ రెడ్డి, నాయకులు ప్రభువర్ధన్ రెడ్డి, మేకం యాదయ్య, వార్డు అధ్యక్షులు బాలకృష్ణ యాదవ్, యాదగిరి యాదవ్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగించుకోవాలి

నవ తెలంగాణ- నేరేడ్‌మెట్



కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ బండి రాజు అన్నారు. శుక్రవారం నేరేడ్ మెట్‌లోని మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ... నేత్ర సమస్యలు ఉన్న 18 సంవత్సరాలు నిండిన విద్యార్థులు తప్పని సరిగా ఈ శిబిరానికి వచ్చి పరీక్ష చేయించుకోవాలన్నారు. సోమవారం కూడా కళాశాల ఆవరణలో క్యాంపు కొనసాగుతుందని తెలిపారు. జాతీయ సేవా విభాగం అధికారి డాక్టర్ ఎస్. రమేష్, జి. మల్లిక ఆధ్వర్యంలో నిర్వహించారు. 150 మంది విద్యార్థిని, విద్యార్థులు కంటి పరీక్షలు చేయించుకున్నారు. వీరికి అవసరమైన కంటి అద్దాలు, మందులను ఉచితంగా పంపిణీ చేశారు. డాక్టర్ లగిశెట్టి రూప, వారి సాంకేతిక సిబ్బంది, నర్సింగ్, డాక్టర్ ఏ.చంద్రయ్య, డాక్టర్ ఎ.రచన, డాక్టర్ జగన్ ,స్వప్న, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్వీ నగర్‌లో పర్యటించిన కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి

నవతెలంగాణ-నాచారం



మల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఎస్వీ నగర్‌లో కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, జీహెచ్ఎంసీ ఏఈ స్రవంతితో కలిసి శుక్రవారం పర్యటించారు. స్థానికుల విజ్ఞప్తి మేరకు ఎస్వీ నగర్‌లో నెలకొన్న ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు పర్యటించినట్టు తెలిపారు. భూగర్భ డ్రయినేజీ, సీసీ రోడ్లను ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు కార్పొరేటర్, అధికారి దష్టికి తీసుకువచ్చారు. సమస్యలపై ప్రతిపాదనలు పంపించి వెంటనే పరిష్కార దిశగా కృషి చేస్తానని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు నెమలి రవి, నాయకులు పైళ్ల ప్రవీణ్, రవీందర్ సాగర్, సానాల రవి, దొడ్డి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ప్రభుత్వం పతనమయ్యే రోజులు దగ్గరలోనే ఉన్నాయి

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్
- గ్యాస్ ధరలను తగ్గించాలని సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, జూబ్లీ బస్ స్టేషన్ వద్ద నిరసన

నవతెలంగాణ-బేగంపేట్



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పతనమయ్యే రోజులు దగ్గరలోనే ఉన్నాయని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. వంట గ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం పిలుపు మేరకు మోండా మార్కెట్ డివిజన్ పరిధిలోని సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలో గల అల్ఫా హోటల్ ముందు నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో మంత్రి పాల్గొని కట్టెల పొయ్యి పై వంట చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఒక్క వంట గ్యాస్ ధరలను పెంచడం వలన అన్ని రకాల వస్తువులపై ధరల ప్రభావం పడుతుందని, పేద, మధ్య తరగతి ప్రజలకు తీరని అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. 2014 కు ముందు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్యాస్ సిలెండర్ ధర రూ. 410 ఉంటే సిలెండర్‌కు దండం పెట్టి నిరసన తెలిపిన నరేంద్ర మోడీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన 8 సంవత్సరాల కాలంలో 745 రూపాయలు పెంచి గ్యాస్ ధర ను రూ. 1155 చేసి ప్రజల పై పెనుభారం మోపారని ధ్వజమెత్తారు. పెంచిన ధరలను తగ్గించే వరకు తమ ఆందోళనలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ లలో ధర్నా కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. ప్రజలకు తీరని అన్యాయం చేస్తున్న బీజేపీకి అధికారంలో ఉండే అర్హత లేదని, ప్రజలు కూడా విసిగివేసారి పోయారని, రానున్న ఎన్నికలలో కర్రు కాల్చి వాత పెడతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆకుల రూప, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు ఆకుల హరికృష్ణ, నాయకులు తలసాని స్కైలాబ్ యాదవ్, నాగులు, జయరాజ్, నరసింహ ముదిరాజ్, అమర్, సత్యనారాయణ పాల్గొన్నారు.

జూబ్లీ బస్ స్టేషన్ వద్ద నిరసన

కంటోన్మెంట్ : ధరలను అదుపు చేయడంలో విఫలమైన మోడీ వెంటనే గద్దె దిగాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. జూబ్లీ బస్ స్టేషన్ వద్ద బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం ధర్నా నిర్వహించారు. దివంగత ఎమ్మెల్యే సాయన్న కుమార్తె లు లాస్య, నందిత, నివదితల అధ్యక్షతన నిర్వహించిన ఈ ధర్నా కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అంబానీ, అదానీలకు దోచి పెట్టేందుకే కేంద్రం గ్యాస్ ధరలు పెంచిందని తెలిపారు. తెలంగాణలో అధికారంలోకి వస్తామని బీజేపీ నేతలు కలలు కంటున్నారని.. 2024 లో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం పతనం ఖాయమన్నారు. కంటోన్మెంట్ లోని ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ఆర్మీ హాస్పిటల్ లో అనుమతించలేదని ఆరోపించారు. సీఎం కేసీఆర్ చొరవతో మల్టి స్పెషాలిటీ హాస్పిటల్ మంజూరయిందని చెప్పారు. కార్యక్రమంలో వైద్య మౌలిక సదుపాయాల సంస్థ చైర్మెన్ ఎర్రోళ్ల శీను, తెలంగాణ బేవ రేజ్ కార్పొరేషన్ చైర్మెన్ గజ్జల నగేష్, మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, మాజీ సభ్యులు పాండు యాదవ లోకనాథం, నలిని, ప్రభాకర్ సీనియర్ నాయకులు తేజ, శ్రీనివాస్, సరిత తదితరులు పాల్గొన్నారు మహిళలు ఫ్ల కార్డులను చేతమూని బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అంతేకాకుండా వంటలు చేసి నిరసన తెలిపారు.



జవహర్‌నగర్‌లో యువకుడు అనుమానస్పద మృతి

నవతెలంగాణ-జవహర్‌నగర్



రాత్రి బయటకు వెళ్లిన ఓ యువకుడు ఉదయమే శవమై కనిపించాడు. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన కథ నం ప్రకారం... యాప్రాల్ కౌకూర్ లోని భరత్ నగర్‌లో సైఫ్ అలీఖాన్ కుటుంబసభ్యులతో కలిసి నివాసముంటున్నాడు. శామీర్‌పేటలోని ఓ ప్రయివేటు కంపెనీలో కాపాలదారునిగా పనిచేస్తు జీవనం సాగించేవాడు. 2022 ఆగస్టు ప్రేమ వివాహం చేసుకుని అదే కాలనీలో అద్దె ఇంట్లో కాపురం పెట్టాడు. గత నెల రోజుల నుంచి భార్య భర్తల మధ్య తగాదాలు రావడంతో వేరుగా ఉంటున్నాడు. గురువారం రాత్రి 8గంటలకు సైఫ్ తన తండ్రి వద్ద రూ. 20 తీసుకుని బయటకు వెళ్లి తిరిగిరాలేదు. ఉదయం భరత్ నగర్‌లో విగత జీవిగా కనిపించాడు. స్థానికులు గమనించి వెంటనే పోలీసులకు సమాచారం అందించగా ఘటనస్థలానికి చేరుకున్న పోలీసులు పరిసర ప్రాంతాలను పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ దవాఖానాకు తరలించారు. గతంలోనే హత్య కేసులో సైఫ్ అలీఖాన్ ముద్దాయిగా ఉన్నాడు. గురువారం రాత్రి మద్యం సేవిస్తుండగా స్నేహితుల మధ్య తలెత్తిన ఘర్షణలోనే చనిపోయాడా, వేరే ఇతర కారణాలతో చనిపోయాడా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. డీసీపీ జానకి, ఏసీపీ వెంకట్ రెడ్డి ఎస్ హెచ్ ఓ. సీతారాం, ఎస్ఓటీ సీఐ రాములు, ఎస్సైలు మోహన్, సాయిలు, అనిల్ కుమార్ ఘటన స్థలాన్ని పరిశీలించి కేసును దర్యాప్తు చేస్తున్నారు.

కుక్కలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- నాగారం మున్సిపల్ చైర్మెన్ చంద్రారెడ్డి

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్



కుక్కలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం నాగారం పురపాలక సంఘ కార్యాలయంలో కుక్క కాటుకు గురికాకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల పోస్టర్ ను కమిషనర్ వాణి రెడ్డితో కలిసి ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో కుక్కల వల్ల రాష్ట్ర వ్యాప్తంగా పలువురు కుక్క కాటుకు గురవుతున్నారన్నారు. దీనిపట్ల ప్రజలలో అవగాహన కల్పించడం కోసం "కుక్క కాటుకు గురికాకుండా ఉండేం దుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు" పోస్టర్ ని ఆవిష్కరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ బండారి మల్లేష్ యాదవ్ , కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, స్థానిక నాయకులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పెంచిన గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలి

నవతెలంగాణ-సిటీబ్యూరో



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సీఐటీయూ నగర కార్యదర్శి ఎం.వెంకటేష్ డిమాండ్ చేశారు. ఇటీవల గృహ వినియోగదారుల గ్యాస్ సిలిండర్‌పై 50 రూపాయలు పెంచడానికి నిరసనగా శుక్రవారం సాయంత్రం హరి నగర్ రిసాలగడ్డలో శ్రామిక మహిళ సమన్వయ కమిటీ(సీఐటీయూ) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ ఆధ్వర్యంలో గ్యాస్ సిలిండర్లు పెట్టి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ నగర కార్యదర్శి ఎం.వెంకటేష్, శ్రామిక మహిళ సమన్వయ కమిటీ నగర కన్వీనర్ ఆర్.వాణి మాట్లాడుతూ గ్యాస్ ధరలు పెరగడంతో సామాన్య ప్రజానీకంపై తీవ్రమైన భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు వేతనాలు పెంచే విషయంలో కేంద్ర ప్రభుత్వం చాలా నిర్లక్ష్యం వహిస్తున్నదని అన్నారు.బీజేపీ ప్రభుత్వం ఇకనైనా తన ప్రజావ్యతిరేక విధానాలను ఆపకపోతే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. సీఐటీయూ నగర ఉపాధ్యక్షులు కె. అజయ్‌బాబు, సహాయ కార్యదర్శి టి.మహేందర్, నగర కమిటీ సభ్యులు పుల్లారావు, బస్తీ ప్రజలు వి.సువర్ణ, జి.నిర్మల, టి.యాదమ్మ, జి.చంద్రకళ, టి.రేణుక పాల్గొన్నారు.

ఉప్పల్ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

- ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి



నవతెలంగాణ-నాచారం

ఉప్పల్ నియోజకవర్గ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి అన్నారు. నాచారం హెచ్ఎంటి నగర్ కమ్యూనిటీ హాల్లో అదనపు కంటి వెలుగు కేంద్రాన్ని జీహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్‌తో కలిసి శుక్రవారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర అభివద్ధి, సంక్షేమాన్ని ప్రజలందరికీ అందించేందుకు సీఎం కేసీఆర్ విజన్‌తో ముందుకు వెళుతున్నాడని అన్నారు. అందులో భాగంగానే ప్రజలందరికీ సంపూర్ణ కంటి వెలుగులు అందించాలనే లక్ష్యంతో కంటి వెలుగు కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. ఇప్పటికే ఎర్రకుంట ఎస్సీ కమ్యూనిటీ హాల్లో కంటి కేంద్రం నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ప్రజల సౌకర్యార్థం నాచారం డివిజన్‌లో హెచ్ ఎంటి నగర్ కమ్యూనిటీ హాల్లో అదనంగా ఏర్పాటు చేసిన కంటి వెలుగుల కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంటీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు భాస్కరరావు, ప్రతినిధులు కోటేశ్వరరావు, జనార్దన్‌రావు, కిరణ్, యాదగిరి రెడ్డి, నరసింహ, బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్, పార్టీ డివిజన్ అధ్యక్షులు మేకల ముత్యంరెడ్డి, కట్ట బుచ్చి గౌడ్, సుగుణాకర్, రామకృష్ణ, మధుకర్ రెడ్డి, చంద్రశేఖర్, జంపన్న, ఉప్పల్ పీహెచ్‌సీ సూపర్వైజర్ ప్రకాష్ బోగా, కంటి వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, శానిటరీ సిబ్బంది పాల్గొన్నారు.

ఏడో వార్డు నుంచి బరిలో ఉంటా

నవ తెలంగాణ-కంటోన్మెంట్



బీఆర్ఎస్ మద్దతుతో కంటోన్మెంట్ బోర్డు ఏడో వార్డు నుంచి తాను ఈసారి ఎన్నికల బరిలో ఉంటున్నట్టు జాగృతి ఏడో వార్డు అధ్యక్షురాలు, మహిళ నాయకురాలు ఎన్ సరిత చెప్పారు. ప్రతి ఒక్కరూ ఆశీర్వదించి గెలిపించగలరని కోరారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత 8 సంవత్సరాలుగా బీఆర్ఎస్ పార్టీకి ఎంతో సేవ చేశాన ని, జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత ఆధ్వర్యంలో జాగతి సభ్యురాలుగా చేరి, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే జి సాయన్న ఆశీస్సులతో ఏడో వార్డులో వివిధ బస్తీలలో ఉన్న సమస్యలను తెలుసుకొని, వాటిని పరిష్కారం చేసే దిశగా ఎన్నో కార్యక్రమాలు చేశానని తెలిపారు. ఎమ్మెల్యే సాయన్న అడుగుజాడల్లో నడుస్తూ, ఏడో వార్డు నుంచి అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధిస్తానని తెలిపారు. కేసీఆర్, కేటీఆర్‌లు తనను గుర్తించి ఏడో వార్డు అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని కోరారు. తామంతా ఎమ్మెల్యే సాయన్న మనుషులమని, ఎమ్మెల్యే తమ మధ్యలో లేకపోవడం చాలా బాధాకర మన్నారు. ఏడో వాడు నుంచి టికెట్ తనకే దక్కుతుందని, పార్టీ టికెట్ ఇవ్వకపోయినా తాను బరిలో ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో గణ లింగం, ఎన్. నీరజ్, సీనర్ల, సుధాకర్, శివకుమార్, సందీప్, సుబ్రహ్మణ్యం, విజయ్, సోనీ, తదితరులు పాల్గొన్నారు.

సైన్సు ప్రదర్శనలు సృజనాత్మకతను పెంచుతాయి

- శ్రీ చైతన్య టెక్నో స్కూల్ రీజినల్ ఇన్‌చార్జి హరికృష్ణ

నవతెలంగాణ-బేగంపేట్



సైన్సు ప్రదర్శనలు విద్యార్థులలో సృజనాత్మకతను పెంచుతాయని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ రీజినల్ ఇన్‌చార్జి హరికృష్ణ పేర్కొన్నారు. జాతీయ సైన్సు దినోత్సవం సందర్భంగా ఈస్ట్ మారేడుపల్లిలోని శ్రీ చైతన్య పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ప్రదర్శనకు ముఖ్య అతిథిగా హాజరై ప్రదర్శనను ప్రారంభించారు . వివిధ తరగతుల విద్యార్థులు తయారుచేసిన ప్రదర్శనను తిలకించి , సైన్స్ ప్రదర్శనలు ఎంతో అద్భు తంగా ఉన్నాయని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో సైన్స్ ప్రదర్శనలు నిర్వహించడం వలల్ల విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాలు , సజ నాత్మకతలు పెంపొందుతాయని అన్నారు. భౌతిక శాస్త్రవేత్త , దేశ మొదటి నోబెల్ అవార్డు గ్రహీత సర్ సీవీ రామన్ కనిపెట్టిన రామన్ ఎఫెక్ట్ పరిశోధన ఫలితాన్ని ధ్రువీకరించిన రోజున మనం ప్రతీ సంవత్సరం జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం కష్ణ, ప్రిన్సిపల్ రమ్య, ఎగ్జిక్యూటివ్ పుల్లారావు, అకాడమీ కోఆర్డినేటర్ రవి కుమార్, జోనల్ డీన్ ప్రవీణ్ కుమార్, అకాడమీ డీన్ బిక్షపతి, సీ బ్యాచ్ ఇన్‌చార్జి స్వప్న, ప్రైమరీ ఇన్‌చార్జి ఉమా, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు పనుల పరిశీలన

నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్ సిల్వర్ ఒక్ నుంచి ఆర్ జీకే కాలనీ వరకు వేస్తున్న 100 మీటర్ల నూతన సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ పరిశీలించారు. రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, క్యూరింగ్ ప్రక్రియ పూర్తి అయ్యాకే రొడ్డును వాడకంలోకి తేవాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. బీఆర్ఎస్ డివిజన్ నాయకులు నాగిల్ల బాల్ రెడ్డి, బత్తుల శ్రీకాంత్ యాదవ్, బొడిగ ప్రభు గౌడ్, గోపి, పాండు ముదిరాజ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



సామాన్యునికి గుదిబండలా మారిన వంటగ్యాస్ ధరలు

- ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



నవతెలంగాణ-మల్కాజ్‌గిరి

సామాన్యునికి గుదిబండగా మారిన వంటగ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతారావు డిమాండ్ చేశారు. పెంచిన వంటగ్యాస్ ధరలకు నిరసనగా శుక్రవారం మల్కాజ్‌గిరి చౌరస్తాలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కట్టెల పొయ్యి పెట్టి వంటావార్పు నిర్వహించి తమ నిరసనను తెలియచేశారు. ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారం చేపట్టినప్పటి నుండి వంటగ్యాస్‌పై, నిత్యావసర వస్తువులపై అధిక ధరలు పెంచుతూ సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నారన్నదన్నారు. ఇప్పటికైనా పెరిగిన ధరలను నియంత్రించి పేదలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో కార్పోరేటర్లు సునీత రాము యాదవ్, వై. ప్రేమ్‌కుమార్, మీనా ఉపేందర్‌రెడ్డి,సబితా కిషోర్, మాజీ కరాట్పరేటర్ జగదీష్ గౌడ్. మల్కాజ్‌గిరి సర్కిల్ అధ్యక్షులు పిట్ల శ్రీనివాస్,జిఎన్‌వి సతీష్‌కుమార్, రాము యాదవ్, ఉపేందర్‌రెడ్డి, ప్రసాద్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

నేరేడ్‌మెట్ : మల్కాజ్‌గిరిలో ధర్నాకు నేరేడ్ మెట్ కార్పొరేటర్ కొత్త పల్లి మీనా ఉపేందర్ రెడ్డి పార్టీ నాయకులతో కలిసి తరలి వెళ్లారు.

డాన్ బడ్స్ మోడల్ స్కూల్‌లో సైన్స్ ప్రదర్శనలు

నవతెలంగాణ-బేగంపేట్



విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడానికి ఎంతో ఉపయోగపడతాయని డాన్ బడ్స్ మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు నాగరాజ్ తెలిపారు. శుక్రవారం బేగంపేట్‌లోని డాన్ బడ్స్ మోడల్ పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహిం చారు.



విద్యార్థులు రూపొందించిన వివిధ రకాల నమూనాలను పాఠశాల సిబ్బందితో పాటు పలువురు మేధావులు పరిశీలించారు.ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి ప్రదర్శనలు ఎంతో ఉపయో గపడతాయన్నారు .సెంట్ లూయిస్ ప్రిన్సిపల్ వనిత, పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా టీటీ జాక్ బలపర్చిన పీఆర్టీయూ టీఎస్ అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డి తరపున వారి సతిమణీ జ్యోతి చెన్నకేశవరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం తన తోటి మహిళా ఉపాధ్యాయులతో కలసి ముషీరాబాద్ మండలాల్లోని నల్లకుంట, మాణికేశ్వర్ నగర్, సీతాఫల్ మండి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, సీతాఫల్ మండి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో భాగంగా పీఆర్టీయూ టీఎస్ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. పీఆర్టీయూ టీఎస్ ముషీరాబాద్ మండల అధ్యక్షులు రమేష్, ప్రధాన కార్యదర్శి రవి, మల్లీశ్వరి, సైదాబాద్ మండల నాయకులు మందడి వెంకటరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. నవతెలంగాణ-సిటీబ్యూరో

IN THE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE AT SURYAPET
O.S. No. 16 / 2021

Between:
1). Singirikonda Laxmi,
2). Singirikonda Vishnu Vandana ...Plaintiffs
And
Singirikonda Ramesh .....Defendant

To,
Singirikonda Ramesh, S/o. Rangaiah, Age: 47 years, Occ: Pvt Lecturer, H.No.25-25, Nehru Nagar, R/o. opp. Dr. Mallaiah hospital, Miryalaguda Town & Mandal, Nalgonda Dist.

That the Plaintiffs filed the suit for maintance against this defendant. That the Hon'ble court send the summons through court and through Regd Post, but the summons are not serving to this defendant and this defendant is evading to receive the summons from the Hon'ble court.

That the above suit is posted **on 10-03-2023**, for the presence of the defendant personally or through his advocate, to the above court at 10-30 AM. If the defendant failed to attend on this date the court made set exparte to the defendant and the suit is posted for further steps,

By the order of the court.
Nagubandi Krishna Murthy,
Advocate, Kodada,
Place.Kodada
Dt. 3-03-2023 Cell. No. 9848256389

IN THE COURT OF THE HON'BLE Ist ADDL JUNIOR CIVIL JUDGE-CUM-METROPOLITIN MEGESRTET COURT MEDCHAL-MALKAJGIRI DISTRICT AT MALKAJGIRI
O.S.NO. 114 OF 2023

Between:
Smt. S.R. Laxmi Prabha & another ...Plaintiffs
AND
The Tahsildar,
Malkajgiri Mandal, Medchal-Malkajgiri District AT MALKAJGIRI .....Defendants
To
All concerned .....Defendant No.2

NOTICE

That the above named Plaintiffs filed the above suit for Declaration to declare them as legal heirs of deceased S.R. Radhakrishna s/o Ramanna who died intestate on 02-10-2022 due to ill-health by leaving behind the Plaintiffs as his legal heirs against you and another and the said suit is posted on 29-03-2023 for objections. If any person or persons is/are having any objections he/she/they may appear before the Hon'ble 1st Addl Junior Civil Judge-cum-Metropolitin Megesrtet court Medchal-Malkajgiri Distrect at Malkajgiri on 29-03-2023 at 10:30 A.M. either in person or through an Advocate, failing which the matter will be decided as per law in your absence.

SCHEDULE OF PROPERTY

All that piece and parcel of Flat No.FF4, 1st Floor, bearing Municipal No.13-82/4/9, in Building known as "SHRAVANI APARTMENT" with plinth area of 584 sft. along with 1/27th undivided share of land equivalent to 21.50 sq. yards or 17.97 sq. meters out of 580 sq. yards on Plot No.5, Sy.No.713/1, situated at Yadav Nagar, Malkajgiri, under Malkajgiri Municipality and Mandal, Medchal-Malkajgiri (Previously Ranga Reddy) District, Telangana State and bounded by: NORTH : Open to Sky, SOUTH: Flat No.FF3, EAST: Flat No.FF5, WEST: Open to Sky

(BY ORDER OF THE COURT)
(T. NA A CHANDRAM)
Advocate,
H.No.2-2-90/30/4, Amberpet Hyderabad
COUNSEL FOR THE PLAINTIFFS
Ph. No.9346968189

Before The Hon'ble XI Junior Civil Judge City Courts Complex : At Secunderabad
O.S.No. 336 of 2022

BETWEEN:
1. Sylvester James & 3 others ....Petitioners
And
1. MRO & others .....Respondents

Notice to Respondent No.3

All Concerned .....Respondent No.3

Take notice, that the Plaintiffs above named have filed the O.S.No.336 of 2022 for Declaration as the only Legal Heirs of late A Dominic Sylvester S/o late A Joseph Sylvester. If any one has any claims, objections or whatsoever, may appear before the Hon'ble XI Junior Civil Judge, City Courts Complex, at Secunderabad on 14-03-2023 at 10-30 AM in person or through Pleader, failing which the matter will be decided on records available.

// By Order Of The Hon'ble Court //
Sd/-
Peter Israel, BA LLB
S Nagender Mohan, BCom LLB
Advocates
10-1-322/6 W.Marredpally
Secunderabad 500 026
Telangana State
Cell 9440797621

NOTICE
IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE, MAHESHWARAM, RANGA REDDY DISTRICT. AT : MAHESHWARAM.
I.A. NO. 1058 OF 2022
IN
O.S.NO. 246 OF 2022

BETWEEN:-
Varthyavath Radha & others .....Plaintiff
AND
Katravath Lingaiah & others .....Respondents

To:
D.3, S.Narsing Rao s/o.Balaiah, aged about 55 years, Occ: Business, R/o.H.No.18-1-337/205, arundathi Colony, Uppuguda, Hyderabad.
D.4. Faiz Mohd.Khan s/o.Ahmed Khan, aged about:30Yrs, occ:Private Employee, R/o.H.no.4-1-911-/1/2, Flat No. 202, S.k. Apartment, parsigalli, Tilak Road,Nampally

Please take notice that, the Plaintiff has filed the suit for relief of Suit for partition and separate possessions, Declaration to Declare the Registered sale deed vides document No.24941/2016, Date. 14.09.2016 Registered At. SRO Maheshwaram is Null and void and not binding on the plaintiffs and also to declare the document and subsequent documents as null and void and not binding on the plaintiff. The Hon'ble junior civil Judge Court, Ranga Reddy District, At.Maheshwaram in O.S. No. 246/2022 and the same is posted for your appearance on: 15-03-2023 at 10:30 am and all of you have to attend before the above said Hon'ble court by personally or through an Advocate. If you fail to appear on the said date and time the matter will be heard and decided on merits.

// By order of the court//
L. SRINIVAS, B.A. L,
ALUGANI RAJESH GOUD,
ADVOCATES
Maheshwaram Village & Mandal
Ranga Reddy District.
Cell: 9912711501

IN THE COURT OF THE HON'BLE Ist ADDITIONAL JUNIOR CIVIL JUDGE CUM XII ADDITIONAL METROPOLITAN MAGISTRATE, RANGA REDDY DISTRICT, AT : RAJENDRA NAGAR
O.S. NO. 620 OF 2022

BETWEEN:
Mrs. Lata Laxminarayan Kardi and Ors. ... Plaintiffs
AND
The Mandal Revenue Officer,
Gandipet Mandal and Anr. ...Defendants
To,
All Concerned ...Defendant No. 2

Whereas the Plaintiffs in the above Suit have filed the above suit against the Defendants seeking the relief of Declaration as Legal Heirs and the Hon'ble Court was pleased to order summons to you and has adjourned the matter for your appearance to 13-03-2023.
Please be informed that you are hereby directed to appear before the Hon'ble Court in the aforementioned matter on 13-03-2023 at 10:30AM either personally or through Counsel, failing which the matter will be adjudicated on merits as per law.

-BY ORDER OF THE COURT-
K. MOHAN,G. RAM BABU,
M. VIJAYA KRISHNA,
B. SRINATH REDDY,NITISH KAROOR,
ADVOCATES,
Flat No: 14, Ist Floor,
Madhukunj Apartments
Opp. City Civil Court,
S.P. Road, Secunderabad-03

IN THE COURT OF THE II ADDE JUNIOR CIVIL JUDGE R R DISTRICT AT : RAJENDERNAGAR
O.S. No. 85 of 2020

Between:
1. Syeda Syedatunnisa Razvi.
(Died)
2. Amina Marzia, W/o Late Syed Sajjad Akbar Razvl.Aged about 65 years, Oco: Housewife,R/o.D.No.22-2-742/715/748, Flat No.305,Hussaini Mohalla,Noorkhan Bazar, Hyderabad.
3. Syeda Kounain Fathima Razvi D/o Late Syed Sajjad AKBAR Razvi,Aged about 40 years, Occ: House Wife R/o.D.No.22-2-319, HussainNoorkhan Bazar, Hyderabad ......Plaintiffs
And
1. Syed Anees Raza Razvi.S/o. Late Syed Sajjad Akbar Razvi.Aged about 43 years, Occ Employee,R/o.D.No.22-2-319, I Floor, Flat No. 103,Hussaini Mohalla, Noorkhan Bazar, Hyderabad.
2. Samana Sughra Razvi,D/o Late Syed Sajjad Akbar Razvi.Aged about 29 years, Oce: Housewife,R/o. D.No.22-2-742/715/748, Flat No.305,Hussaini Mohalla, Noorkhan Bazar, Hyderabad.
3. All Concerned ......Defendants
To,
All Concern.

Please take notice that the plaintiffs have filed a suit, O.S. No. 85 of 2020 on the file of the Hon'ble II Addl. Junior Civil Judge, At Rajendranagar for declaration, to declare them and the defendants as the legal heirs of the deceased, Syed Sajjad Akbar Razvi and the said case stands posted to 09-03-2023 for objections if any. Kindly present yourself before the above court on 09-03-2023 at 10:30 A.M., either personally or through your advocate, failing which the matter will be heard and disposed off as per law,

//BY THE ORDER OF THE COURT //
Sd/-
S. PRASHANTH KUMAR,
V. SUDHAMSHU KUMAR
Advocates
Room No.24 to 26, 1 Floor,
Shri Rama Towers,
Tilak Road,Abids, Hyderabad - 500 001

IN THE COURT OF THE V ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE, RANGA REDDY DISTRICT, AT: L.B.NAGAR
O.S.NO. 84 OF 2023

Between:-
Smt.Boorgu Jyothi
And two others ....Plaintiffs
A N D
The Tahsildar
Saroornagar Mandal And four others -- Defendants
To
All concerned --- Defendant No.5

The general public are hereby informed that the plaintiffs in the above suit namely (1) Smt.Boorgu Jyothi, (2) Sri.Boorgu Abhishek and (3) Mrs.Boorgu Nikitha, have filed the above suit for a declaration to declare that they are the legal heirs to the deceased Late.Boorgu Srinivas who died on 28.10.2022 in respect of the property of
(1) Land admeasuring 166.66 Sq.yds., in Plot No.111 of Sy.nos.386, 387/A, 387/B, A.V. Nagar, Phase-IV, Nadergul Village, Saroornagar Mandal, R.R.District, (2) Open Plot of land admeasuring 430 Sq.yds., in Plot No.668 of Sy.No.42, Block No.3, Prashanthi Hills, situated at Meerpet Village, Balapur Mandal, R.R.District, (3) Shop Nos.1 to 7 in First floor bearing Municipal Door No.13-14-58,59 & 60/S1 to S7, with PTIN No.1031300179 with a plinth area of 710 Sq.ft. out of 4260 Sq.ft. in Sri Sai Mitra Enclave, along with undivided share of land admeasuring 21 Sq.yds., out of 900 Sq.yds., in Plot Nos.43, 44, 45 of Sy.Nos.222, 223, 225, 253, 254, 255, 256 and 257 situated at P&T Colony, Gaddiannaram Village, Saroornagar Revenue Mandal, Ranga Reddy District, (4) Open plot of land admeasuring 200 Sq.yds., in Plot No.600 of Sy.Nos.299, 300, 301, 304, 305 and 306 situated at Laxmi Nagar Colony, Akkenapallyvari Lingotam Village, Narketpally Mandal, Nalgonda District, (5) Open plot of land admeasuring 200 Sq.yds., in Plot No.586 of Sy.Nos.299, 300, 301, 304,305 and 306 situated at Laxmi Nagar Colony, Akkenapallyvari Lingotam Village, Narketpally Mandal, Nalgonda District, (6) Open plot of land admeasuring 200Sq.yds., in Plot No.1145 of Sy.Nos.8, 9, 633, 635, 636, 646/AA, 647, 648 and 649 situated at A.V.Nagar Phase-II, Turkayamjal Village, Hayathnagar Revenue Mandal,(now located at Abdullapurmet Mandal) Ranga Reddy District, (7) Open Plot of land admeasuring 200 Sq.yds., in Plot No.1163 of Sy.Nos.8, 9, 633, 635, 636, 646/AA,647, 648 and 649 situated at A.V.Nagar Phase-II, Turkayamjal Village, Hayathnagar Revenue Mandal, (now located at Abdullapurmet Mandal) Ranga Reddy District and (8) Open plot of land admeasuring 222 Sq.yds., in Plot No.176 of Sy.Nos.524, 525, 526 and 527 of Lake View Enclave, situated at Dammaiguda, Hamlet of Nagaram Village, Dammaiguda Grampanchayat, Keesara Mandal, Ranga Reddy District now newly formed as Medchal-Malkajgiri District. If any person is having any claim or objections to it, they shall appear before the above court on 17.03.2023 at 10.30 am and file objections. Please note that if no objections are filed, it will be treated that there are no objections and the court will pass appropriate orders in the matter.

//BY ORDER OF THE COURT//
P.VENKATESWARA RAO
G.ASHOK KUMAR
P.R.MANOHAR
Advocates
G-3, Sasirekha Apartments,Trimulgherry "X" Roads,Secunderabad – 500 015,Ph.Nos.(O) 040-27744486
Cell: 9391015458

అగ్నిప్రమాదాలను నివారిద్దాం : జీహెచ్ఎంసీ కమిషనర్

నవతెలంగాణ-సిటీబ్యూరో



గ్రేటర్‌లో అగ్ని ప్రమాదాలను నివారించడానికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ లోకేష్‌కుమార్ అన్నారు. బుద్ధభవన్‌లో ఐటీసీఎల్, టీపీసీఎల్, హెచ్‌పీసీఎల్‌లతోపాటు ఇన్సూరెన్స్ కంపెనీలు, ఫైర్ సర్వీసెస్‌కు సంబంధించిన షాపుల ప్రతినిధులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలను నివారించడానికి గ్యాస్ ఏజెన్సీలు, రెస్టారెంట్లు, గ్యాస్‌బంకులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి చర్చించారు. ప్రమాదాల నేపథ్యంలో ఇన్సూరెన్స్ కంపెనీలు సైతం తప్పనిసరిగా ఇన్సూరెన్స్ చేయించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఈవీడీఎం డైరెక్టర్ ఎస్.ప్రకాష్‌రెడ్డి, ఆయా కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

నాలా పూడికతీత పనులను త్వరగా పూర్తి చేయాలి

నవతెలంగాణ-అంబర్‌పేట



నాలా పూడికతీత పనులను త్వరగా పూర్తి చేయాలని అంబర్‌పేట కార్పొరేటర్ విజయకుమార్ గౌడ్ అన్నారు. శుక్రవారం అంబర్‌పేట డివిజన్ పరిధిలోని పటేల్ నగర్ చౌరస్తాలో గల నాలా పూడికతీత పనులను పరిశీలించిన కార్పొరేటర్ మాట్లాడుతూ ఎగువన ఉన్న మోహిన్ చెరువు కట్ట నుంచి నీరు లీక్ అవడంతో నాళాలో చెత్తాచెదారం వచ్చి చేరుతుండటంతో సంబంధిత సిబ్బందితో నాలా పూడికతీత పనులు వేగవంతంగా చేయించినట్టు తెలిపారు. ఎప్పటికప్పుడు చెత్తని తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మహేష్ ముదిరాజ్, ధరమ్, శ్రీనివాస్ గుప్తా, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ ఆస్తులను స్వాధీనం చేసుకుని పంచాలి

లేకుంటే మేమే ఆ భూములను బాధితులకు పంచుతాం

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

ఇందిరాపార్కు ధర్నా చౌక్‌లో ధర్నా

నవతెలంగాణ-అడిక్‌మెట్



రాష్ట్రంలో అగ్రిగోల్డ్ ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని బాధితులకు పంచాలనీ, లేదంటే తామే స్వాధీనం చేసుకుని బాధితులకు పంచుతామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ అగ్రిగోల్డ్ బాధితుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్.బాల మల్లేష్ అధ్యక్షతన శుక్రవారం ఇందిరాపార్క్ ధర్నా చౌక్‌లో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో కూనంనేని సాంబశివరావు పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో దాదాపు 5 లక్షల మంది డిపాజిట్ దారులు అగ్రిగోల్డ్ సంస్థకు రూ.500 కోట్లు డిపాజిట్ చేసినట్టు తెలిపారు. అగ్రిగోల్డ్ ఆస్తులు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో రూ.,1000కోట్ల పైగానే ఉన్నాయనీ, ఈ ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని బాధితులకు డబ్బులు, ప్లాట్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. లేదంటే సీపీఐ, అగ్రిగోల్డ్ బాధితుల సంఘం ఆధ్వర్యంలో ఆ ఆస్తులను స్వాధీనం చేసుకుని బాధితులకు పంచుతామని హెచ్చరించారు. మొత్తం అని రాష్ట్రాల్లో 32 లక్షల మంది అగ్రిగోల్డ్ బాధితులు ఉండగా, ఒక్క తెలంగాణలోనే 5 లక్షల మంది బాధితులు ఉన్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో ఆ ఆ రాష్ట్ర ప్రభుత్వం రూ.20వేల లోపు ఉన్న డిపాజిట్‌దారులకు తిరిగి చెల్లించారని గుర్తు చేశారు. అలాగే తెలంగాణలో కూడా కొంత మేరకైనా బాధితులకు డబ్బులు చెల్లించి ఊరట కల్పించాలని కోరారు. లేదంటే బాధితులను కూడగట్టి ఉద్యమిస్తామని హెచ్చరించారు. రాష్ట్ర అధ్యక్షులు ఎస్.బాల మల్లేష్ మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలను పరిష్కరించకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే రానున్న కాలంలో దశలవారీగా పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. వైట్ కాలర్ నేరస్తులు పచ్చిగా మోసం చేశారన్నారు. సమస్యలను పరిష్కరించకుంటే ప్రజాపోరాటాలకు వెళ్తామన్నారు. అగ్రిగోల్డ్ బాధితులకు సత్వరమే న్యాయం చేయాలనీ, అగ్రిగోల్డ్ ఆస్తులను స్వాధీనం చేసుకోవాలనీ, బాధితులకు డబ్బులు చెల్లించాలనీ, చనిపోయిన అగ్రిగోల్డ్ బాధితులకు రూ.10 లక్షల ఎక్స్ గ్రేషియో చెల్లించాలని డిమాండ్ చేస్తూ నేడు తేదీన ఉదయం 10 గంటలకు హిమాయత్‌నగర్‌లో భిక్షాటన చేస్తామని తెలిపారు. అగ్రిగోల్డ్ బాధితుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ల ఎదుట ఈ నెల 14, 15, 16 తేదీల్లో ధర్నాలు, నిరాహార దీక్షలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అగ్రిగోల్డ్ బాధితుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వెంకటేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.రజిత, రాష్ట్ర కోశాధికారి రామారావు, రాష్ట్ర నాయకురాలు ఎస్.సునీత, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య, గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్, బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర నాయకులుశ్రావణ్ కుమార్, పాల్గొన్నారు.

ఎస్పీఆర్ హిల్స్‌లో రోడ్డు స్థలం ఆక్రమణ

కరెంటు స్తంభాలను బాల్కనీ లోపలికి తీసుకుని ప్రమాదకరంగా ఇంటి నిర్మాణాలు

ప్రధాన రోడ్డును ఆక్రమించి రోడ్డుపై ఇసుక, కంకర, ఇటుక వ్యాపారం



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గం, రహమత్‌నగర్ డివిజన్ ఎస్పీఆర్ హిల్స్‌లోని, రెడ్ రోజ్ స్కూల్ వెనుక భాగంలో 50 గజాలకు పట్టా ఉండగా, మరో మూడు గజాలు రోడ్డును ఆక్రమించి, నాలుగు అంతస్తుల ఇల్లు నిర్మాణం చేస్తున్నారు. దీనిపై ఎస్పీఆర్ హిల్స్ బస్తీ అధ్యక్షుడు ఆనంద్‌కుమార్ గతంలో జీహెచ్ఎంసీ సర్కిల్19 అధికారులకు



ఫిర్యాదు చేశారు. అధికారులు కూడా ఒకసారి నోటీసు ఇచ్చారు. అయినా నిర్మాణాన్ని ఆపకుండా యదేచ్ఛగా కొనసాగిస్తున్నారు. రెండు రోజుల క్రితం ఆనంద కుమార్‌తో పాటు, రహమత్ నగర్ డివిజన్ అధ్యక్షుడు మన్సూర్, మాజీ అధ్యక్షుడు నాగరాజు, శ్రీనివాస్ మరో 10 మంది నాయకులు టౌన్ ప్లానింగ్ అధికారి ఏసీపీ శ్రీనివాస్‌ను కలిసి మరొకసారి ఫిర్యాదు చేశారు. ఎస్పీఆర్ హిల్స్ ప్రధాన రోడ్డుపై సగం రోడ్డు ఆక్రమించి గృహ నిర్మాణానికి కావాల్సిన ఇసుక, ఇటుక, కంకరను రాత్రి సమయంలో పెద్ద లారీల్లో భారీ ఎత్తున తరలించి కుప్పలుగా పోసి, రాత్రి పగలు టిప్పర్లు ఆటోలతో తరలిస్తున్నారు. ఆ రోడ్డుపై ద్విచక్ర వాహనాలపై వెళ్ళాలన్నా, కాలినడకన వెళ్లాలన్నా, వృద్ధులు అటు, ఇటు రోడ్డు దాటాలంటే ప్రాణభయంతో ప్రతిరోజూ ఇబ్బంది పడుతున్నారు. గతంలో రాత్రి సమయంలో టిప్పర్లు బ్రేకులు పడక ప్రమాదాలు జరిగిన ఘటనలు కూడా ఉన్నాయని అధికారికి వివరించారు .ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా రోడ్డును ఆక్రమించి వ్యాపారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఎస్పీఆర్ హిల్స్ నాయకులు టౌన్ ప్లానింగ్ అధికారికి ఫిర్యాదు చేశారు. స్పందించిన ఏసీపీ శ్రీనివాస్ వెంటనే ఎస్సార్ నగర్ ట్రాఫిక్ పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేసి అక్రమంగా తిరుగుతున్న టిప్పర్లను, ఆటోలను సీజ్ చేయిస్తామనీ, అక్కడ అమ్ముతున్న ఇసుక, కంకర, ఇటుకలను కూడా తరలిస్తామని నాయకులకు హామీనిచ్చారు. అక్రమ నిర్మాణాన్ని జూబ్లీహిల్స్ పోలీసులతో కలిసి కూల్చి వేస్తామని హామీనిచ్చారు.

కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలి

నిమ్స్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) అధ్యక్షులు ఎం.వెంకటేష్



నవతెలంగాణ-సిటీబ్యూరో

నిమ్స్‌లో సీనియారిటీ ప్రకారం కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని నిమ్స్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) అధ్యక్షులు ఎం.వెంకటేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం మధ్యాహ్నం నిర్వహించిన నిమ్స్ ఆస్పత్రి కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 6వ తేదీన లేబర్ కమిషనర్ కార్యాలయం వద్ద ధర్నా చేయాలనీ, 7 నుంచి నల్లబ్యాడ్జీలు ధరించి సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు వివిధ రూపాల్లో ఆందోళన చేయాలని నిర్ణయించినట్టు తెలిపారు. 2019 ఏప్రిల్ నుంచి పెరిగిన వీడీఏ అమలు చేయాలనీ, ఏరియర్స్ చెల్లించాలన్నారు. రిటైర్డ్ కార్మికులకు నిమ్స్‌లో ఉచితం వైద్యం అందించాలనీ, గ్రాడ్యుటీ ఇవ్వాలని కోరారు. 306 డ్రాఫ్ట్ జీవోను గెజిట్ చేసి కనీస వేతనం రూ.26వేలు ఇచ్చే విధంగా నిర్ణయించాలని చెప్పారు. కాంట్రాక్టు కార్మికులను ఎఫ్ కేటగిరి నుంచి డీ కేటగిరికి మార్చాలనీ, ఏడాది నిండిన కార్మికులకు 18 ఈఎల్, 12 సీఎల్, 12 పండుగ, జాతీయ సెలవులు ఇవ్వాలనీ, ఏడాదికి రెండు జతల డ్రెస్సులు, బూట్లు, మహిళలకు రెండు జతల చీరలు, జాకెట్లు, యాప్రాన్స్, బట్టలకు సంబంధించిన కుట్టుగూలి కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిమ్స్‌కు పర్మినెంట్ డైరెక్టర్‌ను నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఇ.నర్సింహ్మా, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

స్పిరులినాను ప్రారంభించిన ఆయుష్ డైరెక్టర్

మంచి ఆరోగ్య సంరక్షణకు ఆయుష్ ఉత్పత్తులు అవసరం

ప్రపంచానికి ఆయుష్ ఉత్పత్తుల పరిచయం అవసరం

తెలంగాణ ఆయుష్ డైరెక్టర్ ఎం.ప్రశాంతి

నవతెలంగాణ-అంబర్‌పేట



దేశంలోని అతిపెద్ద న్యూట్రాస్యూటికల్, ఆయుర్వేద ఉత్పత్తుల తయారీదారుల్లో ఒకటైన హైదరాబాద్ ఆధారిత లైఫ్‌స్పాన్ ప్రైవేట్ లిమిటెడ్‌ని ఆయుష్ డైరెక్టర్ ప్రశాంతి సందర్శించారు. లైఫ్‌స్పాన్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ నరేంద్ర రామ్ నంబుతో కలిసి శుక్రవారం స్పిరులినాను మార్కెట్‌లోకి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయుష్ డైరెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ లైఫ్‌స్పాన్ ప్రైవేట్ లిమిటెడ్ అత్యంత పరిశుభ్రమైన ఫ్యాక్టరీ వాతావరణం, పరిశుభ్రత, తమ ఉత్పత్తుల నాణ్యతా ప్రమాణాలను నిర్వహించి దేశంలోనే రోల్ మోడల్ కంపెనీగా నిలుస్తోందన్నారు. ఆయుష్ ఉత్పత్తుల ప్రాముఖ్యతను, నివారణ ఆరోగ్య సంరక్షణను ఈ ప్రపంచానికి పరిచయం చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఆరోగ్య సంరక్షణలో భారతదేశం ప్రపంచ అగ్రగామిగా ఉన్నందున, కొత్త ఆరోగ్య సంరక్షణ ఉత్పత్తులను ఆవిష్కరించడం, దేశాన్ని ప్రపంచ ఆరోగ్య సంరక్షణ శక్తిగా మార్చడం తమ కర్తవ్యం అని ఆమె నొక్కి చెప్పారు. నరేంద్ర రాం నంబుల మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం, ఆయుష్ డిపార్ట్‌మెంట్ లైసెన్స్‌లను మంజూరు చేయడంలో పూర్తి సహాయాన్ని అందించిందన్నారు. దీని కోసం తాము ఎల్లప్పుడూ విభాగానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు చెప్పారు. ఆయుష్ డిపార్ట్‌మెంట్ మద్దతుతో రెండేళ్ల కాలంలో తమ కంపెనీ 45కిపైగా ఆయుష్ ఫార్ములేషన్‌లను ప్రారంభించిందన్నారు.

ప్రభుత్వ విధానాలకు నిరసనగా అంబేద్కర్ విగ్రహానికి మెమొరాండం

నవతెలంగాణ-సిటీబ్యూరో



అంగనాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఐసీడీఎస్ రక్షణ అంగన్వాడీ ఉద్యోగుల హక్కుల సాధన కోసం తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ)రాష్ట్ర కమిటీ ఇచ్చిన రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా మూడో రోజు ముందు హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌కి మెమొరాండం ఇచ్చారు. ఈ సందర్భంగా సీఐటీయూ హైదరాబాద్ నగర కార్యదర్శి ఎం.వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వీటిని పరిష్కరించకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నాయన్నారు. నూతన విద్యా విధానం ద్వారా ఐసీడీస్ నిర్వీర్యం చేసి పేద ప్రజలతో పాటు అంగన్వాడీ ఉద్యోగుల ఉపాధికి నష్టం కలిగించే చర్యలు కేంద్ర ప్రభుత్వం చేస్తుందన్నారు. ఇలాంటి ప్రమాదకర నిర్ణయాలను రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించకపోవడం దుర్మార్గమన్నారు. ఉద్యోగులకు వేసవి సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులపై ఉన్నత అధికారుల వేధింపులు వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున అంగన్వాడీ ఉద్యోగులను సమీకరించి ఆందోళన పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నగర సహాయ కార్యదర్శి టి.మహేందర్, నాయకులు ఈశ్వరి, ప్రతిభ, జీవనేశ్వరి, అనురాధ, శ్రీదేవి, ఐలమ్మ నీరజ పాల్గొన్నారు.

దేశ సంపదను సృష్టించేవారు కార్మికులు

కార్మికులకు రాజ్యాధికారం అవసరం

మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్ర కుమార్

వర్కర్స్ పార్టీ అఫ్ ఇండియా ఆవిర్భావం

నవతెలంగాణ-హైదరాబాద్



కార్మికులు దేశ సంపదను సృష్టించేవారనీ, కార్మికవర్గ సమస్యలపై ప్రభుత్వాలు స్పందించడంలో పూర్తిగా విఫలమయ్యాయనీ, కార్మికులు సాధికారత సాధించాలంటే వారికి ఖచ్చితంగా రాజ్యాధికారం అవసరం అని మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్ పేర్కొన్నారు. కార్మికులు, రైతులు లేకుంటే ప్రపంచమే లేదనీ, కార్మికులు తమ శ్రమతో అభివృద్ధి అందిస్తే, రైతులు తమ శ్రమతో ప్రపంచానికి ఆహారాన్ని అందిస్తున్నారని తెలిపారు. బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం వర్కర్స్ పార్టీ అఫ్ ఇండియా ఆవిర్భావ మహాసభ పార్టీ ముఖ్య నిర్వాహకులు రాయబండి పాండురంగాచారి, మేకల శ్యామ్ సుందర్ అధ్యక్షతన జరిగాయి. ఈ కార్యక్రమానికి జస్టిస్ బి.చంద్ర కుమార్ ముఖ్య అతిథిగా, ప్రొ.ఖాసీం, రాజ్యాంగ పరిరక్షణ వేదిక కన్వీనర్ వేల్పూరి కామేశ్వర రావు గౌరవ అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జస్టిస్ చంద్ర కుమార్ వర్కర్స్ పార్టీ అఫ్ ఇండియా పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. కార్మికుడు లేకుండా ఈ ప్రపంచంలో ఏపనీ జరగదన్నారు. వారి రాజకీయ సాధికారతకు, సంక్షేమ ఫలాలను అందుకునేందుకు వర్కర్స్ పార్టీ అఫ్ ఇండియా ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు. నేడు దేశంలో విద్య, వైద్యం పూర్తిగా వాణిజ్యపరం అయ్యాయనీ, ప్రభుత్వాల కార్పొరేట్ అనుకూల విధానాల వల్ల సామాన్య ప్రజలకు విద్య, వైద్యం అందని ద్రాక్షలా మిగిలిపోయాయని చెప్పారు. చాలా దేశాల్లో ప్రభుత్వాలు ఉచితంగా విద్య, వైద్య సౌకర్యాలు అందిస్తున్నట్టు చెప్పారు. మన పాలకులు ప్రభుత్వ హాస్పిటల్స్‌ను బలహీన పరుస్తూ, ప్రభుత్వ విద్యా సంస్థలను మూసివేస్తున్నారన్నారు. దళితులు, ఆదివాసీల అభివృద్ధి కోసం డా. బీ.ఆర్. అంబేద్కర్ విద్య, ఉద్యోగాల్లో రేజర్వేషన్లను కల్పించారనీ, నేడు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విశ్వవిద్యాలయాలను ప్రైవేట్ పరం చేయడం వల్ల వారు విద్యలో రేజర్వేషన్లను, ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్లకు అమ్ముకోవడంతో వారు ఉద్యోగాల్లో రేజర్వేషన్లను కోల్పోతున్నారని చెప్పారు. ఒక వైపు కార్పొరేట్లు కాంట్రాక్టు లేబర్ పేరుతో కార్మికుల శ్రమను దోచుకుంటుంటే, మరోవైపు నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నా మోడీ ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు. రాజకీయ పెట్టుబడిదారునిగా మారి ప్రధాని మోడీ అదానీ, అంబానీ లాంటి బడా కార్పొరేట్ల అభివృద్ధికే పాటుపడుతున్నారన్నారు. ప్రజల అభివృద్ధి కోసం ఏమీ చేయడం లేదన్నారు. జీవితం, రాజకీయాలు రెండూ మనిషికి ముడిపడి ఉన్నాయనీ, నిస్వార్థ, నీతి, నిజాయతీ గల ప్రజాప్రతినిధిని ఎన్నుకుంటే అతను ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తాడని తెలిపారు. ప్రొ.ఖాసీం మాట్లాడుతూ కేవలం లాభార్జనే ధ్యేయమైన ఆర్థిక వ్యవస్థ రెండు రాజకీయ ప్రజాస్వామిక సూత్రాలకు విఘాతం కలిగిస్తున్నాయన్నారు. అంబేద్కర్ అందరూ సమానులేననీ, అందరికీ సమాన హక్కులు, అవకాశాలు ఉండాలని చెప్పారనీ, వాటి సాధనకు కృషి చేశారని తెలిపారు. అణగారిన వర్గాలు ముఖ్యంగా కార్మిక వర్గాలు ఆర్థిక, సామాజిక దోపిడీకి గురవుతుండటం ఆందోళన కలిగించే విషయమన్నారు. కార్మికుల ప్రయోజనాల పరిరక్షణకు, హక్కులు, సామజిక భద్రత సాధించడం కోసం స్థాపించిన వర్కర్స్ పార్టీ అఫ్ ఇండియా నిర్వాహకులను అయన అభినందించారు. రాయబండి పాండురంగాచారి, మేకల శ్యామ్ సుందర్ మాట్లాడుతూ దేశంలో దాదాపు 85 శాతం బహుజనులైన కార్మికులు, కర్షకులు ఉన్నారనీ, వారే దేశ సంపదను సృష్టించే కర్తలనీ, దేశంలో సామాజిక న్యాయం, సమగ్రాభివృద్ధి చెందాలంటే మెజారిటీగా ఉన్న ప్రజల జీవన ప్రమాణాలు పెరగకుండా అభివృద్ధి సాధ్యం కాదని తెలిపారు. శ్రమ చేసే కార్మికులు, అన్నం పెట్టె రైతన్నల అభివృద్ధికి సాకారం, రాజ్యాధికారంలో భాగస్వామ్యం చేయడం కోసం వర్కర్స్ పార్టీ అఫ్ ఇండియాను స్థాపించామనీ, త్వరలో దేశమంతటా విస్తరిస్తామని తెలిపారు. రాబోయే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో పోటీ చేస్తామని వారు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు సింహాద్రి సోమేశ్వర్ రావు, చుక్కల కళావతి, సైదా నాయక్ శిర్లవంచ కృష్ణమాచారి పాల్గొన్నారు.

నూతన రాష్ట్ర సమితి ఏకగ్రీవ ఎన్నిక

వర్కర్స్ పార్టీ అఫ్ ఇండియా అధ్యక్షులుగా రాయబండి పాండురంగాచారి,ఉపాధ్యక్షులుగా నల్ల జగన్, లక్షణ చారి, ప్రధాన కార్యదర్శిగా మేకల శ్యామ్ సుందర్, సహాయ కార్యదర్శులుగా కె.వెంకట్ స్వామి, చుక్కల కళావతి, కోశాధికారిగా కాసోజు నరసమ్మ, సహాయ కోశాధికారిగా కె.కవితతోపాటు 9 మంది రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, 61 మంది రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు.

సీఎం కేసీఆర్‌కు ఎమ్మెల్యే కాలేరు కృతజ్ఞతలు

నవతెలంగాణ-అంబర్‌పేట



హైదరాబాద్‌లో స్థిర నివాసం ఏర్పరుచుకుని దశాబ్దాలుగా జీవిస్తున్న ఇతర రాష్ట్రాల, ప్రాంతాల వారి సాహిత్య, సంస్కృతీ సాంప్రదాయాలను రాష్ట్ర ప్రభుత్వం గౌరవిస్తుందనీ, వివిధ వర్గాలతో గంగా జమునా తెహజీబ్‌కు ప్రతీకగా కొనసాగుతున్న హైదరాబాద్ జీవన విధానాన్ని నిలుపుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి కొనసాగుతూనే ఉంటుందని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. కన్నడిగుల కోసం హైదరాబాద్‌లో గల సాహిత్య వేదికను పునరుద్ధరించాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారు. హైదరాబాద్‌తోపాటు రాష్ట్ర వ్యాప్తంగా నివసిస్తున్న కర్నాటక వాసులు, అంబర్ పేట నియోజకవర్గ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ విజ్ఞప్తి మేరకు సీఎం ఈ నిర్ణయం తీసుకున్నారు. కాచిగూడలో గల 'కర్నాటక సాహిత్య మందిర' పునర్నిర్మాణం కోసం రూ. 5 కోట్లను సీఎం మంజూరు చేశారు. ఈ దిశగా చర్యలు చేపట్టాలని స్థానిక ఎమ్మెల్యేను అధికారులను సీఎం కేసీఆర్ ఆదేశించారు. సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు కమ్యునిటీ అవసరాల కోసం వినియోగించుకునే విధంగా మౌలిక వసతులను ఏర్పాటు చేసి ఆడిటోరియాన్ని తీర్చిదిద్దాలని ఎమ్మెల్యేకు సూచించారు. తమ విజ్ఞప్తి మేరకు రూ.5 కోట్లను మంజూరు చేసినందుకు సీఎం కేసీఆర్‌కు ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ శుక్రవారం ప్రగతి భవన్‌లో కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-అంబర్‌పేట



సేవా యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు రచ్చ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం అంబర్‌పేట ఎస్సై శైలజ ప్రారంభించి మాట్లాడారు. అనంతరం ఆమె స్థానికులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు శంకర్, రాజేష్, సంతోష్, దామోదర్, ప్రభాకర్, సతేంద్ర, టింకు, శ్రీనివాస్, వసి, జయశంకర్, రవి, శ్రీకాంత్, చిన్నా, తదితరులు పాల్గొన్నారు.

పెంచిన సిలిండర్ ధరలను వెంటనే తగ్గించాలి



నవతెలంగాణ-అంబర్‌పేట

కేంద్రం పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అంబర్ పేట నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి నల్లకుంట ఫీవర్ హాస్పిటల్ చౌరస్తా వద్ద పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్, అంబర్‌పేట నియోజకవర్గంలోని ఐదు డివిజన్ల బీఆర్ఎస్ అధ్యక్షులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

సుల్తాన్‌బజార్ : కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్



ధరలు తగ్గించాలని కోరుతూ దారు సలాం చౌరస్తా వద్ద ఆందోళన చేస్తున్న గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులు ప్రేమ్ సింగ్ రాథోడ్. ఉద్యమ నాయకుడు ఆర్ వి మహేందర్ కుమార్. శ్రీనివాస్ గౌడ్, శాంతి దేవి, ఆలా పురుషోత్తం, ఆర్ ఏ వినోద్ కుమార్, శేఖర్ చారి, పెద్ద ఎత్తున నాయకులు తదితరులు పాల్గొన్నారు

సుల్తాన్‌బజార్ : కేంద్ర ప్రభుత్వ వంట గ్యాస్ సిలిండర్ ధర పెంపుపై గోషామహల్ నియోజకవర్గంలోని మోజాహిం మార్కెట్ చౌరస్తా వద్ద వంట వార్పు నిర్వహించి నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు ఆశిష్ కుమార్ యాదవ్, మీసాల క్రాంతి తదితరులు.

బంజారాహిల్స్ : కేంద్ర ప్రభుత్వ విధానాలతో ప్రజలు మళ్ళీ కట్టెల పొయ్యి వాడే పరిస్థితి ఏర్పడిందని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. ఎమ్మెల్యేతోపాటు కార్పొరేటర్లు శుక్రవారం నియోజకవర్గంలోని వివిధ డివిజన్ల పరిధిలోని ప్రధాన రహదారులు ప్రాంతాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. సోమాజిగూడ కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్ కట్టెల పొయ్యితో వంటవార్పు ద్వారా నిరసన తెలిపారు. వెంకటేశ్వర డివిజన్ కేబీఆర్ పార్కు చౌరస్తాలో స్థానిక కార్పొరేటర్



మన్నె కవిత చేపట్టిన ధర్నాలో ప్రధాని మోడీ దిష్టి బొమ్మను దహనం చేశారు. జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ సైతం మహనీయుల విగ్రహం వద్ద గ్యాస్ సిలిండర్లు కట్టెల పొయ్యి చేత పట్టుకొని నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, మహిళలు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పలు అభివృద్ధి పనులు ప్రారంభం



నవతెలంగాణ-అంబర్‌పేట

గోల్నాక డివిజన్ మారుతినగర్‌లో రూ.12 లక్షలతో నూతనంగా నిర్మించనున్న డ్రయినేజీ పైప్ లైన్ నిర్మాణ పనులకు శుక్రవారం అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్ గౌడ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలనీ వాసులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మారుతినగర్‌లో చేపట్టాల్సిన ఇతర అభివృద్ధి పనుల గురించి అధికారులు, నాయకులతో చర్చించారు ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ డీఈ దుర్గాప్రసాద్, వర్క్ ఇన్‌స్పెక్టర్ మనోహర్, సూపర్‌వైజర్ తిరుపతి, వాటర్ వర్క్స్ మేనేజర్ రోహిత్, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ సంతోష్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ వన్యప్రాణి సంరక్షణ దినోత్సవం



నవతెలంగాణ-ఓయూ

"ఇద్దరూ మారితేచాలు " అనే నినాదంతో సోదరులు ఇద్దరు, ఇస్లావత్ వెంకన్న, రాజీవ్‌ల ఆధ్వర్యంలో గురువారం వన్యప్రాణి సంరక్షణ దినోత్సవం సదర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ లైబ్రరీ ఎదురుగా ఉన్న చెట్లలో మూడు నీటి తొట్టిలను, పక్షులు, పిట్టలు, పావురాలు, జాతీయ పక్షి నెమలిల కోసం ఆహార ధాన్యాలను సమకూర్చారు. ఈ సందర్భంగా ఓయూ లైబ్రరీ కాంట్రాక్ట్ ఉద్యోగి ఈ వెంకన్న మాట్లాడుతూ ఈ ఏడాది ఎండలు బాగా ముదురుతున్నందున నీరు లేక కొన్ని వేల రకరకాల పక్షులు వన్యప్రాణులు అంతరించి పోకుండా కాపాడటం ప్రతి పౌరుడు తెలుసుకోవాల్సిన సామాజిక బాధ్యత ఉందనీ, వీటి సంరక్షణకు అందరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో భాస్కర్, వీరబాబు, ధర్మతేజ, నాగరాజు, కోటేశ్వరరావు, సైదులు, దినేష్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

నెహ్రూ జూలాజికల్ పార్కులో..



నెహ్రూ జూలాజికల్ పార్కులో ప్రపంచ వన్యప్రాణి దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘటనాత్మకంగా వన్యప్రాణులపై సందర్శించే పాఠశాల పిల్లలు, సాధారణ సందర్శకు బయోస్కోప్ హాల్‌లో లఘు చిత్రాన్ని ప్రదర్శించారు. ప్రత్యేకంగా పాముల, జంతువుల విలువను వన్యప్రాణుల్లో వాటి పాత్రను పెంచడానికి పాముల ప్రదర్శనతో అవగాహన కల్పించారు. జూ జీవశాస్త్రవేత్త, ఈఓ, పీఆర్ఓలు జంతు సంరక్షకులు కూడా పాము కాటుకు గురైనప్పుడు తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై సందర్శకులకు వివరించారు. జూ క్యూరేటర్ ఎస్.రాజశేఖర్ మాట్లాడుతూ సందర్శకులకు మరింత అవగాహన కల్పించేందుకు నెహ్రూ జూలాజికల్ పార్కు సందర్శకులకు వారి వారి పర్యావరణ దినోత్సవాల సందర్భంగా అన్ని అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. షార్ట్ ఫిల్మ్, పాముల అవగాహన ప్రదర్శనను చూసిన సందర్శకులందరూ విద్యా కార్యక్రమాలను నిర్వహిస్తున్న జూ యాజమాన్యాన్ని అభినందించారు.

సమస్యలను పరిష్కరించాలని వినతి



నవతెలంగాణ-ఓయూ

మారేడుపల్లి జలమండలి కార్యాలయంలో జనరల్ మేనేజర్ పీవీ.రమణారెడ్డి, డీజీఎం కృష్ణకు గురువారం టీడీపీ సికింద్రాబాద్ నియోజకవర్గం ఇన్‌చార్జి వల్లారపు శ్రీనివాస్ కలిసి బౌద్ధనగర్ డివిజన్‌లోని అంబానగర్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీరు, డ్రైయినేజీ సమస్యలపై 2 వినతిపత్రాలు అందజేశారు. తక్షణం ఈ సమస్యలపై స్పందించి తగిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వల్లారపు శ్రీనివాస్ మాట్లడుతూ ఈ సమస్యలపై బస్తీవాసులు రెండేండ్లుగా పోరాడుతున్నారని జీఎం దృష్టికి తీసుకువెళ్లినట్టు చెప్పారు. జీఎం సానుకూలంగా స్పందించారనీ, తక్షణం ఈ సమస్యలను పరిష్కరిస్తామని హామీనిచ్చారని వల్లారపు శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ ప్రియాంక, బస్తీవాసులు, టీడీపీ నాయకులు మంద వెంకటస్వామి, శ్రీశైలం మంద మురళి పాల్గొన్నారు.

వజ్రాభరణాల ప్రదర్శన



నవతెలంగాణ-బంజారాహిల్స్

మహిళలు కోరుకునే విభిన్నమైన లేటెస్ట్ ఆభరణాలను, వజ్రాలను నగరవాసులకు అందించేందుకు త్రిధా పేరుతో ఆభరణాల ప్రదర్శనను శుక్రవారం ఏర్పాటు చేశారు. టాలీవుడ్ హీరోయిన్ గజల్ సోమయ ఈ ఆభరణాల ప్రదర్శనను ప్రారంభించి సందడి చేశారు. దేశంలోని ప్రముఖ ఆభరణాల తయారీ సంస్థల్లో ఒకటైన సునీతా జ్యువెల్స్ ప్రయివేటు లిమిటెడ్ సంస్థకు చెందిన త్రిదాలో విభిన్నమైన వజ్రాలు, బంగారం, రత్నాలు, ప్లాటినం తదితర ఆభరణాలు అందుబాటులోకి తీసుకొచ్చామని సంస్థ నిర్వాహకురాలు కబ్యా బగారియా తెలిపారు. రెడీమేడ్ ఆభరణాలతోపాటు వినియోగదారులు కోరుకున్న రీతిలో డిజైన్లను తయారు చేసి అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగరంలోని పలువురు మోడల్స్ పాల్గొని వజ్రాభరణాలు ధరించి సందడి చేశారు.

5న అసిస్టెంట్ ఇంజినీర్ పరీక్ష

జిల్లావ్యాప్తంగా 41 కేంద్రాలు ఏర్పాటు
హాజరుకానున్న 19,724 మంది అభ్యర్థులు
సజావుగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి
జిల్లా రెవెన్యూ అధికారి సూర్యలత



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) ఆధ్వర్యంలో అసిస్టెంట్ ఇంజినీర్ పోస్టులకుగాను (ఓఎంఆర్ బేస్డ్) ఈనెల 5వ తేదీన జరుగనున్న రాత పరీక్ష సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా రెవెన్యూ అధికారి సూర్యలత తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మీటింగ్ హాల్‌లో సంబంధిత శాఖల అధికారులతో కలిసి పరీక్షపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ జిల్లాలో 41 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. 19,724 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారన్నారు. ఈ పరీక్షకు చీఫ్ సూపరిటెండెంట్లను, లైజన్ ఆఫీసర్లను, రూట్, అసిస్టెంట్ లైజన్ ఆఫీసర్లను నియమించామని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో ఎలక్ట్రిసిటీ, టాయిలెట్లు, తాగునీరు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి అంతరాయం లేకుండా ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోనికి ఉదయం సెషన్ వారిని 9.45గంటలకు, మధ్యాహ్నం సెషన్ వారిని 2.15గంటలలోపు మాత్రమే అనుమతిస్తామన్నారు. ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చినా అనుమతించమన్నారు. అభ్యర్థులు హాల్ టికెట్‌తో పాటు ఒరిజినల్ ఐడీ ప్రూఫ్ వెంట తెచ్చుకోవాలని చెప్పారు. ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించమన్నారు. వైద్యశాఖ వారు 108 సర్వీసులను అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా లా ఆఫీసర్ సంగీత, ఎస్‌డీసీఎల్ పి.సంతోషి, టీఎస్‌పీఎస్సీ శ్రీదేవి, చీఫ్ సూపరిటెండెంట్లు, లైజన్ ఆఫీసర్లు, డీసీపీ బాబు రావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా అభివృద్ధి చేస్తున్నాం

కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద
కైలాష్ హిల్స్, షిర్డీ హిల్స్‌ల్లో పర్యటన



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని పార్టీలకతీతంగా అన్ని వర్గాల ప్రజల సహాయ సహకారాలతో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. "ప్రగతి యాత్ర" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గాజులరామారం డివిజన్ పరిధిలోని కైలాష్ హిల్స్, షిర్డీ హిల్స్ కాలనీల్లో స్థానికులతో కలిసి పాదయాత్ర చేశారు. ఆయా కాలనీల్లో పెండింగ్‌లో ఉన్న పనులను, చేపట్టాల్సిన పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. మంజూరైన నిధులతో వాటిని త్వరలోనే పూర్తి చేయిస్తానని హామీనిచ్చారు. గతంలో ఏ పార్టీ నాయకులు ఈ ప్రాంతాలను పట్టించుకోలేదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 8 ఏండ్ల కాలంలో నెరవేర్చామని తెలిపారు. కాలనీల్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయించి పనులు చేపడుతున్న నేపథ్యంలో ఆయా కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, మూసాఖాన్, ఇబ్రహీం, సాయి బాబా, దిలీప్, తిరుపతి, మహేష్, ఇమ్రాన్ బైగ్, నాగ భూషణం, చిన్నా చౌదరి, చెట్ల వెంకటేష్, అక్బర్, నవీన్, కాలనీల అధ్యక్షులు యాదయ్య యాదవ్, మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ టీచర్లకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి



నవతెలంగాణ-బాలానగర్

బాలానగర్ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్తంగా 2 రోజులుగా సమ్మె చేస్తున్నారు. శుక్రవారం 3వ రోజు కలెక్టరేట్‌కు అంగన్వాడీ టీచర్లు బయలుదేరారు. ఈ సందర్భంగా సీఐటీయూ మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ మాట్లాడుతూ 3 రోజులుగా అంగన్వాడీ టీచర్లు చట్టపరమైన హక్కుల కోసం సమ్మె చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు సరికాదన్నారు. వెంటనే అంగన్వాడీ టీచర్ల సమస్యలను పరిష్కరించాలన్నారు. అంగన్వాడీ టీచర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలనీ, కనీసవేతనాలు రూ.26వేలు ఇవ్వాలనీ, హెల్త్ కార్డులను మంజూరు చేస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను టీచర్లుకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ అండ్ హెల్పర్స్ వసంత, జైతున్, స్రవంతి, సంగీత, రమాదేవి, స్వప్న, యమున, రజిత, తదితరులు పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని మల్లంపేట కేవీఆర్ వ్యాలీలో గోపీచౌదరి, బాచుపల్లిలోని బొల్లారం నివాసులు, భాస్కర్‌రెడ్డి నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. నవతెలంగాణ-దుండిగల్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 7వ డివిజన్ 191 ఎన్టీఆర్ నగర్ కాలనీ వాసులు దినేష్ గుప్త నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 7వ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు మంజునాథ్, ఎన్టీఆర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి, కాలనీ వాసులు రాజేష్, జితేందర్, పూర్ణ, దినేష్, ఉపేందర్, శేఖర్ చిన్ను, సతీష్, తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-దుండిగల్

నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో యూత్ కాంక్లేవ్



నవతెలంగాణ-దుండిగల్

మైసమ్మగూడలోని నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం యువజన సమ్మేళనం పేరుతో యూత్ కాంక్లేవ్ విద్యార్థులకు రెండు రోజులపాటు క్రీడల పోటీలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఓరిస్ సంస్థ నిర్వహణ అధికారి శ్రీ నకుల్ చందన్, గౌరవ అతిథిగా జేఎన్టీయూహెచ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ హెడ్ ప్రొ.ఎన్ఎస్ దిలీప్ హాజరై మాట్లాడారు. యువతలో క్రీడలు ఆత్మవిశ్వాసం, పోటీ తత్వంతోపాటు మానసికోల్లాసాన్ని పెంపొందిస్తాయన్నారు. ప్రతి పాఠశాల, కళాశాలలో ఒక పిరియడ్ క్రీడలకు కేటాయించాలనీ, తద్వారా యువతలో శారీరక దృఢత్వం, ఆత్మస్థైర్యం పెంపొందితుందన్నారు. ఇలాంటి యూత్ కంక్లూవ్ పోటీలు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో పోటీతత్వం పెంపొంది, అన్ని రంగాల్లో రాణించాలన్న తపన పెంపొందుతుందన్నారు. ఈ పోటీలకు పలు కళాశాల నుంచి విద్యార్థులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జె.నర్సింహారెడ్డి, కార్యదర్శి జె.త్రిశూల్ రెడ్డి, కోశాధికారి జె.త్రిలోక్ రెడ్డి, డైరెక్టర్ డా.ఏ.మోహన్ బాబు, కళాశాల ప్రిన్సిపల్ డా.ఆర్.లోకనాథం, స్టూడెంట్ అఫైర్స్ డీన్. టి యల్.రామదాస్, కన్వీనర్లుగా లక్ష్మి, సౌమ్య. వివిధ విభాగాధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వీధి కుక్కల పట్ల అప్రమత్తంగా ఉండాలి



నవతెలంగాణ-బాలానగర్

వీధి కుక్కల ప్రమాదాల నివారణకు ప్రజలకు జీహెచ్ఎంసీ క్షేత్రస్థాయిలో అవగాహనా కార్యక్రమాలు చేపట్టిందని కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం బాలానగర్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వీధి కుక్కల పట్ల ప్రజలు ముఖ్యంగా విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలన్నారు. వాటి పట్ల ప్రవర్తించాల్సిన తీరుపై పలు సూచనలు చేశారు. స్లమ్ ఏరియాలు, రెసిడెన్షియల్, పాఠశాలల ప్రదేశాల్లో జీహెచ్ఎంసీ సిబ్బందితో అవగాహన కల్పించారు. విద్యార్థులు కుక్కలను చూసి భయపడవద్దనీ, గుంపులుగా ఉన్న కుక్కలపై రాళ్లు, కర్రలు వంటివి వేయవద్దనీ, కుక్కలు దగ్గరగా ఉన్న సమయంలో వేగంగా నడవడం, పరిగెత్తడం చేయవద్దన్నారు. అలా చేస్తే వెంట పడతాయని తెలిపారు. కుక్కలు అరుస్తూ దగ్గరకు వచ్చే సమయాల్లో అలాగే నిలబడాలని సూచించారు. వీధి కుక్కల నివారణ చర్యలో భాగంగా కుక్కలను తీసుకెళ్లి పిల్లలు పుట్టకుండా ఆపరేషన్, రేబిస్ టీకా వేయించి వదిలిపెడుతున్నట్టు తెలిపారు. వేసవి కాలంలో కుక్కలు డీహైడ్రేషన్ వల్ల వింతగా ప్రవర్తిస్తాయనీ, వాటికి తాగు నీటిని, ఆహారాన్ని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ వెటర్నరీ విభాగం డిప్యూటీ డైరెక్టర్ సుకునందరెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ కాంత్ రెడ్డి, ఎస్ఆర్పీ నాగేశ్వర్ నాయక్, ఎస్ఎఫ్ఏ ప్రకాష్, భోళాశంకర్, నాగరాజ్ పాఠశాల ఉపాధ్యాయులతోపాటు బీఆర్ఎస్ నాయకులు దేవులపల్లి కృష్ణమూర్తి, ఆదిమూల నగేష్, బాజని నాగేందర్ గౌడ్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



రాజరాజేశ్వరి ఆలయ బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కేపీహెచ్‌బీ డివిజన్ పరిధిలోని భగత్సింగ్నగర్లో గల శ్రీ రాజరాజేశ్వరి ఆలయ బ్రహ్మోత్సవాలు శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, అసోసియేషన్ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు' పేదలకు వరం



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'కంటి వెలుగు' కార్యక్రమం పేద ప్రజలకు వరమనీ, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని బ్రైట్ కాన్సెప్ట్ స్కూల్ చైర్మన్, కరెస్పాండెంట్ వినోద్ కుమార్ జాదవ్ కోరారు. రంగారెడ్డి నగర్ డివిజన్ రంగారెడ్డి నగర్ ప్రాంతంలో గల బ్రైట్ కాన్సెప్ట్ స్కూల్లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని డివిజన్ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి జి.సుధాకర్, స్థానిక నాయకులు బాలరాజ్ కురుమ, నరసింహ ముదిరాజ్, బీఆర్ఎస్ డివిజన్ మాజీ అధ్యక్షులు గౌసుద్దీన్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు, కర్షకులు, పేద ప్రజల నివాసిత ప్రాంతాల్లో ఇలాంటి కార్యక్రమం ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. పేద ప్రజల కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వారి జీవితాల్లో వెలుగును నింపుతుందన్నారు. కంటి పరీక్షలు చేయించుకుని అవసరమున్న వారికి ఉచితంగా కండ్ల జోళ్ళు పంపిణీ చేస్తున్నట్టు వారు తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, పాఠ శాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పేదల జీవితాలను చెలగాటమాడుతున్న మోడీ సర్కార్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కార్పొరేట్ సంస్థలను దత్తత తీసుకుని దేశంలోని పేద, మధ్యతరగతి ప్రజల జీవితాలతో ప్రధాని మోడీ చెలగాటమాడుతున్నాడని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలను పెంచడాన్ని నిరసిస్తూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఐడీపీఎల్ చౌరస్తాలో పార్టీ శ్రేణులు నిర్వహించిన ధర్నాలో రాష్ట్ర నాయకులు కేఎం.ప్రతాప్‌తో కలిసి పాల్గొన్నారు. ముందుగా కేంద్ర ప్రభుత్వం దిష్టి బొమ్మను దహనం చేశారు. మోడీ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజలతో చెలగాటమాడే ఈ ప్రభుత్వానికి పుట్టగతులుండవు అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు విజయశేఖర్ గౌడ్, రావుల శేషగిరి, రషీదా బేగం, డివిజన్ల అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, విజయ రామ్ రెడ్డి, బీఆర్ఎస్ నియోజకవర్గ యూత్ నాయకులు కొలుకుల జైహింద్, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

ప్రసన్నాంజనేయ స్వామి ధ్వజస్థంభ ప్రతిష్ట



నవతెలంగాణ-దుండిగల్

దుండిగల్ మున్సిపాల్టీలోని గాగిల్లాపుర్ పరిధిలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ధ్వజస్థంభ ప్రతిష్ట మహోత్సవంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగరాజ్ యాదవ్, కౌన్సిలర్లు కుంటి అరుణ నాగరాజు, నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, దుండిగల్ మున్సిపాల్టీ బీఆర్ఎస్ అధ్యక్షులు సంజీవ రెడ్డి, రైతు సమన్వయ మండల అధ్యక్షులు గోపాల్ రెడ్డి, 125వ డివిజన్ అధ్యక్షులు విజయ్ రామ్‌రెడ్డి, సీనియర్ నాయకులు పోలీస్ గోవింద్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, నవీన్, కుమ్మరిమల్లేష్, నర్సింహాగౌడ్ పాల్గొన్నారు.


ధ్వజస్తంభ ప్రతిష్టాపనలో ఎమ్మెల్యే

గాగిల్లాపూర్‌లో ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవంలో శుక్రవారం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీవివేకానంద పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ధ్వజస్థంభ ప్రతిష్ట మహోత్సవంలో శంభీపూర్ క్రిష్ణ

గాగిల్లాపుర్‌లో శుక్రవారం శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ధ్వజస్థంభ ప్రతిష్ట మహోత్సవంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కుంటి అరుణ నాగరాజు, శంకర్ నాయక్, మాదాస్ వెంకటేష్, దుండిగల్ మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షులు సంజీవ రెడ్డి, రైతు సమన్వయ మండల అధ్యక్షులు గోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ బాలరాజు, నర్సింహ గౌడ్, 27వ వార్డు ప్రెసిడెంట్ అమర్ సింగ్, నాయకులు రవీందర్‌నాయక్, చెవిటి మురళి, నర్సింగ్, గుడిసె ఈశ్వర్, జ్ఞానేశ్వర్, కుమార్ నాయక్, రాకేష్, వినోద్, గిరి, ప్రభు, శివ, అజయ్, శ్రీను, పాల్గొన్నారు.





కేపీహెచ్‌బీలో నూతన పోలీస్ స్టేషన్



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అత్యధిక సదుపాయాలతో నూతన పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేయనున్నట్లు కేపీహెచ్‌బీ డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాస్ రావు అన్నారు. శుక్రవారం కేపీహెచ్‌బీ డివిజన్‌లోని 6వ ఫేజ్‌లో గల మోడ్ మార్కెట్‌లో తాత్కాలిక పోలీస్ స్టేషన్ కోసం ఆయనతో పాటు ఏసీపీ చంద్రశేఖర రావు, సీఐ కిషన్ ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేపీహెచ్‌బీలో నూతన పోలీస్ స్టేషన్ నిర్మిస్తున్నామన్నారు. తాత్కాలిక పోలీస్ స్టేషన్ కోసం ఈ ప్రాంతాన్ని పరిశీలించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ ఆనంద్, ఏఈ సాయి ప్రసాద్, డివిజన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

తెలంగాణ ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షులు పుట్టి యాదగిరి ముదిరాజ్



నవతెలంగాణ-అంబర్ పేట్

రాష్ట్రంలోని ముదిరాజ్‌లు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ముదిరాజ్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టి యాదగిరి ముదిరాజ్ డిమాండ్ చేశారు. శుక్రవారం అంబర్ పేట్ లోని సంఘం రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం తమ ముదిరాజ్ సామాజిక వర్గాన్ని విస్మరిస్తుందని, రాష్ట్రంలోని ముదిరాజ్ సంఘాలన్ని మహా కూటమిగా ఏర్పడి ముదిరాజ్ సంఘాలు సంఘటితమై తమ సమస్యల సాధనకు ఐక్యంగా ఉద్యమించాలని సూచించారు. రాష్ట్రంలో 14 శాతం పైన ఉన్న ముదిరాజ్‌లు ఆర్థిక, రాజకీయ, విద్యా, ఉద్యోగ, సామాజిక రంగాల్లో అత్యంత వెనుకబడి ఉన్నారని ఆరోపించారు.తమ కులాన్ని బిసి 'డి' నుండి బిసి 'ఏ' గ్రూప్ కు ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా మార్చాలని ప్రభుత్వాన్ని కోరారు. తమ సమస్యలను పరిష్కరించని యెడల త్వరలో ముదిరాజ్ పేరున ఒక రాజకీయ పార్టీని నెలకొల్పుతామని హెచ్చరించారు.త్వరలో అన్ని జిల్లాలకు ఇంచార్జ్ లను నియమించి, నియోజక వర్గాల వారీగా పాదయాత్ర నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో సంఘం సలహాదారులు శ్రీనివాస్ ముదిరాజ్, తూర్పు రామచందర్ ముదిరాజ్, కార్యనిర్వాహక అధ్యక్షులు చింతల నవీన్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు అంజయ్య ముదిరాజ్, భూమా సాయన్న ముదిరాజ్, పోగుల భూమన్న ముదిరాజ్, బోయిని నాగరాజు ముదిరాజ్, కార్యదర్శులు కొమ్ముల వెంకట్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

స్పిన్ వ్యూహం బెడిసికొట్టింది!. జామ్తా, కోట్లలో మూడు రోజుల్లో ఆసీస్‌పై గెలుపొందిన టీమ్ ఇండియా.. హోల్కర్‌లో మూడు రోజుల్లో ఆసీస్‌కు మ్యాచ్‌ను అప్పజెప్పింది. 76 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని కంగారూలు అలవోకగా ఛేదించారు. 9 వికెట్ల తేడాతో ఇండోర్ టెస్టులో విజయం సాధించారు. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో 1-2తో ఆసీస్ బోణీ కొట్టింది. ఈ విజయంతో ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్లోనూ ఆస్ట్రేలియా బెర్త్ ఖరారు చేసుకుంది.



రివర్స్ పంచ్!

- మూడో టెస్టులో ఆసీస్ విజయం
- స్పిన్ పిచ్‌పై భారత్‌కు ఎదురుదెబ్బ
- సిరీస్‌లో 2-1తో తగ్గిన ఆధిక్యం

నవతెలంగాణ-ఇండోర్

మాయ లేదు. మ్యాజిక్ లేదు. రవీంద్రజాలం జాడలేదు. అశ్విన్ అద్భుతాలు అసలే లేవు. 76 పరుగులు స్వల్ప లక్ష్యాన్ని ఆస్ట్రేలియా 18.5 ఓవర్లలో ఛేదించింది. ఓపెనర్ ట్రావిశ్ హెడ్ (49 నాటౌట్, 53 బంతుల్లో 6 ఫోర్లు,1 సిక్స్), మార్నస్ లబుషేన్ (28 నాటౌట్, 58 బంతుల్లో 6 ఫోర్లు) రెండో వికెట్‌కు 78 పరుగుల అజేయ భాగస్వామ్య నెలకొల్పారు. ఆస్ట్రేలియాకు 9 వికెట్ల తేడాతో ఘన విజయాన్ని కట్టబెట్టారు. భారత బౌలర్లలో అశ్విన్ (1/44) ఒక్కడే వికెట్ పడగొట్టాడు. స్పిన్ ట్రాక్‌పై భారత్‌ను 3/35, 8/64 ప్రదర్శనతో వణికించిన ఆసీస్ స్పిన్నర్ నాథన్ లయాన్ 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు అందుకున్నాడు. ఇండోర్ టెస్టులో విజయంతో బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో ఆస్ట్రేలియా 1-2తో భారత్ ఆధిక్యాన్ని కుదించింది. సిరీస్‌ను సొంతం చేసుకునే అవకాశం చేజారినా.. కనీసం సమం చేసుకునే ఆశలు సజీవంగా నిలుపుకుంది. భారత్, ఆస్ట్రేలియా నాల్గో టెస్టు అహ్మదాబాద్‌లో మార్చి 9 నుంచి ఆరంభం కానుంది.

ఆసీస్ అలవోకగా

ఇండోర్ టెస్టులో ఆస్ట్రేలియా ముందున్న లక్ష్యం 76 పరుగులే. అయినా.. భారత శిబిరంలో ఏదో ఆశ. అందుకు కారణం, ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో చివరి ఆరు వికెట్లను భారత్ 11 పరుగులకే పడగొట్టింది. 34 బంతుల వ్యవధిలో మిడిల్ ఆర్డర్, లోయర్ ఆర్డర్‌ను మడతపెట్టింది. ఇదే తరహా ప్రదర్శన మూడో రోజు ఆటలో పునరావృతం చేయగలిగితే.. 76 పరుగులనూ కాపాడుకోవచ్చనే అంచనాలు ఉన్నాయి. అందుకు తగినట్టే ఇన్నింగ్స్ రెండో బంతికే ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ బ్రేక్ సాధించాడు. ఓపెనర్ ఉస్మాన్ ఖవాజ (0)ను సున్నా పరుగులకే పెవిలియన్ చేర్చాడు. దీంతో భారత శిబిరంలో ఆశలు చిగురించాయి. మరో ఎండ్ నుంచి జడేజా తోడైతే కంగారూలపై ఒత్తిడి పెంచటం పెద్ద కష్టం కాబోదని అనిపించింది.

నం.3 బ్యాటర్ మార్నస్ లబుషేన్ (28 నాటౌట్)తో జతకట్టిన మరో ఓపెనర్ ట్రావిశ్ హెడ్ (49 నాటౌట్) ప్రణాళికలు భిన్నంగా సాగాయి. అతడు భారత బౌలర్లపై ఆత్మరక్షణ ధోరణిలో ఆడేందుకు నిరాకరించాడు. అశ్విన్, జడేజా, ఉమేశ్ యాదవ్‌లపై ఎదురుదాడి చేశాడు. 53 బంతుల్లో ఆరు ఫోర్లు, ఓ సిక్సర్‌తో 49 పరుగులు పిండుకున్నాడు. మరో ఎండ్‌లో మార్నస్ లబుషేన్ సైతం ఆరు బౌండరీల సాయంతో 28 పరుగులు సాధించాడు. ఈ ఇద్దరు క్రీజులో సులువుగా పరుగులు పిండుకోవటంతో చిన్న లక్ష్యం చిటికెలో కరిగిపోయింది. 18.5 ఓవర్లలోనే మరో వికెట్ నష్టపోకుండా ఆస్ట్రేలియా లక్ష్యాన్ని ఛేదించింది. క్లీన్‌స్వీప్ అవమానం తప్పదనే భావనలో ఉన్న కంగారూ శిబిరం.. ఇండోర్ టెస్టులో 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. స్పిన్ ట్రాక్‌పై స్పిన్‌తోనే భారత్‌కు దీటైన జవాబు ఇచ్చింది!.

స్కోరు వివరాలు :

భారత్ తొలి ఇన్నింగ్స్ : 109/10

ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ : 197/10

భారత్ రెండో ఇన్నింగ్స్ : 163/10

ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్ : ఉస్మాన్ ఖవాజ (సి) శ్రీకర్ భరత్ (బి) అశ్విన్ 0, ట్రావిశ్ హెడ్ నాటౌట్ 49, మార్నస్ లబుషేన్ నాటౌట్ 28, ఎక్స్‌ట్రాలు : 1, **మొత్తం :(18.5 ఓవర్లలో వికెట్ నష్టానికి) 78.**

వికెట్ల పతనం : 1-0.

బౌలింగ్ : రవిచంద్రన్ అశ్విన్ 9.5-3-44-1, రవీంద్ర జడేజా 7-1-23-0, ఉమేశ్ యాదవ్ 2-0-10-0.



హైదరాబాద్ ఓపెన్ టెన్నిస్ టోర్నీ షురూ

పోటీలను ప్రారంభించిన మంత్రి శ్రీనివాస్ గౌడ్

హైదరాబాద్: 13వ హైదరాబాద్ ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్ (లింగమనేని లక్ష్మీ మెమోరియల్ కప్) శుక్రవారం ఘనంగా ఆరంభమైంది. జూబ్లీహిల్స్ ఇంటర్నేషనల్ సెంటర్‌లోని స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో పోటీలను రాష్ట్ర క్రీడాశాఖ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ..' రాష్ట్రంలో క్రీడలకు సముచిత ప్రాధాన్యత ఇస్తున్నాం. ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాల ఏర్పాటు, నియోజకవర్గానికి ఓ స్టేడియం నిర్మాణంతో తెలంగాణను క్రీడల్లో అగ్రగామిగా నిలిపేందుకు కషి చేస్తున్నాం. అన్ని వయో విభాగాల్లో పోటీలను నిర్వహిస్తూ టెన్నిస్ అభివద్ధికి కషి చేస్తున్న హైదరాబాద్ ఓపెన్ టెన్నిస్ సంఘంకు అభినందనలు. క్రీడా పోటీల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తామని' తెలిపారు. ఆరంభ వేడుకల సందర్భంగా 80 ఏండ్ల వయసులోనూ ఉత్సాహంగా టెన్నిస్ పోటీల్లో పాల్గొంటూ, యువత ఆదర్శంగా నిలుస్తున్న



మాస్టర్ అథ్లెట్లు రామరాజు, డిడిఆర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, మండవ లక్ష్మీ నారాయణలను హైదరాబాద్ ఓపెన్ టెన్నిస్ సంఘం (హెచ్‌ఓటీఏ) అధ్యక్షుడు నంద్యాల నర్సింహారెడ్డితో కలిసి మంత్రి శ్రీనివాస్ గౌడ్ సత్కరించారు. 13వ హెచ్‌ఓటీఏ టోర్నీలో దేశవ్యాప్తంగా 390 మంది క్రీడాకారులు పోటీపడుతున్నారు. క్రీడాకారులు అందరికీ ఉచిత భోజన, వసతి సౌకర్యం అందిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో టోర్నీ ఆర్గనైజింగ్ డైరెక్టర్ అనిరుధ్ రెడ్డి, జూబ్లీహిల్స్ ఇంటర్నేషనల్ సెంటర్ ఆఫీస్ బేరర్లు సహా తదితరులు పాల్గొన్నారు.

ఫైనల్లో బెంగళూర్

కోచి : బెంగళూర్ టార్పెడోస్ ప్రైమ్ వాలీబాలీగ్ 2 సీజన్ ఫైనల్లోకి చేరుకుంది. శుక్రవారం జరిగిన తొలి సెమీఫైనల్లో కోల్‌కత థండర్‌బోల్ట్స్‌పై 3-1తో గెలుపొందిన బెంగళూర్ టైటిల్ పోరుకు సై అనేసింది. 15-10, 10-15, 15-13, 15-10తో బెంగళూర్ టార్పెడోస్ విజయం సాధించింది. బెంగళూర్ ఆటగాళ్లు పంకజ్ శర్మ, జోశ్ ఐబిన్,



అలీరెజా, ముజీబ్‌లు రాణించారు. నేడు రెండో సెమీఫైనల్లో అహ్మదాబాద్ డిఫెండర్స్, కాలికట్ హీరోస్ తలపడనున్నాయి. మార్చి 5న ప్రైమ్ వాలీబాల్ ఫైనల్ జరుగనుంది.

ఫైనల్లో ఆసీస్ అడుగు

ఆస్ట్రేలియా ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్లోకి ప్రవేశించింది. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భారత్‌తో మూడో టెస్టులో గెలుపొందిన ఆస్ట్రేలియా.. ఐసీసీ డబ్ల్యూటీసీ ఫైనల్లో నేరుగా బెర్త్ ఖాయం చేసుకుంది. జూన్ 7 నుంచి లండన్‌లోని ఓవల్ మైదానంలో ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్ జరుగనుంది. ఫైనల్స్ రేసులో ముందున్న టీమ్ ఇండియా.. ఇండోర్ పరాజయంతో ఒత్తిడిలో పడింది. ఆస్ట్రేలియాతో అహ్మదాబాద్ టెస్టులో విజయం సాధిస్తేనే భారత్ ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్లోకి నేరుగా



చేరనుంది. లేదంటే, ఇతర సమీకరణాలపై ఆధారపడాల్సి ఉంది. న్యూజిలాండ్, శ్రీలంక టెస్టు సిరీస్‌లో లంకేయులు 2-0తో సిరీస్‌ను స్వీప్‌చేస్తే.. అప్పుడు ఆస్ట్రేలియాతో శ్రీలంక డబ్ల్యూటీసీ ఫైనల్లో తలపడుతుంది. అహ్మదాబాద్ టెస్టులో భారత్ ఓడినా.. శ్రీలంకతో టెస్టు సిరీస్‌లో న్యూజిలాండ్ ఒక్క టెస్టులో గెలుపొందిన అప్పుడు టీమ్ ఇండియా ఫైనల్స్‌కు అర్హత సాధిస్తుంది. ఈ సమీకరణాలతో పని లేకుండా దర్జాగా ఫైనల్లో అడుగు పెట్టాలంటే మాత్రం అహ్మదాబాద్ టెస్టులో ఆస్ట్రేలియాపై విజయం సాధించటం ఒక్కటే మార్గం.

పిచ్ 'పేలవం'

భారత్, ఆస్ట్రేలియా మూడో టెస్టు పిచ్‌కు ఐసీసీ మ్యాచ్ రిఫరీ 'పేలవం' అంటూ రేటింగ్ ఇచ్చారు. ఇండోర్ హోల్కర్ స్టేడియంలో మూడో టెస్టు మూడో రోజు తొలి సెషన్ మధ్యలోనే ముగిసింది.



టెస్టు మ్యాచ్ ఆరంభం నుంచీ పిచ్ స్పిన్‌కు సహకరించింది, బంతికి బ్యాట్‌కు సమతూకం అందించలేదని మ్యాచ్ రిఫరీ క్రిస్ బ్రాడ్ తన నివేదికలో పేర్కొన్నాడు. పిచ్ పేలవం అని తేల్చిన రిఫరీ.. మూడు డీమెరిట్ పాయింట్లను సైతం జరిమానాగా విధించాడు. ఐదు డీ మెరిట్ పాయింట్లు అయితే, ఏడాది పాటు అంతర్జాతీయ క్రికెట్‌కు ఆతిథ్యం ఇచ్చే అవకాశం చేజారుతుంది. ' పిచ్ పొడిగా ఉంది. బంతికి, బ్యాట్‌కు సమతూకం లేదు. ఆరంభం నుంచీ స్పిన్‌కు అనుకూలించింది. మ్యాచ్‌లో పడిన ఐదో బంతికే పిచ్ ఉపరితలం పగుళ్లు వచ్చేసింది. సీమ్ లేదు, అనూహ్య బౌన్స్ కనిపించింది' అని క్రిస్ బ్రాడ్ నివేదికలో రాశాడు. రిఫరీ నివేదికపై బీసీసీఐ 14 రోజుల్లో సవాల్ చేయవచ్చు. లేదంటే, 3 డీ మెరిట్ పాయింట్లను అంగీకరించాల్సి ఉంటుంది. తొలి రెండు టెస్టులు సైతం మూడు రోజుల్లోనే ముగిసినా.. ఆ పిచ్‌లను సాధారణం అని రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్ రేటింగ్ ఇచ్చారు.

జాతీయ డెఫ్ క్రికెట్ చాంపియన్ నార్త్‌జోన్

హైదరాబాద్ : ఇండియన్ డెఫ్ క్రికెట్ అసోసియేషన్ (ఐడీసీఏ) నాల్గో జాతీయ జోన్ క్రికెట్ చాంపియన్‌షిప్‌లో నార్త్ జోన్ విజేతగా అవతరించింది. శుక్రవారం జరిగిన టైటిల్ పోరులో సౌత్ జోన్‌పై 43 పరుగుల తేడాతో నార్త్ జోన్ ఘన విజయం సాధించింది. తొలుత నార్త్‌జోన్ 32.1 ఓవర్లలో 94 పరుగులకు ఆలౌట్ కాగా.. ఛేదనలో సౌత్ జోన్ 16.4 ఓవర్లలో 51 పరుగులకే కుప్పకూలింది. ఆరు వికెట్లు పడగొట్టిన నార్త్‌జోన్ ఆటగాడు కుల్దీప్ సింగ్ 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్'తో పాటు మ్యాన్ ఆఫ్ ది సిరీస్



అవార్డును దక్కించుకోగా.. వెస్ట్ జోన్ ఆటగాడు సైముల్లా ఖాన్ బెస్ట్ బ్యాటర్‌గా, సుదర్శన్ (సౌత్ జోన్) బెస్ట్ బౌలర్‌గా నిలిచారు. ఐడీసీఏ, తెలంగాణ డెఫ్ క్రికెట్ సంఘం ఆఫీస్ బేరర్లు విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

నవచిత్రం



దీపికా పదుకొనె

ఆస్కార్ వేదికపై ప్రజెంటర్‌గా..

ప్రపంచ వ్యాప్తంగా అందరూ ఎంతో అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే అకాడమీ అవార్డుల (ఆస్కార్) ప్రదానోత్సవంలో బాలీవుడ్ అగ్రకథానాయిక దీపికా పదుకొనె సందడి చేయనుంది. ఆస్కార్ అవార్డుల ప్రజెంటర్ ఆమె ఆస్కార్ వేదికపై మెరవబోతున్నారు. ఈ విషయాన్ని సోషల్‌మీడియా వేదికగా దీపికా తెలియజేస్తూ ఆస్కార్ కమిటీ అధికారికంగా ప్రకటించిన ప్రజెంటర్స్ లిస్టని అభిమానులతో షేర్ చేసుకున్నారు. ఎమిలీ బ్లంట్, మైఖేల్ బి జోర్డాన్, శామ్యూల్ ఎల్ జాక్సన్, డ్వేన్ జాన్సన్, జోయ్ సాల్డానా వంటి హాలీవుడ్ హేమాహేమీలతో కలిసి అకాడమీ అవార్డులను విజేతలకు దీపికా అందించబోతున్నారు. 'ఇలాంటి అరుదైన గౌరవాన్ని సొంతం చేసుకోవడం చాలా ఆనందంగా ఉంది' అని దీపికా ఇన్‌స్టా పోస్ట్‌లో తెలిపింది. లాస్ ఏంజిల్స్‌లోని డాల్బీ థియేటర్‌లో 95వ ఆస్కార్ పురస్కార ప్రదానోత్సవం అంగరంగ వైభవంగా జరుగనుంది. మన దేశం తరఫున 'ఆర్‌ఆర్‌ఆర్' సినిమాలోని నాటు..నాటు పాట ఇప్పటికే ఒరిజినల్ సాంగ్ విభాగంలో పోటీ పడుతోంది. ఇదిలా ఉంటే, ఇదే పాటను ఆస్కార్ వేదికగా కాలభైరవ, రాహుల్ సిప్లిగంజ్ ఆలపించనుండటం విశేషం.



గోపీచంద్

కన్నడ దర్శకుడితో కొత్త సినిమా

గోపీచంద్ తన 31వ చిత్రాన్ని కన్నడ దర్శకుడు ఎ.హర్షతో చేయబోతున్నారు. ఈ చిత్రాన్ని శ్రీ సత్యసాయి ఆర్ట్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం.14గా నిర్మాత కెకె రాధామోహన్ నిర్మించనున్నారు. ఈ భిన్న కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ఈ అవుట్ అండ్ అవుట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ పూజా కార్యక్రమం శుక్రవారం చిత్ర యూనిట్ సమక్షంలో లాంఛనంగా జరిగింది.

ఈ సందర్భంగా నిర్మాత రాధామోహన్ మాట్లాడుతూ, 'మా ప్రొడక్షన్ నెం.14 కోసం హీరో గోపీచంద్, దర్శకుడు హర్షతో కలిసి పని చేయడం ఆనందంగా ఉంది. ఈ నెలలోనే సినిమా షూటింగ్ ప్రారంభమవుతుంది' అని అన్నారు. కన్నడలో పలు బ్లాక్‌బస్టర్ చిత్రాలను అందించిన హర్ష ఈ చిత్రం ద్వారా టాలీవుడ్‌లోకి అడుగుపెడుతున్నారు. మంచి ఫ్యామిలీ ఎమోషన్స్‌తో మాసీవ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ సినిమాకి సంబంధించి మిగిలిన వివరాలను మేకర్స్ త్వరలోనే ప్రకటించనున్నారు.

క్రేజీ కాంబినేషన్



అల్లు అర్జున్



సందీప్‌రెడ్డి వంగా

టాలీవుడ్‌లో మరో సరికొత్త క్రేజీ కాంబినేషన్‌లో ఓ ప్రాజెక్ట్ సెట్ అయ్యింది. ఈ క్రేజీ కాంబో ప్రాజెక్ట్ గురించి గత కొంత కాలంగా వార్తలు వినిపించడంతో ప్రేక్షకుల్లో మరింత ఆసక్తి పెరిగింది. ఆ ఆసక్తిని రెట్టింపు చేస్తూ మేకర్స్ శుక్రవారం ఈ నయా క్రేజీ కాంబినేషన్‌లో చేయబోతున్న ప్రాజెక్ట్ గురించి అధికారికంగా ప్రకటించారు. అల్లుఅర్జున్, 'అర్జున్‌రెడ్డి' ఫేమ్ సందీప్‌రెడ్డి వంగా కాంబినేషన్‌లో ఓ సినిమా భారీ సినిమా రూపొందనుంది. ఈ సినిమాను టీ సిరీస్ ప్రొడక్షన్స్, భద్రకాళి పిక్చర్స్ బ్యానర్స్ పై భూషణ్ కుమార్, ప్రణయ్ రెడ్డి వంగా నిర్మించనున్నారు. 'అర్జున్‌రెడ్డి' చిత్రంతో పాత్‌బ్రేకింగ్ మేకర్‌గా పేరొందిన సందీప్‌రెడ్డి వంగా ప్రస్తుతం బాలీవుడ్‌లో రణబీర్ కపూర్‌తో 'యానిమల్' చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. అలాగే అల్లుఅర్జున్ 'పుష్ప 2' చిత్ర షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. పాన్ ఇండియా సినిమాగా విడుదలై సంచలన విజయం సాధించిన 'పుష్ప' చిత్రానికి సీక్వెల్‌గా 'పుష్ప2' చిత్రాన్ని దర్శకుడు సుకుమార్ తెరకెక్కిస్తున్నారు. 'అర్జున్ రెడ్డి' సినిమాతో యూత్‌ను, సినిమా ప్రేక్షకులను తనవైపు తిప్పుకున్నాడు దర్శకుడు సందీప్ రెడ్డి వంగా. దర్శకుడిగా మొదటి సినిమాతోనే తనదైన ముద్రను వేసి భారీ ఇంపాక్ట్ క్రియేట్ చేశాడు. అలాగే ఇదే సినిమాని బాలీవుడ్‌లో రీమేక్ చేసి, అక్కడ కూడా హిట్ కొట్టాడు. ఈ నేపథ్యంలో అల్లు అర్జున్‌తో సందీప్ రెడ్డి వంగా చేసే సినిమా ఎలా ఉంటుందో వేచి చూడాలి.

వరుణ్‌తేజ్ సరసన మిస్ యూనివర్స్

సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, రినైసన్స్ పిక్చర్స్ పతాకాలపై రూపొందుతున్న ఓ చిత్రంలో వరుణ్‌తేజ్ హీరోగా నటిస్తున్న విషయం తెలిసిందే. యదార్థ సంఘటనల ప్రేరణతో రూపొందుతున్న ఈ యాక్షన్ డ్రామా చిత్రంలో వరుణ్‌తేజ్ సరసన మానుషి చిల్లర్ (మిస్ యూనివర్స్ 2017, సామ్రాట్ పృథ్వీరాజ్) నటించనున్నారు. ఈ విషయాన్ని మేకర్స్ శుక్రవారం అఫీషియల్‌గా ప్రకటించారు. తెలుగు, హిందీ భాషల్లో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో వరుణ్ భారతీయ వైమానిక దళ పైలట్‌గా నటిస్తుండగా, మానుషి చిల్లర్ రాడార్ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నారు. శక్తి ప్రతాప్ సింగ్ దర్శకత్వంలో ఈ చిత్రాన్ని సందీప్ ముద్ద భారీ స్థాయిలో నిర్మిస్తున్నాను.



మానుషి చిల్లర్

సభ్యుల సంక్షేమం కోసం..

రైటర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలుగు టెలివిజన్ కార్యాలయాన్ని ప్రారంభించడంతో పాటు అందులో సభ్యత్వం తీసుకున్నారు నిర్మాత, రచయిత, నటుడు నాగబాబు.

తెలుగు టెలివిజన్ కోసం గతంలోనూ ప్రస్తుతం రాస్తున్న రచయితలందరూ వారి సంక్షేమం కోసం ఏర్పాటు చేసుకున్నదే రైటర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలుగు టెలివిజన్ (వాట్). సినీ, టీవీ రచయిత డా. సాయిమాధవ్ బుర్రా హైదరాబాద్ పుప్పాలగూడలోని తన ఆఫీస్‌ను ఈ కార్యాలయానికి ఉచితంగా ఇవ్వడం విశేషం.



నాగబాబుతో 'వాట్' అసోసియేషన్ సభ్యులు

శుక్రవారం దీన్ని ప్రారంభించిన సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ, 'సభ్యుల ఆరోగ్యబీమా పథకం అమలుకి అండగా ఉంటాను' అని తెలిపారు. ప్రభుత్వ పెద్దలను కలుస్తామని అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి.శశాంక, అధ్యక్షులు కొమ్మనాపల్లి గణపతి తెలుపగా, సీనియర్ రచయితల సభ్యత్వం, వృద్ధ రచయితలకు అండగా ఉండటం, అలాగే టీవీలకు రాస్తున్న అందరినీ ఏకతాటి పైకి తెచ్చి సమస్యలకు కార్యాచరణ చేస్తామని ఫౌండర్ ప్రెసిడెంట్ ఉషారాణి, అడ్వైజర్ రవికొలికపూడి, కార్యవర్గం సభ్యులు అంజన్, ప్రభు, వెంకటేష్‌బాబు, మహేంద్రవర్మ ఫణికుమార్, రామారావు తెలిపారు.



టి.విజయలక్ష్మి, లయ, రఘుకుంచె, చంద్రబోస్

వ్యంగ్య ధోరణిలో ట్రెండింగో.. సాంగ్

ఈ మధ్య కాలంలో మనకు బాగా వినిపిస్తున్న పదం ట్రెండింగ్. నిత్య జీవితంలో జరిగే ప్రతి విషయాన్నీ ట్రెండ్ చేయాలని తపన పడే మనస్తత్వం మనలో చాలా మందికి ఉంటుంది. దీనిమీద సెటైరికల్‌గా చేసినటువంటి పాటే "ట్రెండింగో". ఈ పాటకు సంగీతం, లిరిక్స్, కాన్సెప్ట్ అందించడమే కాకుండా రఘుకుంచె పాడి, నటించటం కూడా విశేషం. ఈ పాటను కె.వి.కె. దర్శకత్వం వహించారు. శ్రీ నందన్ ఇన్ఫ్రా డెవలప్‌మెంట్ పతకాంపై టి.విజయలక్ష్మి నిర్మించిన ఈ పాటను ప్రసాద్ ల్యాబ్‌లో ఘనంగా విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి హీరోయిన్ లయ, సంగీత దర్శకుడు ఆర్.పి.పట్నాయక్, లిరిసిస్ట్ చంద్రబోస్, దర్శకులు అనిల్ కన్నెగంటి, కరుణ కుమార్, రైటర్ లక్ష్మీ భూపాల్ ముఖ్య అతిథులుగా పాల్గొని ఈ సాంగ్‌ను విడుదల చేశారు.

ఈ సందర్భంగా సంగీత దర్శకుడు రఘు కుంచె మాట్లాడుతూ, 'ఈ పాటలో ఎక్కువగా ఫన్ ఎలిమెంట్ ఉంటుంది. ఈ పాటని శ్రీ నందన్ ఇన్ఫ్రా డెవలప్‌మెంట్ టి.విజయలక్ష్మి ప్రొడ్యూస్ చేశారు. మేము చేసిన ఈ పాటకు ప్రేక్షకుల నుండి అద్భుతమైన రెస్పాన్స్ వస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది' అని అన్నారు. హీరోయిన్ లయ మాట్లాడుతూ, 'సినిమాలు మానేసిన చాలా ఏళ్ల తరువాత ఈ సాంగ్ లాంచ్‌కు రావడం చాలా సంతోషంగా ఉంది' అని అన్నారు. నిర్మాత టి.విజయలక్ష్మి మాట్లాడుతూ,'చూసిన ప్రతి ఒక్కరూ సాంగ్ బాగుందని చెప్తుంటే చాలా సంతోషంగా ఉంది' అని చెప్పారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

బిజినెస్

బుల్ రంకె..

- సెన్సెక్స్ 900 పాయింట్ల ర్యాలీ
- దుమ్మురేపిన పీఎస్బీ షేర్లు

ముంబయి : గత కొన్ని సెషన్లలో ఒత్తిడిని ఎదుర్కొన్న దేశీయ స్టాక్ మార్కెట్లు వారాం తం రోజున ఒక్క సారిగా రివ్వున ఎగిశాయి. కొనుగోళ్ల మద్దతుతో శుక్రవారం సెషన్‌లో భారీ లాభా లను సాధించాయి. ముఖ్యంగా ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు, అదానీ స్టాక్స్ మద్దతుతో బీఎస్ఈ సెన్సెక్స్ 900 పాయింట్లు రాణించి 59,809కి చేరింది. ఇదే బాటలో ఎన్ఎస్ఈ నిఫ్టీ 272 పాయింట్లు పెరిగి 17,594 వద్ద ముగిసింది. అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేర్ 17 శాతం పెరిగి రూ.1,879కి చేరింది. అదానీ ఇతర స్టాక్స్‌కు కొనుగోళ్ల మద్దతు లభించింది. మరోవైపు ప్రభుత్వ రంగ బ్యాంక్‌ల సూచీలకు డిమాండ్ పెరిగింది. నిఫ్టీలో పీఎస్‌యూ బ్యాంక్ ఇండెక్స్ 5.4 శాతం పెరిగింది. యూకో బ్యాంక్, యూనియన్ బ్యాంక్ స్టాక్స్ ఏకంగా 8 శాతం చొప్పున లాభపడ్డాయి. బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, పంజాబ్ అండ్ సింద్ బ్యాంక్, ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ బ్యాంక్ షేర్లు 6 శాతం పైగా పెరిగాయి. ఎస్బీఐ, కెనరా బ్యాంక్‌లు 5 శాతం చొప్పున ర్యాలీ చేశాయి. లోహ సూచీ 3.5 శాతం, ఎఫ్ఎంసీజీ, రియాల్టీ సూచీలు ఒక్క శాతం చొప్పున పెరిగాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల పవనాలు దేశీయ స్టాక్స్‌కు మద్దతుగా నిలిచాయి. ఫిబ్రవరిలో సేవల రంగం కార్యకలాపాలు 12 ఏండ్ల గరిష్టానికి చేరాయనే రిపోర్టులు ఇన్వెస్టర్లలో విశ్వాసాన్ని పెంచాయి.

టాటా అరకోటి కార్ల తయారీ

న్యూఢిల్లీ: దిగ్గజ ఆటో మొబైల్ కంపెనీ టాటా మోటార్స్ మొత్తంగా 50 లక్షల కార్ల తయారీ మార్క్‌ను దాటినట్లు వెల్లడించింది. 5 మిలియన్ యూనిట్ల మైలురాయిని చేరడం తో తమ ఉద్యోగులు, ఖాతాదారు లతో వేడుకలు జరుపుతున్నట్లు తెలిపింది. టాటా ఆల్ట్రోజ్, నెక్సాన్, ఫంచ్, టియాగో, టిగోర్, హారియర్, సఫారీ తదితర మోడళ్లను ఉత్పత్తి చేస్తున్న విషయం తెలిసిందే. 2004లో తొలిసారి ఈ కంపెనీ 10 లక్షల యూనిట్ల మార్క్‌ను చేరగా.. 2015 నాటికి 30 లక్షలు, 2020 నాటికి 40 లక్షల యూనిట్ల తయారీకి చేరింది.

టాటా నెక్సాన్ ఇవి రికార్డ్ ప్రయాణం

టాటా నెక్సాన్ ఇవి కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు తక్కువ కాలంలో వేగంగా ప్రయాణించి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకుందని ఆ కంపెనీ తెలిపింది. 95 గంటల 46 నిమిషాల్లో (4 రోజుల్లో) విజయవంతంగా 4003 కిలోమీటర్లు ప్రయాణించినట్లు వెల్లడించింది. భారత రహదారులపైన ఉన్న పబ్లిక్ ఛార్జింగ్ నెట్‌వర్క్‌ల ద్వారానే ఇది సాధ్యపడిందని తెలిపింది. ఫాస్ట్ ఛార్జింగ్ కోసం 21 చోట్ల 28 గంటల పాటు ఆగినట్లు వెల్లడించింది.

ప్రయివేటు వినిమయంతో వృద్ధి

- యూనియన్ అసెట్ మేనేజ్‌మెంట్ అంచనా

హైదరాబాద్ : ప్రయివేటు వినిమయం, ప్రభుత్వ పెట్టుబడులు పెరగడం ద్వారా రాబోయే ఏళ్లలో భారత ఆర్థికాభివృద్ధి రేటు పెరగనుందని యూనియన్ ఎస్సెట్ మేనేజ్‌మెంట్ ఈక్విటీ కో-హెడ్స్ సంజయ్ బెంబాల్కర్, హార్థిక్ బోరాలు పేర్కొన్నారు. వచ్చే రెండు దశాబ్దాలు ఈ రెండే వృద్ధికి ప్రధాన ఇంధనంగా ఉండనున్నాయన్నారు. 55 శాతం పైగా జీడిపి ప్రయివేటు వినియోగం ద్వారానే వస్తుందన్నారు. కార్లను సొంతం చేసుకోవడం, విద్యుత్ వినియోగం, ఇంటర్నెట్ వాడకం ద్వారా ప్రయివేటు, ప్రభుత్వ పెట్టుబడులు పెరగనున్నాయన్నారు.

11 మంది మహిళా ఔత్సాహికవేత్తలకు మద్దతు

- 'లెవల్ అప్' ప్రోగ్రాం మద్దతు



హైదరాబాద్ : దేశంలోని ప్రముఖ కోవర్కింగ్ కమ్యూనిటీలలో ఒకటైన 91 స్ప్రింగ్ బోర్డ్, గూగుల్ ఫర్ స్టార్టప్స్ (జీఎఫ్ఎస్) భాగస్వామ్యంలో హైదరాబాద్ నుండి 11 మంది మహిళా పారిశ్రామికవేత్తలకు మద్దతును ఇస్తున్నట్లు ఇరు సంస్థలు తెలిపాయి. తమ 'లెవల్ అప్' ప్రొగ్రామ్ మొదటి గ్రూప్ కోసం వీరిని ఎంపిక చేసినట్లు పేర్కొన్నాయి. ఇది దేశవ్యాప్త వర్చువల్ యాక్సిలరేటర్ ప్రోగ్రామని 91 స్ప్రింగ్ బోర్డ్ తెలిపింది. ఇది మహిళా పారిశ్రామికవేత్తలు తమ స్టార్టప్‌లకు నిధులు సమకూర్చ డానికి, వారు తమ వ్యాపారాలను పెంచుకోవడానికి వీలు కల్పిస్తుం దని పేర్కొంది. ఈ మహిళా పారిశ్రామికవేత్తలు ఆరోగ్య సంరక్షణ, విద్య, పర్యావరణం, సాఫ్ట్ వేర్, ఇంటర్నెట్, రవాణా, ఇతర పరిశ్రమల రంగాలలో టెక్ వ్యాపారాలను నడుపుతున్నారని 91 స్ప్రింగ్ బోర్డ్ సీఈఓ ఆనంద్ వేమూరి తెలిపారు.

అదనపు భద్రత మధ్యే రేవంత్ పాదయాత్ర

- హైకోర్టుకు తెలిపిన ప్రభుత్వం

నవతెలంగాణ-హైదరాబాద్

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పాదయాత్ర చేసే ప్రాంతాల్లో పోలీసుల అదనపు భద్రత ఏర్పాటు చేశామని రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుకు చెప్పింది. పాదయాత్రకు అదనపు భద్రత కల్పించాలని రేవంత్ దాఖలు చేసిన పిటిషన్‌ను శుక్రవారం జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి విచారించారు. పాదయాత్ర జరిగే ప్రాంతాల్లో పోలీసుల అదనపు భద్రత ఉందని ప్రభుత్వం చెప్పింది. ఇంటిలిజెన్స్ డీజీ నివేదికను అందజేసింది. అయితే, పిటిషన్‌పై విచారణ అవసరం లేదని హైకోర్టు అభిప్రాయపడింది. పిటిషన్‌పై విచారణ అవసరమో లేదో చెప్పాలని పిటిషనర్‌ను ఆదేశించింది. విచారణను 6వ తేదీకి వాయిదా వేసింది.

'ఇందూ'పై తీర్పు రిజర్వు

నవతెలంగాణ-హైదరాబాద్

జగన్ ఆస్తుల కేసుల్లో భాగంగా ఇందూ హౌసింగ్ బోర్డు వ్యవహారంపై సీబీఐ నమోదు చేసిన కేసును కొట్టేయాలంటూ టీటీడీ చైర్మెన్ వైవీ సుబ్బారెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు తీర్పును వాయిదా వేసింది. శుక్రవారం ఇరుపక్షాల వాదనలు చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భూయాన్ ఎదుట పూర్తయ్యాయి రాజశేఖర్‌రెడ్డికి తోడల్లుడు కావడం వల్లే ఇందూ గృహ నిర్మాణ మండలికి చెందిన ప్రాజెక్టుల కేసుల్లో సుబ్బారెడ్డిని ఇరికించారని పిటిషనర్ వాదన. అర్హత లేని కంపెనీ హౌసింగ్ బోర్డు నుంచి ప్రాజెక్టు పొందిందనీ, అవినీతి జరిగిందని సీబీఐ చెప్పింది

పశువుల్లో చర్మ వ్యాధిపై పిటిషన్

నవతెలంగాణ-హైదరాబాద్

ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న పశువుల చర్మ వ్యాధి తెలంగాణలోకి కూడా వ్యాపించిందనీ, పశువులకు ప్రాణాంతకంగా మారిన ఆ వ్యాధిని అదుపు చేయకపోతే మనుషులకు కూడా వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని దాఖలైన పిటిషన్‌ను హైకోర్టు విచారించింది. కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పశుసంవర్ధక శాఖ కార్యదర్శి, జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్‌కు నోటీసులు జారీ చేసింది.

హిజాబ్ బ్యాన్‌పై సుప్రీం ధర్మాసనం

న్యూఢిల్లీ : కర్నాటకలో హిజాబ్ బ్యాన్‌పై దాఖలైన పిటిషన్ విచారణకు సుప్రీంకోర్టు ధర్మాసనాన్ని ఏర్పాటు చేయనున్నది. కర్నాటకలోని ప్రభుత్వ కళాశాలల్లో ముస్లిం విద్యార్థులను హిజాబ్ ధరించేందుకు అనుమతించాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ మేరకు పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం.. ధర్మాసనం ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. ఈనెల 9 నుంచి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో దీనిపై త్వరగా విచారణ చేయాల్సిందిగా రాష్ట్ర షరియత్ కమిటీ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఆ తర్వాతే న్యాయస్థానం ధర్మాసనం ఏర్పాటుపై నిర్ణయం తీసుకున్నది. తొలుత ఈ పిటిషన్ సీజేఐ డి.వై చంద్రచూడ్, న్యాయమూర్తులు జె.బి పార్దివాలా, పి.ఎస్ నరసింహలతో కూడిన ధర్మాసనం ముందుకు వచ్చింది. ఈ కేసు విచారణను హోలీ పండుగత తర్వాత విచారిస్తామని సీజేఐ తెలిపారు. అయితే, న్యాయవాది అభ్యర్థన మేరకు దీనిపై బెంచ్‌ను ఏర్పాటు చేయనున్నట్టు సీజేఐ చెప్పారు.

పారిశ్రామిక వాడలో అందని వైద్యం

ఈఎస్ఐ దవాఖానా జాడేదీ..

- 60 వేల మంది కార్మికులు.. 400 పైగా పరిశ్రమలు
- బొల్లారంలో స్థల సేకరణ.. భవన నిర్మాణం పట్ల అశ్రద్ధ
- డిస్పెన్సరీల్లో వైద్య పరీక్షల్లేవ్..మందుగోలి కరువు
- 100 పడకల ఆస్పత్రి నిర్మించాలని సీఐటీయూ పోరాటాలు

నవతెలంగాణ- మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ మెడికల్ హబ్‌గా మారుతుంది. అత్యాధునిక ఆస్పత్రులు, వైద్య కళాశాలలు విస్తరిస్తున్నాయి.. అయితే, పారిశ్రామిక వాడల్లో కార్మికులకు ఉచిత వైద్యం అందని ద్రాక్షలా మారింది. ఇక్కడ వేలాది మంది కార్మికులు, కుటుంబ సభ్యులు నివసిస్తున్నారు. జబ్బు చేస్తే మెరుగైన వైద్యం అందే పరిస్థితి లేదు. డిస్పెన్సరీల్లో మందుగోలి సైతం దొరకదని ఆవేదన చెందుతున్నారు. అత్యాధునిక సౌకర్యాలతో 100 పడకల ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మించాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.

సంగారెడ్డి జిల్లాలో పటాన్‌చెరు, ఐడీఏ బొల్లారం, బొంతపల్లి, గడ్డపోతారం, ఖాజీపల్లి పారిశ్రామిక వాడలుగా విస్తరించాయి. ఈ ప్రాంతంలో సుమారు 400కి పైగా వివిధ రకాల పరిశ్రమలు ఉన్నాయి. వీటిల్లో దేశంలోని అన్ని రాష్ట్రాలకు చెందిన 60 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. మహారాష్ట్ర, బీహార్, జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, బెంగాల్, కర్నాటక, తమిళనాడు, ఏపీతో పాటు తెలంగాణలోని వివిధ జిల్లాల నుంచి వలసొచ్చిన కార్మికులున్నారు. ఈ ప్రాంతంలో ఈఎస్ఐ ఆస్పత్రి లేకపోవడంతో కార్మికులకు అత్యవసర సమయాల్లో వైద్యం అందడం లేదు. పరిశ్రమల్లో నిత్యం పొల్యూషన్ మధ్య పనిచేయడం, కుటుంబాలు ఆ ప్రాంతంలోనే నివసించడం వల్ల అనారోగ్యానికి గురవుతున్నారు. కెమికల్, ఫార్మా, ఇతర పరిశ్రమల్లో ప్రమాదాలు తరచూ జరగడంతో కార్మికులు గాయాలపాలవుతున్నారు. సరైన సమయానికి వైద్యమందక జనవరి మాసంలో జరిగిన ప్రమాదాల్లోనే ఆరుగురు కార్మికులు చనిపోయారు. ఇటీవల కాలంలో గడ్డపోతారం, బొల్లారం, బొంతపల్లి, పటాన్‌చెరు, ఖాజీపల్లిలో వివిధ పరిశ్రమల్లో 58 అగ్ని ప్రమాదాలు జరిగాయి. వీటిల్లో 45 మంది కార్మికులు చనిపోయారు. 161 మంది గాయపడ్డారు. అత్యవసర వైద్యమందకపోవడం వల్ల కొందరు చనిపోయారు. స్థానికంగా ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మించాలని కార్మికులు కోరుతున్నారు. వంద పడకల ఆస్పత్రి నిర్మించాలని సీఐటీయూ అనేక పోరాటాలు



చేసింది.

100 పడకల ఆస్పత్రి అవసరం

పారిశ్రామిక వాడలో 60 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. వీరి కుటుంబ సభ్యులతో కలిసి లక్షకు పైగా కార్మిక జనాభా ఉంది. కార్మికుల కోసం బొల్లారంలో ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణం చేయాలని స్థలం సేకరించారు. మూడేండ్లు కావస్తున్నా ఆస్పత్రి నిర్మించలేదు.

కనీసం పునాది కూడా తవ్వలేదు. స్థానికంగా మెరుగైన వైద్యం అందించేందుకు బొల్లారంలో వంద పడకల ఆస్పత్రి నిర్మించాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. సిటీస్కానింగ్, ఎంఆర్ఐ, ఇతర వైద్య పరీక్షలు, ఆపరేషన్లు, అత్యవసర వైద్యం, 24 గంటలు డాక్టర్లు, సిబ్బంది, అంబులెన్స్, అవసరమైన మందుల సౌకర్యం అందుబాటులో ఉంచి మెరుగైన వైద్యం అందించాలని కోరుతున్నారు.

వంద పడకల ఆస్పత్రి నిర్మించాలి



పారిశ్రామిక వాడల్లో ఉన్న కార్మికులకు మెరుగైన వైద్య సదుపాయాల కోసం బొల్లారంలో అత్యాధునిక సదుపాయాలతో వంద పడకల ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మించాలి. ఆస్పత్రి కోసం గతంలోనే స్థలం సేకరించారు. నిర్మాణం గురించి పట్టించుకోవడంలేదు. ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావుకు అనేకసార్లు లేఖలు రాశాం. విన్నతిపత్రాలిచ్చాం. పారిశ్రామిక ప్రాంతంలో రోడ్లు అధ్వానంగా ఉండటం వల్ల అత్యవసర వైద్యం కోసం దూరం వెళ్లాల్సి వస్తే ఇబ్బందులు కల్గుతున్నాయి.

- కె.రాజయ్య- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు

ఈఎస్ఐ ఆస్పత్రి లేక అవస్థలు



ఈఎస్ఐ ఆస్పత్రి లేకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నాం. అనారోగ్యం పాలైతే డిస్పెన్సరీకి వెళ్తే గోలీలిచ్చి పంపుతున్నారు. బాచుపల్లికి వెళ్లి రావాలంటే ఇబ్బందిగా ఉంది. బొల్లారంలో ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మించి వైద్యం అందుబాటులోకి తేవాలి.

- కార్మికుడు ఉమేష్- బొల్లారం

మొక్కుబడి డిస్పెన్సరీలు

కార్మికులకు వైద్యం అందించేందుకు ఈఎస్ఐ డిస్పెన్సరీలు పెట్టారు. బొంతపల్లిలో శిథిలావస్థలో ఉన్న అద్దె ఇంట్లో డిస్పెన్సరీ నడుస్తోంది. ఎప్పుడు కూలుద్దో అన్న టెన్షన్‌లో వైద్య సిబ్బంది ఉంటున్నారు. మరో డిస్పెన్సరీ రంగారెడ్డి జిల్లా బాచుపల్లిలో ఉంది. అక్కడికి సంగారెడ్డి జిల్లాలోని బొల్లారం, ఇతర కార్మికులు వెళ్లి వైద్యం చేయించుకోవాలంటే ఇబ్బందిగా ఉందంటున్నారు. బాచుపల్లిలో ఉన్న డిస్పెన్సరీని బొల్లారానికి మార్చాలని కార్మికులు, సీఐటీయూ ఎప్పటి నుంచో పోరాడుతున్నాయి. అత్యవసర పరిస్థితిలో సనత్‌నగర్‌లో ఉన్న ఆస్పత్రికి వెళ్లితే ఇన్‌పేషెంట్లకు మాత్రమే వైద్యం అందుతోంది.

ఇంటర్ విద్యార్థుల కోసం టెలీ మానస్

- పరీక్షల పట్ల ఒత్తిడి ఉంటే ఫోన్ చేయండి
- టోల్‌ఫ్రీ నెంబర్ 14416
- 24 గంటలూ అందుబాటులో : నవీన్ మిట్టల్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ఇంటర్ విద్యార్థుల్లో పరీక్షల పట్ల భయాన్ని, ఒత్తిడిని పోగొట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. సైకాలజిస్టులు, సైకియాట్రిస్టులను నియమించింది. 24 గంటలూ విద్యార్థులకు టెలీ మెంటల్ హెల్త్ అసిస్టెన్స్ అండ్ నెట్‌వర్కింగ్ అక్రాస్ ద స్టేట్స్ (టెలీ మానస్)ను ఇంటర్ బోర్డు అందుబాటులోకి తెచ్చింది. ఇటీవలి కాలంలో ఇంటర్ విద్యార్థులు ఒత్తిడిని తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్న విషయం తెలిసిందే. ఈ మేరకు ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిట్టల్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇంటర్ వార్షిక, అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలతోపాటు ఫలితాలు వెల్లడించేంత వరకు ఈ సేవలు అందుబాటులో ఉంటాయని వివరించారు. విద్యార్థులెవరైనా పరీక్షల పట్ల భయం, ఒత్తిడి లేదంటే ఇంటర్ విద్యకు సంబంధించిన ఇతర ఏదైనా సమస్యలుంటే సైకాలజిస్టులు, సైకియాట్రిస్ట్‌ల దృష్టికి తీసుకొస్తే కౌన్సిలింగ్ అందిస్తారని తెలిపారు. ఇది ఉచితంగా అందించే సేవలని స్పష్టం చేశారు. టెలీ మానస్ టోల్‌ఫ్రీనెంబర్ 14416కు ఫోన్ చేయాలని కోరారు. టెలీ మానస్ సేవలు కౌన్సిలింగ్, సైకో సోషల్ సపోర్టు అందిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో డిస్ట్రిక్ట్ మెంటల్ హెల్త్ క్లినిక్‌ల ద్వారా ఉచితంగా సైకియాట్రిక్ సేవలు అందుబాటులో ఉంటాయని వివరించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ సేవలను వినియోగించుకోవాలని సూచించారు.

ఇంటర్ పరీక్షలను విజయవంతంగా నిర్వహిద్దాం : మంత్రి సబిత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఈనెల 15 నుంచి ప్రారంభమయ్యే ఇంటర్ వార్షిక పరీక్షలను విజయవంతంగా నిర్వహించడానికి ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు చేపట్టిందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. శుక్రవారం మంత్రిని హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కళాశాలల కాంట్రాక్టు లెక్చరర్ల సంఘం (టీఎస్‌జీసీసీఎల్ఏ-475) రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు జి రమణారెడ్డి, డాక్టర్ కొప్పిశెట్టి సురేష్ కలిశారు. గతనెలలో ప్రారంభమై ఈనెల రెండో తేదీ వరకు ఇంటర్ బోర్డు నిర్వహించిన జనరల్, ఒకేషనల్ కోర్సుల ప్రాక్టికల్ పరీక్షలు విజయవంతంగా ముగిశాయని తెలిపారు. ఈ నేపథ్యంలో తమ సంఘం నుంచి మంత్రిని కలిసి ధన్యవాదాలు ప్రకటించారు. ఈనెల 15 నుంచి జరిగే ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర వార్షిక పరీక్షల నిర్వహణలో ప్రభుత్వం తరపున అధ్యాపకులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని సబితా ఇంద్రారెడ్డి హామీ ఇచ్చారని తెలిపారు. కాంట్రాక్టు అధ్యాపకుల క్రమబద్ధీకరణకు సంబంధించిన అన్ని విషయాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రకటించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సమావేశాలు

- ప్రజాసంఘాల నిర్ణయం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 10,11 తేదీల్లో మండల కేంద్రాల్లో, 14,15 తేదీల్లో జిల్లా కేంద్రాల్లో ప్రదర్శనలు, సభలు, సమావేశాలు నిర్వహించాలని ప్రజాసంఘాలు నిర్ణయించాయి. శుక్రవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె వెంకటేశ్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్, ఏఐఏడబ్ల్యూయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొప్పని పద్మ, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ఎల్ మూర్తి, టి నాగరాజు, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కోట రమేష్, ఆనగంటి వెంకటేశ్, ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు అరుణజ్యోతి, ఉపాధ్యక్షులు ఆశాలత మాట్లాడారు. ఆ సభలు, సమావేశాలను విజయవంతం చేయాలని కోరారు.

పగటి కలగానే మిగులుతుంది..

బీజేపీకి కేరళలో చోటు లేదు : సీపీఐ(ఎం), కాంగ్రెస్

- ఇక్కడి ప్రజలు రాజకీయంగా చైతన్యవంతులు : ఐయుఎంఎల్

న్యూఢిల్లీ : మూడు ఈశాన్య రాష్ట్రాల ఎన్నికల ఫలితాల నేపథ్యంలో ప్రధాని మోడీ చేసిన ప్రసంగం రాజకీయంగా తీవ్ర కలకలం రేపింది. న్యూఢిల్లీలో జరిగిన విజయోత్సవ ర్యాలీలో మాట్లాడుతూ, కేరళలో బీజేపీ కూటమి అధికారంలోకి రావటం తన కలగా ప్రధాని చెప్పుకొచ్చారు. అయితే కేరళకు సంబంధించి ఆయన కల..కలగానే మిగిలిపోతుం దని సీపీఐ(ఎం), కాంగ్రెస్, ఐయుఎంఎల్ పార్టీలు స్పందించాయి. ఎన్డీయే అధికార రాష్ట్రాల జాబితాలో కేరళ చేరదని, క్షేత్రస్థాయిలో అలాంటి అవకాశమే లేదని శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ ఆ పార్టీల నాయకులు వ్యాఖ్యానించారు. సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో ఎం.ఎ.బేబి మాట్లాడు తూ, "ప్రధాని మోడీదంతా పగటి కల. కాషాయ పార్టీకి ఒక్క విషయం ఇక్కడ గుర్తుచేయాలి. కేరళలో ఆ పార్టీకి ఉన్న ఒకే ఒక్క స్థానం 2021 అసెంబ్లీ ఎన్నికల్లో పోయింది. ఆ స్థానాన్ని లెఫ్ట్ ఫ్రంట్ కైవసం చేసుకుంది. కేరళలో బీజేపీ పరిస్థితి అత్యంత దయ నీయంగా ఉంది. దీనినిబట్టే ప్రధాని మోడీ కల.. నెరవేరే అవకాశమే కేరళలో లేదు" అని వివరించారు. కేరళ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వి.డి.సతీశన్ మాట్లాడుతూ, "కేరళలో బీజేపీ అధికారంలోకి వచ్చే అవకాశమే లేదు. ఎందుకంటే ఫాసిస్టు, ఫ్యూడల్ భావజాలానికి ఇక్కడి ప్రజలు మొదట్నుంచీ వ్యతిరేకం. బీజేపీ రాజకయాలకు ఇక్కడ స్థానమే లేదు. మతతత్వ శక్తులకు కేరళ ప్రజలు చోటివ్వరు. బీజేపీని అడ్డుకునేందుకు కాంగ్రెస్, యుడీఎఫ్ ఎప్పుడూ ముందుంటుంది" అని అన్నారు. కాంగ్రెస్ మిత్ర పక్షం 'ఐయుఎంఎల్' కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. "క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితిపై ప్రధాని మోడీకి అవగాహన లేదు. మతతత్వ శక్తులు ఎన్నోమార్లు ఇక్కడ రాజకీయంగా గెలవడానికి ప్రయత్నించాయి. కానీ ఎన్నడూ అది సాధ్యపడలేదు. ఎందుకంటే ఇక్కడి ప్రజలు రాజకీయంగా చైతన్య వంతులు" అని ఐయుఎంఎల్ నాయకుడు ఎం.కె. మునీర్ అన్నారు. త్రిపుర, మేఘా లయ, నాగాలాండ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ప్రధాని మోడీ చేసిన ప్రసంగం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించు కుంది. మైనార్టీల మద్దతుతో మూడు రాష్ట్రాల్లో బీజేపీ తన స్థానాన్ని ఎలాగైతే బలపర్చుకుందో, అలాగే కేరళలోనూ జరుగుతుందన్నారు.

అగ్రి ఎక్స్‌ఫో రైతులకు ఎంతో మేలు

- ప్రారంభోత్సవంలో మంత్రి నిరంజన్‌రెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్



అగ్రి ఎక్స్‌పో నిర్వహించడం ద్వారా రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. శుక్రవారం హైదరాబాద్‌లో మూడు రోజులపాటు జరగనున్న అగ్రి ఎక్స్‌పో మంత్రి ప్రారంభించారు. దేశ నలుమూలలకు చెందిన 150కి పైగా ఎగ్జిబిటర్లు, 30 వేల మంది సందర్శకులు హాజరవుతారని తెలిపారు. అగ్రి స్టార్టప్స్ కోసం ప్రత్యేక విభాగమైన స్పార్క్‌బీ ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ (ఐసీఏఆర్), రాష్ట్ర వ్యవసాయ యూనివర్సిటీల క్లస్టర్ జ్ఞాన కేంద్రం, గణనీయ సంఖ్యలో పాల్గొన్న పలు ప్రధాన పరిశ్రమలకు సంబంధించిన ఉత్పత్తులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హైదరాబాద్‌లో ఇంత భారీస్థాయిలో అగ్రి ఎక్స్‌పో జరగడం ఇదే మొదటిసారి అన్నారు. వ్యవసాయంలో వివిధ రకాల యంత్రాలు, వినూత్న ఆవిష్కరణలను ఇక్కడ ప్రదర్శిస్తున్నారని చెప్పారు. ఈ ప్రదర్శన వినూత్న ఆవిష్కర్తలకు మాత్రమే కాకుండా రైతులకు కూడా ఎంతో ఉపయోగపడుతుందని ఆకాంక్షించారు. కిసాన్ ఫోరమ్ కన్వీనర్ నిరంజన్ దేశ్‌పాండే, వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖలకు సంబంధించిన పలు వురు అతిథులు హాజరయ్యారు.

ఇంటర్ విద్యార్థుల కోసం 'టెలీ మానస్'

- పరీక్షల పట్ల ఒత్తిడి ఉంటే ఫోన్ చేయండి
- టోల్‌ఫ్రీ నెంబర్ 14416
- 24 గంటలూ అందుబాటులో : నవీన్ మిట్టల్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ఇంటర్ విద్యార్థుల్లో పరీక్షల పట్ల భయాన్ని, ఒత్తిడిని పోగొట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. సైకాలజిస్టులు, సైకియాట్రిస్టులను నియమించింది. 24 గంటలూ విద్యార్థులకు టెలీ మెంటల్ హెల్త్ అసిస్టెన్స్ అండ్ నెట్‌వర్కింగ్ అక్రాస్ ద స్టేట్స్ (టెలీ మానస్)ను ఇంటర్ బోర్డు అందుబాటులోకి తెచ్చింది. ఇటీవలి కాలంలో ఇంటర్ విద్యార్థులు ఒత్తిడిని తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్న విషయం తెలిసిందే. ఈ మేరకు ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిట్టల్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇంటర్ వార్షిక, అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలతోపాటు ఫలితాలు వెల్లడించేంత వరకు ఈ సేవలు అందుబాటులో ఉంటాయని వివరించారు. విద్యార్థులెవరైనా పరీక్షల పట్ల భయం, ఒత్తిడి లేదంటే ఇంటర్ విద్యకు సంబంధించిన ఇతర ఏదైనా సమస్యలుంటే సైకాలజిస్టులు, సైకియాట్రిస్ట్‌ల దృష్టికి తీసుకొస్తే కౌన్సిలింగ్ అందిస్తారని తెలిపారు. ఇది ఉచితంగా అందించే సేవలని స్పష్టం చేశారు. టెలీ మానస్ టోల్‌ఫ్రీనెంబర్ 14416కు ఫోన్ చేయాలని కోరారు. టెలీ మానస్ సేవలు కౌన్సిలింగ్, సైకో సోషల్ సపోర్టు అందిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో డిస్ట్రిక్ట్ మెంటల్ హెల్త్ క్లినిక్‌ల ద్వారా ఉచితంగా సైకియాట్రిక్ సేవలు అందుబాటులో ఉంటాయని వివరించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ సేవలను వినియోగించుకోవాలని సూచించారు.

అద్దంలా ఆర్ అండ్ బీ రోడ్లు : మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి

నవతెలంగాణ - హైదరాబాద్

రాష్ట్రంలో ఆర్ అండ్ బీ రోడ్లు అద్దంలా తయారవుతున్నాయని రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు ఎర్రమంజిల్ లోని ఆర్.అండ్.బీ ప్రధాన కార్యాలయంలో ఆర్ అండ్ బీ సెక్రటరీ శ్రీనివాస్ రాజు, స్పెషల్ సెక్రెటరీ విజయేంద్ర బోయి, ఈఎన్సీ రవీందర్ రావు, ఇతర అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా 1170 పీరియాడికల్ రెన్యువల్ రోడ్ల మరమ్మతుల పనుల కోసం రూ . 2875 కోట్లు ముఖ్యమంత్రి మంజూరు చేశారని చెప్పారు. అందులో సుమారు రూ.570 కోట్లతో 232 పనులు ఇప్పటికే పూర్తి చేశామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 60 ఏజెన్సీలు పనులు చేపట్టాయని, ప్రతీ ఏజెన్సీ వారానికి కనీసం ఒక పని పూర్తి చేయాలని ఆదేశించారు. కావున పురోగతిలో ఉన్న మిగతా 938 పనులను వారానికి 60 చొప్పున నెలలో 240 పనులు పూర్తి చేసేలా టార్గెట్ పెట్టుకొని పని చేయాలని మంత్రి అధికారులను అదేశించారు. ప్రణాళిక ప్రకారం మూడున్నర నుంచి నాలుగు నెలల్లోపు అంటే జూన్ నాటికి అన్ని పనులు పూర్తి కావాలని మంత్రి స్పష్టం చేశారు. ప్రతీవారం తానే స్వయంగా రోడ్ల వర్క్ ప్రోగ్రెస్ పరిశీలిస్తానని మంత్రి అధికారులతో అన్నారు.

హైదరాబాద్‌లో యూనిస్కాలర్స్ కార్యాలయం

- ప్రారంభించిన టీఎస్ఆర్టీసీ చైర్మెన్ బాజిరెడ్డి గోవర్ధన్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

విదేశాల్లో చదువుకోవాలనుకునే విద్యార్థులకు ఎండ్ టూ ఎండ్ సేవలను అందించడానికి వీలుగా హైదరాబాద్‌లో యూనిస్కాలర్స్ కార్యాలయాన్ని ఓపెన్ చేసింది. శుక్రవారం రాజ్‌భవన్ రోడ్డులో ఈ కార్యాలయాన్ని ఐఆర్ఎస్ఈ డైరెక్టర్ డాక్టర్ సతీశ్‌కుమార్‌తో కలిసి టీఎస్ఆర్టీసీ చైర్మెన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విదేశాల్లో విద్యనభ్యసించే వారికి మెరుగైన సేవలను అందించాలని ఆకాంక్షించారు. యూనిస్కాలర్స్ వ్యవస్థాపకులు అమిత్‌సింగ్ మాట్లాడుతూ...ముంబై, ఢిల్లీ, బెంగుళూరు, చెన్నైలలో తర్వాత హైదరాబాద్‌లో కార్యాలయం ప్రారంభించడం సంతోషకరంగా ఉందని చెప్పారు. విదేశీ యూనివర్సిటీల్లో ఉన్నత విద్యను అభ్యసించాలనే విద్యార్థుల సంఖ్య హైదరాబాద్‌లో 135 శాతం పెరిగిందని తెలిపారు. రాబోయే కాలంలో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నామన్నారు. స్టడీలోన్స్, ఆయా విశ్వవిద్యాలయాల్లో కోర్సుల బోధనను పోల్చడం, కెరీర్, కోర్సు మ్యాపింగ్, ఎస్ఓపీ, ప్రాపర్టీ గైడ్‌లైన్స్, తదితర అంశాలపై సూచనలు, సలహాలు ఇచ్చేందుకు తమ సంస్థలో వంద మందికిపైగా కౌన్సిలర్లు ఉన్నారని వివరించారు.

2003 డియస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపజేయాలి : టీఎస్‌యూటీఎఫ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

2003 డిసెంబర్ 22కు ముందు నోటిఫికేన్ ఇచ్చి 2004 జనవరి ఒకటి తర్వాత నియామకాలు జరిగిన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు పాతపెన్షన్ వర్తింపజేస్తూ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను రాష్ట్రంలోనూ అమలు చేయాలని టీఎస్ యూటీఎఫ్ డిమాండ్ చేసింది. ఈ మేరకు టీఎస్ యూటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.జంగయ్య, చావ రవి శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

ఉమ్మడి రాష్ట్రంలో 2003 డియస్సీ నోటిఫికేషన్ 2003 నవంబర్‌లో ఇచ్చారని తెలిపారు. 2004 జులై నాటికి ఫలితాలు వెలువడ్డాయనీ, నియామక ఉత్తర్వులు మాత్రం 2005లో ఇచ్చారని చెప్పారు. అలాంటి ఉపాధ్యాయులు తెలంగాణ రాష్ట్రంలో ఆరు వేల మంది, ఇతర శాఖల్లో మరో ఆరు వేల మంది ఉంటారు. వీరందరికీ పాత పెన్షన్ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.